ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 1 పేజీలు: 10+4 వెల: 6.50



ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు
ఇమ్రాన్‌ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే.. 5







# 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు



## మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి దిక్సూచి

- చంద్రుని దక్షిణధ్రువంపై తొలిసారి అడుగిడిన అద్భుత విజయం
- జి-20 సదస్సు ఘనంగా నిర్వహించాం
- 370 ఆర్టికల్ రద్దు, మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రభుత్వ ఘనతే..
- ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకు
- దేశంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి
- కొత్త పార్లమెంటులో తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత సంస్కృతి సాంప్రదాయాలు,సభ్యత సంస్కారాలు ఎంతోచైతన్యవంతమైనవని, మన పరిశోధనలు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచ దేశాలకు అనుసరణీయంగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల సందర్భంగా తొలిరోజు ఉభయసభలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌దిశగా భారత్ ఎంతో ముందంజలో ఉందన్నారు. భారత్‌లోని శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు లభించిందని, బిర్సాముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నామని ఆమెఅన్నారు. ఆదివాసీ యోధులను స్మరించుకోవడం భారత్‌కు గర్వకారణమని చంద్రుడి దక్షిణధ్రువంపై దిగిన తొలిదేశంగా భారత్ రికార్డు సాధించిందని రాష్ట్రపతి అన్నారు. ఆదిత్య ఎల్‌వన్ మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని, భూమినుంచి 15 లక్షల కిలోమీటర్లదూరంలో ఉన్న కక్ష్యలోనికి ఆదిత్య ఎల్‌వన్ ప్రవేశించిందని ఆమె గుర్తుచేసారు.

జి20 దేశాల సదస్సును భారత్‌లోనిర్వహించడంద్వారా ప్రపంచదేశాలకు తలమానికంగా భారత్‌నిలిచిందని, ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారి107 పతకాలుగెలిచి భారత్ క్రీడాపటిమను నిరూపించుకుందన్నారు. తొలిసారిగా భారత్‌చరిత్రలో నమోభారత్‌రైలును తెచ్చామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ నారీశక్తివందన్ అధినియం బిల్లును చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. దీనివల్ల చట్టసభల్లో 33శాతం స్థానాలు మహిళలకే రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. నాచిన్నప్పటినుంచి గరీబీ హటావో నినాదం వింటూనే ఉన్నానని, నిజమైన పేదరిక నిర్మూలన ఇప్పుడే కొనసాగుతున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. లక్షకోట్లకు రక్షణ రంగ ఉత్పత్తులుపెరిగాయని, డిజిటల్ ఇండియా నిర్మాణం ఎంతోగొప్ప అంశమనిపేర్కొన్నారు. డిజిటల్ ఇండియాతోనే బ్యాంకింగ్ లావా దేవీలు మరింత సులువయ్యాయని ఆయుష్మాన్‌భారత్‌లో 57 కోట్లమంది >>2

## డిఎస్సీ నోటిఫికేషన్ జారీకి

# కేబినెట్ నిర్ణయం

- 16న వైఎస్సార్ చేయూత నిధులు విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు
- ఇంధన రంగంలో రూ. 22వేల కోట్ల పెట్టుబడులు
- వర్సిటీల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది విరమణ 62 యేళ్లకు పెంపు
- మంత్రిమండలి కీలక నిర్ణయాలు



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయులకు శుభవార్త తెలిపింది.6100 టీచర్లు పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిషికేషన్ జారీ చేసేందుకు సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశం మొత్తం 40 అజెండా అంశాలతో పాటు డిస్సీ నిర్వహణపై కీలకంగా చర్చించింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీకి నిర్ణయించింది. రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అంగీకరించింది. డిఎస్సీకి హాజరయ్యే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఐదేళ్ల వయోపరిమితి సడలింపును ఇస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వెంటనే టెట్ పరీక్షను పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించి డీఎస్సీనినిర్వహించే అంశంపైన మంత్రిమండలిలో చర్చ జరిగింది. వచ్చే వారంలోనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయించింది.దీనిపై విధి విధానాలను విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై నిర్ణయిస్తారు. పాఠశాల విద్యాశాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి,బదిలీ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. వైఎస్సార్ చేయూత నాలుగవ విడుతకు కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఫిబ్రవరిలో 16వ తారీఖున వైఎస్సాఆర్ చేయూత నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు రూ.5వేల కోట్ల మేర నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేసింది.ఎస్ఐపిబి సమావేశంలో నిన్న ఆమోదించిన అన్ని తీర్మానాలకు మంత్రి మండలి సమావేశం అనుమతించింది,ఇంధన రంగంలో రూ.22 వేల కోట్లు పెట్టుబ >>2

## భారీగా డిప్యూటీ

# కలెక్టర్ల బదలీలు

**రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున డిఆర్‌ఒలు, ఆర్‌డిఒలు, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను బదలీ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి జిఒఆర్‌టి నంబరు 217, 218, 219, 220, 221 జారీ చేశారు. బదలీ అయిన డిప్యూటి కలెక్టర్ల వివరాలిలా ఉన్నాయి. జె.పార్థసారధిని అల్లూరి సీతారామ రాజు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా బదలీ చేశారు. పి.మురళీకృష్ణను తోటపల్లెబ్యారేజ్ యూనిట్-3 ఎస్‌డిసిగా బదలీ చేశారు. బి.సుదర్శన్‌దొరను శ్రీకాకుళంకెఆర్‌ఆర్‌సికి బదలీచేశారు. ఎం.అప్పారావును శ్రీకాకుళం ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా బదలీ చేశారు. వెంకటసత్యసాయి రామ్మోహన్‌ను వంశదార ప్రాజెక్టు యూనిట్-4 ఎస్‌డిసిగా బదలీచేశారు. జి.జయదేవిని వైజాగ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బదలీ చేశారు. వి.వెంకటరమణను అల్లూరి సీతారామరాజు జిల్లా కున్నవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, రాజంపేట ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డిని అనంతపురం డిఆర్‌ఒగా, రాజంపేట ఆర్‌డిఒగా గుంటూరు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ >>2

# నేడు పార్లమెంటుకు ఓటాన్ అకౌంట్


## సమర్పించనున్న ఆర్థికమంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటుఎన్నికలు జరగనున్న క్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరి ఆశలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో వరాలేమీ ఉండబోవని ఇప్పటికే ఆర్థిక మంత్రి స్పష్టంచేసినప్పటికీ కేంద్రం ఎన్నికల తాయిలాలు ఏమైనా ప్రకటిస్తుందేమోనన్న ఉత్కంఠ సామాన్య మధ్య తరగతి కుటుంబాలతోపాటు వాణిజ్య, పారిశ్రామికరంగంలో కూడా ఉంది. అదేవిధంగా మూలధన వ్యయం పెంచడంద్వారా ఉపాధిపెంచే కార్యాచరణ ఏదైనా ఉందా అన్న అంశంపైనా నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది. ఆర్థిక స్థిరీకరణకే ప్రభుత్వం ఎక్కువప్రాధాన్యత ఇస్తుందని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అంచనావేస్తున్నాయి. మరీ ముఖ్యంగా అన్నదాతలకు మరింత అండగా నిలవాలని చూస్తోంది.

ఏడాదికి ఆరువేలుగా మూడుదఫాల్లో ఇస్తున్న పెట్టుబడిసాయం ఈసారి తొమ్మిదివేలకు పెంచుతుందన్న ప్రచారం ఉంది. మహిళా రైతులకు పెట్టుబడి సాయం రెట్టింపుచేసే ఛాన్స్ కూడా లేకపోలేదన్న వాదన ఉంది. దీనివల్ల మహిళా ఓటర్లను మోడీ సర్కారు తనవైపునకు లాక్కునే యత్నంచేస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తి మందగించిన నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలకు ఊతం ఇస్తోంది.

ఎఫ్‌ఎంసిజి విక్రయాలు గతఏడాది గ్రామీణ భారతావనిలో 9.6శాతంగా ఉన్నాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తిపెంపుపై కేంద్రం దృష్టి సారించాలి. వ్యవసాయేతర ఆదాయం పెంచుకునేలా చిన్నసన్న కారురైతులను ప్రోత్సహించాలి. విద్యవైద్యరంగాలకు కేటాయింపులుకూడా పెంచాల్సిన అవసరం ఉంది. పిఎం ఆవాస్ యోజన, ఎంఎన్‌రేగాపథకాలకు ఈసారి >>2




# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది.ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి.అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుండటంతో ఈలోగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనుంది ప్రభుత్వం దీనికి సంబంధించి ఎప్పటి నుంచి సమావేశాలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చించింది. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రాధమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ సారి పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది సర్కార్. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో డిమాండ్లపై పెద్దగా చర్చ కూడా జరిపే అవసరం ఉండదు. అందుకే మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తే సరిపోతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన డిమాండ్లపై బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. >>2

# డిజిపి విఆర్‌ఎస్‌పై వెళ్లాలి

## పోలీసు వ్యవస్థను నడిపించలేని 'అధిపతి'

## మార్టూరు, క్రోసూరు ఘటనలే రౌడీ రాజ్యానికి నిదర్శనం: చంద్రబాబు



కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు చేయటం, పల్నాడు జిల్లా క్రోసూరులో రౌడీమూకల విధ్వంసానికి పోలీసులు సహకారం.. అనేది పూర్తిగా గాడితప్పిన పాలనకు నిదర్శనం అనిఅన్నారు. మార్టూరులో గూండాలతో, మారణాయుధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీలుపేరిట చేసిన అరాచకం.. వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండారాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని చెప్పారు.. దీన్ని ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా, పోలీసులు సహకరించారని ఆయన తప్పుబట్టారు.

రాష్ట్ర పోలీసుశాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డిజిపి ఎందుకుని చంద్రబాబు ప్రశ్నించారు.. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినపుడు డిజిపి ఆ స్థాయి పోస్టులో కూర్చోటానికి >>2

# ఐదో జాబితా విడుదలచేసిన వైఎస్సార్సీ

## నాలుగు ఎంపి, మూడు అసెంబ్లీ స్థానాలకు ఇన్‌ఛార్జీల మార్పు

**విజయవాడ,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకసరత్తు తరువాత ఎట్టకేలకు వైకాంగ్రెస్ పార్టీ బుధవారం పార్లమెంటు, అసెంబ్లీ ఇన్‌చార్జిలతో ఐదవ జాబితాను విడుదల చేసింది.ఇప్పటికే నాలుగు జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ అయిదువ జాబితాల్లో భారీ మార్పులు చేర్పులు ఉంటాయని భావించినా అలా జరుగలేదు. ఆ పార్టీ తాజా జాబితాల్లో నాలుగు ఎంపీ,మూడు అసెంబ్లీ స్దానాలకు అభ్యర్దులను ఖరారు చేసింది.ఈ మేరకు వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది.కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, మచిలీపట్టణం ఎంపీగా సింహాద్ర రమేష్‌బాబు, నర్సరావుపేట ఎంపిగ పాలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, తిరుపతి ఎస్సీఎంపీ స్థానానికి మద్దిల గురుమూర్తి, అరుకువేలి (ఎస్టీ) అసెంబ్లీకి రేగం మత్స్యలింగం, >>2

## ప్రభుత్వ పాఠశాలల్లో

# ఐబి సిలబస్

## విద్యారంగంలో మరో కీలక సంస్కరణ

## సిఎం జగన్ సమక్షంలో ప్రభుత్వం, ఐబి మధ్య ఒప్పందం

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్తప్రతినిధి:** ధనిక, పేద విద్యార్థుల మధ్య ఉన్న విద్యాంతరాలను రూపుమాపే దిశలో ప్రభుత్వం మరో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మన ప్రభుత్వ పాఠశాలల, కళాశాల విద్యార్థులు ప్రపంచస్దాయిలో పోటీ పడేలా నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు వేసామన్నారు.విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక సంస్కరణ చేపట్టింది.

ప్రపంచ స్దాయిలో పోటీ పడేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబీ సిలబస్ తీసుకురానున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్‌సీఈ ఆర్టీతో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబి భాగ స్వామ్యం కాబోతుంది.దీనికి సంబంధించి ఈ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో ఒప్పందం కుదిరింది. సిఎం జగన్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణల సమక్షంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్,ఐబీ చీఫ్ ఎడ్యుకేషన్ ఆఫీసరు డాక్టర్ అంటాన్ బెగిన్‌లు పర స్పరం ఒప్పంద పత్రాలపై సంతకాలుచేసారు.

2025 విద్యా సంవ త్సరంనుంచి ఐబీ సిలబస్‌లో విద్యాబోధన చేపట్టను న్నారు. జూన్ 2026 నుండి రెండో తరగతిలో ఐబిలో విద్యాబోధన అందించే విధంగా ప్లాన్ చేస్తున్నారు. క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుతూ 2035 నాటికి 12వ తరగతి వరకు ఐబీ సిలబస్ ప్రారంభించనున్నారు. విద్యార్థు లకు ఐబి, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్ అందించను న్నారు. మొత్తంగా సీఎం జగన్ సమ క్షంలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్టీ), ఇంటర్నేషనల బాకలారి యేట(ఐబి) అధికారులు ముఖ్యమంత్రి సమక్షంలో పరస్పరం ఎంవోయుపై సంతకాలు చేసిన ఈ కార్యక్రమం రాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఒక కీలక మలుపుగా మారు తుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో పోటీపడి గెలవడానికి విద్యార్థులను సిద్ధం చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలో ఈ రోజు బలీయమైన ముందు అడుగుపడిందన్నారు. ఇంగ్లీషు ప్రాథమిక స్దాయి నుంచి సీబీఎస్ఇ నుంచి ఐబికి మారడం ద్వారా బోదనా మాధ్యమంగా మార్చబడింది. సబ్జెక్ట్ టీచరు కాన్సెప్ట్ 3వ తరగతి నుంచి ప్రవేశపెట్టబడింది. ద్విభాషా పాఠ్యపుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువుతో సహా 9 అంశాలతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్‌లు విద్యార్థులకు సరఫరా చేయబడుతున్నాయి.



బడ్జెట్ సమర్పించనున్న సందర్భంగా అధికారులతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> మరో వైపు వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాలే చివరి సమావేశాలు కావడం విశేషం మళ్లీ కొత్తగా సర్కార్ కొలువుదీరిన తర్వాత సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలపై శాఖల నుంచి ఆర్థిక శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. బడ్జెట్‌పై సీఎం జగన్ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానుండటంతో ఎమ్మెల్యేల అనర్హతపై ఈలోగానే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు వాసుపల్లి గణేష్ స్పీకర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం మద్దాలి గిరిధర్‌లు హాజరుకాలేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కూడా. తీసుకోవడంతో ఇక స్పీకర్ నిర్ణయమే మిగిలింది. దీంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికంటే ముందే ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

# కేబినెట్ నిర్ణయం

>> దల ప్రతిపాదనలకు కేబినేట్ ఆమోదం తెలిపింది, తద్వారా 5300మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగుబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె,రాప్తాడుల్లో 1050 మెగావాట్లు అనంతపురం జిల్లాలో డి.హీరాహాల్,బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్లుఏర్పాటు చేయనుంది.ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి.నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడుతూ, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది.శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న సోలార్ ప్రాజెక్టును అగ్యూరిస్ ఇండిగ్రిడ్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు రూ.4వేలు కోట్లు ఖర్చు అవుతుంది.1000మందికి ఉపాధి లభిస్తుంది.కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చేస్తుంది. రూ.1350 కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రంశక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లతో 600మెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది.దీని వలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబీ) ఇందుకు నిన్న జరిగిన సమావేశంలో ఆమోదించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదించిన కేబినేట్ తెలిపింది. యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ సిబ్బంది పదవీ విరమణ వయస్సు 62ఏళ్లకు పెంపుకు ఆమోదం తెలిపింది.అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి ఏపీకేబినెట్ ఆమోదం తెలిపింది.డిస్కంలకు రూ.1500కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమ చట్టసవరణకు ఆమోదం తెలిపింది.అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఏపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేటర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి మంత్రిమండలి అంగీకారం తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనీని రద్దు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది.ప్రతి గ్రామ పంచాయతీకి తప్పని సరిగా పంచాయతీ కార్యదర్శి ఉండాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. 500లోపు జనభా ఉన్న పంచాయతీలకు కార్యదర్శి నియామకం చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది.



బీహార్‌లోని కతిహార్‌లో బుధవారం జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# డిజిపి విఆర్ఎస్‌పై వెళ్లాలి

>> అనర్హులు అని అన్నారు. ఒకపుడు దేశం కీర్తించిన మన పోలీసుశాఖ కళ్లముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డిజిపి తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి అధికారులు తప్పుచేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అరాచకాలకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైఎస్సార్సీ జెండానే యూనిఫాంలా కుట్టించుకోవాలని చంద్రబాబు సూచించారు. పోలీసు శాఖలో ఇలాంటి అసమర్థ ఎస్పీలు, అధికారులు హోంగార్డులతో సెల్యూట్ కొట్టించుకునేందుకు కూడా అర్హులుకాదని చంద్రబాబు మండిపడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు, చట్టానికి కట్టుబడి పనిచేయాలని చంద్రబాబు అన్నారు. మరో రెండు నెలల్లో ఈ రౌడీమూకలను ప్రజాకోర్టు శిక్షిస్తుందని, తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.

# కలెక్టర్ల బదలీలు

>> ఆఫీసర్ మోహన్‌రావును నియమించారు. ఎం.లావణ్యను శ్రీకాకుళం ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా బదిలీ చేశారు. కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్‌డిఒగా జివివి సత్యనారాయణను బదిలీ చేశారు. మన్యం జిల్లా డిఆర్‌ఒగా శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. వైజాగ్ ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా గౌతమికుమారిని నియమించారు. ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒగా వల్లభనేని శ్రీనివాసరావును నియమించారు. అనకాపల్లె హౌసింగ్ పిడిగా ఎల్లంపల్లె శ్రీనివాసులును నియమించారు. అల్లూరు సీతారామరాజుజిల్లా డిఆర్‌ఒగా ఎస్‌వి లక్ష్మణమూర్తిని నియమించారు. కాకినాడ డిఆర్‌ఒగా తిప్పే నాయక్‌ను నియమించారు. ఏలూరు డిఆర్‌ఒగా డి.పుష్పమణిని నియమించారు. విజయవాడ ఆర్‌డిఒగా భవానిశంకర్‌ను నియమించారు. గుంటూరు డిఆర్‌ఒగా పెద్ది రోజాను నియమించారు. కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా కె.చంద్రశేఖర్‌రావును నియమించారు. చీరాల ఆర్‌డిఒగా జి.సూర్యనారాయణరెడ్డిని నియమించారు. నరసరావుపేట ఆర్‌డిఒగా పి.సరోజినిని నియమించారు. కర్నూలు ఆర్‌డిఒగా ఎం.శేషరెడ్డిని నియమించారు. మదనపల్లె ఆర్‌డిఒ సి.హరిప్రసాద్‌ను నియమించారు. నంద్యాల డిఆర్‌ఒగా ఎ.పద్మజను నియమించారు. చిత్తూరు ఆర్‌డిఒగా బి.పుల్లయ్యకు పోస్టింగ్ ఇచ్చారు. డోన్ ఆర్‌డిఒగా బి.మహేశ్వర్‌రెడ్డిని నియమించారు. నగిరిఆర్‌డిఒగా కె.వెంకటరెడ్డిని నియమించారు. జమ్మలమడుగు ఆర్‌డిఒగా ఎ.శ్రీనివాస్‌ను నియమించారు. ధర్మవరం ఆర్‌డిఒగా శివరామిరెడ్డిని నియమించారు. పశ్చిమగోదావరి జిల్లా డిఆర్‌ఒగా జింకా ఉదయ్‌భాస్కర్‌ను నియమించారు.


# ఇడి అదుపులో జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, జనవరి 31:** భూకుంభకోణానికి సంబంధించి నిధులు బదలాయించారని, అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఇడి అధికారులు జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌ను ఏనిమిషంలో అయినాఅరెస్టుచేయవచ్చన్న భావనతో సోరెన్ తన పదవికి రాజీనామాచేసారు. ఆయనభార్య కల్పనాసోరెన్‌కు పదవిని కట్టబెడతారని ముందుగా ప్రచారం జరిగినా అంచనాలు తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి పీఠంపై కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జార్ఖండ్ కొత్త సీఎంగా హేమంత్‌కు అత్యంత సన్నిహితుడయిన చంపై సోరెన్‌ప్రమాణస్వీకారానికి రంగం సిద్ధం అయింది. ప్రస్తుతం సోరెన్ మంత్రివర్గంలో ఆయన కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి రాంచీలోని హేమంత్‌సోరెన్ నివాసానికి వచ్చిన ఈడీ అధికారుల బృందం భూకుంభకోణం కేసులో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలోనే ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ హేమంత్‌సోరెన్‌ను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు కనిపించాయి. ఈక్రమంలోనే సీఎం పదవికిహేమంత్‌సోరెన్ రాజీనామాచేసారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న సోరెన్ గవర్నర్‌కు రాజీనామా లేఖను అందించారు. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు అంతా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. వారితోపాటు కూటమిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.

# ఎన్నికల కోసమే డిఎస్సీ పేరుతో జగన్నాటకం

## పరీక్ష ఎప్పుడు.. పోస్టుల భర్తీ ఎప్పుడు?: లోకేష్

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ అంటూ సిఎం సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. 4 సంవత్సరాల 10 నెలలుగా ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఇపుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని అన్నారు. అబద్ధాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డిఎస్సీ ఇస్తాఅని అన్నారని, ఆ తర్వాత ఏడాదికి ఒక డిఎస్సీ అన్నారని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్సీ అన్నారని గుర్తుచేశారు. ఇపుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెల్లే ముందు 6 వేల పోసనడుటలు భర్తీచేస్తానంటున్నారని తెలిపారు.. 2021-22 నాటికి ఎపిలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగాఉన్నాయని, 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నామని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా చెప్పిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18వేల ఖాళీలు ఉన్నాయి కానీ, 8,366 పోస్టులు భర్తీచేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారన్నారు.. ఇపుడు అందులో కూడ 2,366 పోస్టులు కోత పెట్టి 6వేలపోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారని లోకేష్ విమర్శించారు..సిఎం జగన్, మంత్రి బొత్స మాత్ర పూటకోమాట చెబుతూ, చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారన్నారు.


SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/01/24
DAY - SINGAM SERIES Dr No:224
DAY - KUIL SERIES Dr No:224
ROSA BEAR PEARL WEDNESDAY
DrawDate on:31/01/24
DAY - ROSA SERIES Dr No:224
DAY - BEAR SERIES Dr No:224
THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24
DAY - THANGAM SERIES Dr No:224
DAY - VAIRAM SERIES Dr No:83
MALLAMBAN MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24
DAY - MALLAMBAN SERIES Dr No:224
DAY - MANI SERIES Dr No:83

# విడుదలచేసిన వైఎస్సార్సీ

>>అవనిగడ్డ అసెంబ్లీకి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, సత్యవీడు(ఎస్సీ) అసెంబ్లీ స్థానానికి నూకతోటి రాజేష్‌లను ఎంపిక చేసారు.అయిదవ జాబితాల్లో చాలా సంచలనాలు చోటు చేసుకుంటాయనుకున్న దశలో వైకాంగ్రెస్ పలు అభ్యర్థుల ఎంపిక విషయంలో సున్నిత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# వైఎస్సార్సీలో మాజీ మంత్రి రావెల కిశోర్

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి రావెళ కిశోర్‌బాబు బుధవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.వైకాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి సిఎం జగన్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న నిజమైన నేత సిఎం జగన్ అన్నారు. సిఎం జగన్ స్ఫూర్తితో తాను స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు కిశోర్ తెలిపారు.ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.ఐఆర్‌టీఎస్ మాజీ అధికారిగా అయిన రావెల 2014లో టీడీపీ పక్షాన పత్తిపాడు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏ గెలిచారు.కొంత కాలం మంత్రిగా పనిచేసారు.అనంతర కాలంలో జనసేన,బిజెపి, బిఆర్ఎస్‌లో పనిచేసారు.ప్రస్తుతం వైకాంగ్రెస్‌లో చేరారు.

# భారత్ ముందడుగు

>> సభ్యులున్నారని, జాతీయ రహదారులపరంగా లక్షా 40 వేల కిలోమీటర్లు నిర్మించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. 39 వందేభారత్‌రైళ్లు, యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పదిలక్షల ఉజ్వలగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ద్రౌపది ముర్ము అన్నారు. అంతేకాకుండా పదిలక్షల కిలోమీటర్లదూరంగ్యాస్‌పైపులైన్లు ఏర్పాటుచేసామని, ముంబయిలో అటల్‌సేతు అతిపెద్ద వంతెనను ప్రారంభించామన్నారు. అదేవిధంగా ఆసామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి పన్నుల వ్యవస్థను తెచ్చామని, ఏడు లక్షల ఆదాయం వరకూ పన్నులే లేవని, రెండుకోట్లమంది మహిళలు స్వయం సమృద్ధి సాధించామన్నారు. పిఎం కిసాన్‌ద్వారా పదికోట్లమంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 25 కోట్లమంది ప్రజలను పేదరికంనుంచి విముకినతకల్పించామని, సరళీకృత వాణిజ్యంలో మోడీ సర్కారు విప్లవాత్మక మార్పులుతెచినచందన్నారు. లక్షకుపైగా స్టార్టప్‌లను ప్రోత్సహించామని, డీబీటి కింద రూ.25 లక్షలకోట్లు ప్రజలకు నేరుగా అందించామన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో 46శాతం భారత్‌దేనని అన్నారు. విద్యాపరంగా జాతీయ విద్యావిధానం ఎంతో మేలైనదన్నారు. ఇంజనీరింగ్,మెడిసిన్ విద్యలు కూడా మాతృభాషలో చదివే అవకాశం కల్పించామని, వైద్యకళాశాలలను గణనీయంగాపెంచామని అన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌తో భారత్ స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. శతాబ్దాలుగా కలలుకన్న రామాలయ నిర్మాణం సాకారం అయిందని, ఎన్నో అడ్డంకులు అధిగమించి ఆలయం ప్రారంభించామన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని కొత్తక్రిమినల్‌చట్టాలు తెచ్చామని, ఏక్‌భారత్‌శ్రేష్ఠ్‌భారత్ నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. కరోనాకాలంలో 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందించామన్నారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నామని, సౌర విద్యుదుత్పత్తిలో మనదేశం ప్రపంచంలోనే ఐదోస్థానంలో నిలిచిందని, దేశలో లక్షకకుపైగా స్టార్టప్‌లున్నాయన్నారు.పర్యాటకరంగంలో యువతకు ఉపాధి కల్పించామని,అ ండమాన్, లక్షద్వీప్ వంటిప్రాంతాలపై పర్యాటకులకు ఆసకినతపెరిగిందని, అయోధ్యలోప్రాణప్రతిష్ట తర్వాత 13 లక్షలమంది బాలక్‌రామ్‌ను దర్శించుకున్నారని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఓటాన్ అకౌంట్

>> బడ్జెట్‌లో ప్రాధాన్యం పెరగవచ్చన్న అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళికరిస్థితులు భారత్‌పై ఎంతమాత్రం ప్రభావంచూపించలేదు. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు 7నుంచి 78.3శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా మారాలని, 2025కల్లా ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా రావాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకుగాను మేకిన్‌ఇండియాను మరింత ప్రోత్సహించాలి. రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు 5.7శాతంగా ఉంది. కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆదాయపు పన్నుశ్లాబుల్లో ఈసారి పెద్దగా మార్పులుండకపోవచ్చు. అల్పాదాయ, మధ్యాదాయ వేతన జీవులకు ఊరటనిచ్చేలా ప్రామాణిక తగ్గింపు పరిమితిని లక్షకు పెంచవచ్చని భావిస్తున్నారు. బడ్జెట్‌లో హైస్పీడ్ రైళ్ల ప్రస్తావన ఉంటుంది. తాత్కాలికపద్దులోనే ఏకంగా 2.8నుంచి మూడులక్షలకోట్లవరకూ రైల్వేలకు కేటాయింపులుండొచ్చని తెలుస్తోంది. ఇక పునరుత్పాదక ఇంధనం, ఫిన్‌టెక్, విద్యుత్ వాహనాలు,ఆరోగ్యసేవలు బీమా బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాలకు బడ్జెట్‌లోప్రోత్సాహకాలు కూడా ఉంటాయన్న ఆశలున్నాయి. భారత ఎగుమతుల్లో 40శాతం ఎంఎస్‌ఎంఇ రంగానిదే. వారికి రుణపరపతి వెసులుబాటు మరింతపెరగాలని ఆ రంగం డిమాండ్‌చేస్తోంది. ఉత్పత్తిరంగం, సేవలరంగంపై వ్యయం పెరిగితే ఉపాధి మరింతపెరుగుతుంది. మూలధన వ్యయం పెరిగితే జిడిపి వృద్ధిరేటు పెరుగుతుంది. కొత్త కొలువులు వస్తాయి. ఇపుడు ద్రవ్యలోటు జిడిపిలో 5.9శాతంగా ఉంది. 2025-26కల్లా 4.5శాతానికి తగ్గిచేందుకు కృషిజరుగుతోంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు బడ్జెట్‌లో విదించిన లక్ష్యాలకు మించి రావడం సర్కారుకు మంచిదే. ప్రస్తుతం మూలధన వ్యయం 10.01 లక్షలకోట్లుగా ఉంటుందని అంచనా ఉంది. దీనివల్ల నిరుద్యోగ సమస్య తగ్గడంతోపాటు వృద్ధికారకమైన మౌలిక ప్రాజెక్టులు ఉంటాయి. మొత్తంగాచూస్తే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్మలమ్మ పెద్దగా ఉపశమనంకల్పించే ప్రయోజనాలు ఉండకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 01-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
తి.షష్ఠి మ.2.04, చిత్ర రా.3.48
వ.ఉ.10.01-11.47, దు.ఉ.10.35-11.20
2) మ.3.08-3.53, (శ్రావణ కార్తె)
శుభసమయం ఉ.5.30-6.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వారఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆలస్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట కొనసాగిస్తారు. వస్త్ర లాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో బాధలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ధనలాభం.

**సింహం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. సభలలో పాల్గొంటారు.

**కన్య:** జీవితభాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక అవకాశాలు పొందుతారు.

**తుల:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వివాదాలు పరిష్కృతమవుతాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఖర్చులు అధికమవుతాయి.

**మకరం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అద్భుతమైన కార్యసిద్ధి పొందుతారు. వాహన యోగం.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. మీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** నూతన అవకాశాలు లభిస్తాయి. వస్తు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ముదిగొండ శివకుమారి, కోట, హైదరాబాద్

# రాష్ట్రంలో సీఎం జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

## సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణు



**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా,కుతంత్రాలు పన్నినా సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ ప్రభుత్వ ఘనవిజయాన్ని ఆపలేరని ఏపీ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు) వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 2.20లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలన్నింటిని భర్తీ చేసే క్రమంలోనే డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు.బీసీ కులగణను పవన్ కల్యాణ్ తప్పుపట్టడాన్ని ఆయన తీవ్ర అంశంగా పరిగణించాలన్నారు.ఎందుకు పవన్ ఈ డిమాండ్ చేస్తున్నారు.పేదలకు మంచి జరుగుతుంటే పవన్ తప్పు పడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.ఎవరెన్ని బాణాలు వేసినా ,బండలేసినా సీఎం జగన్‌కు అవి హారాలుగా మారుతున్నాయన్నారు. ఇప్పుడు 175 మాలలు జగన్ మెడలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఆయన రాష్ట్రమంత్రి మండలి సమావేశం అనంతరం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పేదల గురించి,వారి అభ్యున్నతి గురించి ఆలోచిస్తారన్నారు.మధ్యతరగతి జనం బాగుండాలని భావిస్తారన్నారు.ఆ దిశలోనే చర్యలుంటాయన్నారు.అందుకే జనగణన జరుగుతుందన్నారు.అనుకున్న నిర్దిష్ట లక్ష్యాలకు ఇది పూర్తవుతుందన్నారు,చంద్రబాబు ఎన్నడు పేదల సంక్షేమం పట్టదన్నారు.జనగణనకు అడ్డుపడాలని ప్రయత్నిస్తున్నాడన్నారు.ఆయనకు రాష్ట్ర ప్రజలు మరో పర్యాయం తీవ్రస్థాయిలో బదులు చెబుతారన్నారు.మంత్రి మండలి సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.ఆజేయూకెటికి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు అందులో భాగంగా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఉద్యోగాల కల్పన విషయంలో తాము ప్రభుత్వ మంచి ఫలితాలను సాధించిందని మంత్రి వేణు స్పష్టం చేసారు .మహిళా చేయూతకు తమ ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రయోజనం కల్పిస్తుందన్నారు.వారికి వచ్చే నెలల్లో రూ.5000లకుపైగా ఆర్ధిక చేయూతను అందిస్తున్నామన్నారు.

## రాష్ట్రంలో మొరాయిస్తున్న సర్వర్లు, ఆగిన రిజిస్ట్రేషన్‌సేవలు

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి.దాంతో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సర్వర్లు రెండు రోజులుగా మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి,.కాసేపు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనుకుంటే ఇంతలోనే సర్వర్లు పనిచేయడం లేదం టున్నారు. రిజిస్ట్రేషన్ సంబంధిత అప్లికేషను ఓపెన్ అవకపోవడంతో ప్రక్రియ ముందుకు కదలడం లేదు, బుధవారం సర్వర్లు పూర్తిగా షట్‌డౌన్ అయ్యాయి, సర్వర్లు షట్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషను సేవలు నిలిచిపోయాయి,దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు .విజయవాడ పటమట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకి 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు అవ్వాల్సి ఉంది.అయితే వాటిలో సగం కుడా అవ్వని పరిస్థితులున్నాయి,వారం రోజులుగా దాదాపు రాష్ట్రం అంతటా వివిధ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి ఉందంటున్నారు.

## ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ల ఊహించుకుంటున్నారు, నేను పార్టీ మారను : బాలినేని శ్రీనివాసరెడ్డి

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు. నేను పార్టీ మారుతున్నాని చేస్తున్న ప్రచారం అవాస్తవం మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అని కొట్టిపారేశారు.తాను పార్టీకి విధేయున్ని అన్నారు.కొన్ని అంశాలపై సీఎం జగన్‌తో తన మనోభావాలు పంచుకుంటానన్నారు. తాను ఆయన అసంతృప్తితో ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో రావడం దారుణమన్నారు. తానెప్పుడు పార్టీ వ్యవహారాలు, తన అభిప్రాయాలను ఏ మీడియా దగ్గర మాట్లాడలేదన్నారాయన. ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలనేది. నా ఆశ అన్నారు. ఎంపీ సీటు విషయంలో అన్ని నియోజవర్గాల అభ్యర్థులకు బాగుంటుందనే మాగుంట శ్రీనివాసుల రెడ్డి కోసం ప్రయత్నం చేశా. మిగతా నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు, ఎమ్మెల్యేలు పట్టీపట్టనట్లున్నారు. అధిష్టానం దృష్టిలో నేను ఒక్కడినే ప్రశ్నించినట్లవుతోంది. నేను అందరి శ్రేయస్సు కోసం అడుగుతున్నా. మిగతావాళ్లకు పట్టనప్పుడు నాకు మాత్రం ఎందుకు ? అని ప్రశ్నించారు తాను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నా ఒంగోలు నియోజకవర్గ పేదల కోసం ప్రయత్నం చేసుకున్నా. వాళ్లు పట్టించుకొనప్పుడు నాకు మాత్రం ఎందుకు? అని ఎదురు ప్రశ్నించారు బాలినేని నేను సీఎం వైఎస్ జగన్ పిలిస్తే వెళ్లనన్నానని చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నేనే పార్టి మారుతున్నానని చేస్తున్న ప్రచాం అవాస్తవమన్న ఆయన నేను ఏ మీడియాతో మాట్లాడలేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు.

నేను ఒంగోలు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం పనిచేస్తాను అని స్పష్టం చేశారు. ఇక ఏ ఎంపీ అభ్యర్థి వచ్చినా నాకు ఏ అభ్యంతరం లేదు.

నా పని నేను చేసుకుంటానని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.తెలిపారు.

## జాతీయ రహదారిపై ఇద్దరు యువకుల నుండి గంజాయి స్వాధీనం



యడ్లపాడు (పల్నాడుజిల్లా), జనవరి 31, ప్రభాతవార్త : జాతీయ రహదారి 16నెంబరుపై రెండు ద్విచక్రవాహనాలపై గంజాయి తరలిస్తున్న తరుణంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి ఇన్‌చార్జ్ నాదెండ్ల ఎస్సై జె జయరామిరెడ్డి తెలుపుతున్న వివరాల ప్రకారం యడ్లపాడు వద్ద ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించుతున్న తరుణంలో ఇద్దరు యువకులు ఆపకుండా రావటం జరిగిందని, ఈ క్రమంలో మండల పరిధిలోని తిమ్మాపురం సమీపంలో ది్వచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోగా వెంటనే సిబ్బంది వారిని అదుపులోకి తీసుకోని విచారించగా వారి వద్ద ఉన్న బ్యాగ్గులలో సుమారు రెండు కిలోల బరువు కలిగిన 49ప్యాకెట్ల గంజాయి ఉండటాన్ని గుర్తించి వారిని వెంటనే అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని, వీరు విశాఖపట్నం సమీపంలోని సీలేరు నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలుపుతున్నారని, ఒకరిది సీలేరు కాగా మరొక యువకుడిది హైదరాబాద్‌గా గుర్తించటం జరిగిందన్నారు. ప్రస్తుతం వీరి వద్ద నున్న ప్యాకెట్లు సుమారు 98కేజీలు వరకు ఉన్నదని, వీరు కొనుగోలు మాత్రం ఒక లక్ష రూపాయలకు తీసుకున్నట్లు తెలుపుతున్నారని తెలిపారు. అయితే ఇదే బహిరంగ మార్కెట్‌లో అయితే కేజి మూడు వేల నుండి అయిదు వేల వరకు ఉంటుందని అంటున్నారు. సంఘటనా స్థలాన్ని స్థానిక రూరల్ సిఐ పి శ్రీనివాసరెడ్డి విచ్చేసి పరిశీలించి వెళ్లారు. ఇంకా పూర్తిస్థాయిలో విచారణ గావిస్తున్నామని, పూర్తిసమాచారం అందిన వెంటనే తెలియజేస్తామని తెలిపారు. అయితే స్థానికులు మాత్రం తిమ్మాపురం సెంటరు వద్ద రెండు బైకులపై వెళుతున్న యువకులు ఏదో మాటల్లో పడి ఒకరికొకరు పక్క పక్క ఢీకొని అదుపు తప్పి పడిపోగా వారిని వెంటనే లేపటం జరిగిందని, వారి బ్యాగ్గులు చినిగి బయట పడ్డ పొట్లాలను పరిశీలించి వెంటనే పోలీసులకు తెలపటం జరిగిందంటున్నారు.

## రాష్ట్రంలో 21 మంది అదనపు ఎస్పీ స్థాయి పోలీసు అధికారుల బదిలీ

**విజయవాడ, జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది అదనప ఎస్పీ స్థాయి అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది.టిపి విఠలేశ్వరరావు క్రైమ్స్ ఎస్‌కెఎల్‌ను ఏసీబీ అడిషనల్ ఎస్పీగాను,తిప్పస్వామి అడ్మినిస్ట్రేటర్ ఎస్‌కెఎల్‌ను అప్పా అడిషనల్ ఎస్పీగాను,డీజీపీ కార్యాలయ పరిధిలో వెయిటింగ్‌లో ఉన్న ఐ.సుధాకర్‌ను కడప అడిషనల్ ఎస్పీగాను,ఎస్,వెంకటేశ్వరరావు ఎస్ఐబీ విజయనగరంను అడిషనల్ డీసీపీ విశాఖకు,డాక్టర్ ప్రేమ్ కాజల్ కాకినాడ అడిషినల్ ఎస్పీని శ్రీకాకుళంకు, పాడేరు ఎఎస్ఆర్ అనుసంధాన ఏసీబీ అడిషినల్ ఎస్పీ అనిల్‌కుమార్‌ను రాజమండ్రి అడిషినల్ ఎస్పీగాను,తూర్పుగోదావరి క్రైమ్స్ అడిషినల్ ఎస్పీని కృష్ణా జిల్లా అడిషినల్ ఏస్పీగాను,జీ.స్వప్నరాణి అడిషినల్ ఎస్పీని ఏలూరుకు,ఎంవీవీ భాస్కరరావును కాకినాడకు,వెయింటింగ్‌లో ఉన్న ఎవి సుబ్బరాజును చిత్తూరు అడిషినల్ ఎస్పీగాను,జీవి రమణమూర్తి డిసీపీ విజయవాడను గుంటూరు అడిషినల్ ఎస్పీగాను, సిహెచ్ లక్ష్మిపతిని పల్నాడు అడిషినల్‌ఎస్పీగాను, ఆర్.శ్రీహరి బాబు కృష్ణాను విజయవాడ సీటీఎఫ్‌కు,కె.సుప్రజన గుంటూరు అడ్మినిస్ట్రేషన్ నుంచి ఏసీబి అడిషినల్ ఏస్పీగాను,చిత్తూరు ఎస్ఐబీ ఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడకు,కడప నుంచి కె.ప్రవీణ్‌కుమార్‌ను నంద్యాల ఎఎస్పీగాను,జి,వెంకటరాముడిని నంద్యాల నుంచి కడపకు,టి.కనకరాజు వెయిటింగ్ నుంచి విజయవాడ అడిషినల్ డీసీపీ.బి. ఉమామహేశ్వరరావును శ్రీకాకుళం అడిషినల్ ఎస్పీగాను, నాగేంద్రుడును విశాఖ నుంచి అక్కడే ఏసీబీ అడిషినల్ ఎస్పీగా నియమిస్తున్నారు.

## జీరుపాలెంలో విషాదం - అనుమానాస్పదంగా చిన్నారి భవాని మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 31ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం జీరుపాలేం గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. మత్స్యకార కుటుంబమైన ఒకే కుటుంబానికి చెందిన సికోటి భవాని (8) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా బర్రి లక్ష్మి (55), సికోటి సంధ్య (29), రాజు (10) అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. భర్త నాగరాజు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తించాయి. వీరు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. చిన్నారి భవ్యశ్రీ సంఘటన స్థలంలోనే మృతి చెందగా అపస్మారక స్థితిలో పడి ఉన్న సికోటి రాజు, బర్రి లక్ష్మి, సికోటి సంధ్యలను హుటాహుటీనా శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి జెఆర్‌పురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి రామచంద్రరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జీరుపాలేం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు గల కారణాలు ఏమై ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13,14,మరియు 15 స్నాతకోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి డైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, ఇతర

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం

అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు.

తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి పుష్పగుచ్ఛాలు అందించిన స్వాగతం పలికారు.

వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, వైస్ ఛాన్స్‌లర్ ప్రో. కె.పద్మరాజు, ఆర్డీఓ ఏ.చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిధులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ యూనివర్సిటీ అతిథి గృహానికి చేరుకున్నారు.

## ప్రజాసంక్షేమం,అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ అజెండా

### ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల వారి అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అజెండాగా పనిచేస్తోందని, మనదేశంలో ఏరాష్ట్రంలో కూడా జరుగని అభివృద్ధి పనులు మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురంలో మంగళవారం రూ.50 లక్షల ఎస్‌టి నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ప్రారంభించటంతోపాటు 100 మంది లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలను విప్ ఉదయభాను పంపిణీచేశారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రూ.1.61 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బికె కేంద్ర, తిరుమలగిరి నుండి చిల్లకల్లు వరకు ఏర్పాటుచేసిన రోడ్డు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌ల ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గడచిన ఐదేండ్ల కాలంలో నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి-సంక్షేమ పథకాలే తిరిగి అధికారానికి చేరువ చేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన నందునే ప్రజల ముందుకు మరోసారి వస్తున్నామని అన్నారు. రెండు నెలల్లో రానున్న ఎన్నికల్లో సామినేని ఉదయభాను 25 వేల ఓట్లతో గెలుపొందటం ఖాయమని, అభివృద్ధి పనులు నిర్వహించటంలో ఉదయభానుకు సాటి మరొకరు లేరని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. సోమవారం రాత్రి పట్టణశివారులోని బి కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాబోవు ప్రభుత్వంలో ఉదయభానును మంత్రిగా చూస్తామన్నారు.

## రౌడీలతో గ్రామాల్లో భయబ్రాంతులకు గురిచేస్తున్న వైకాపా

**-పోలీసుల అండదండలతోనే విపక్షనేతలపై దాడులు**
**-రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం: 'కన్నా' ధ్వజం**

సత్తెనపల్లి (అచ్చంపేట-పల్నాడుజిల్లా), జనవరి 31, ప్రభాతవార్త : ఎన్నికల సమయం రాబోతున్న తరుణంలో తప్పుడుకేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేడు రౌడీలు గూండాలు, తాగుబోతులతో అలజడులు సృష్టించి టిడిపి కేడర్‌ను భయంబ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పల్నాడుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు.. గ్రామాల్లో భౌతిక దాడులకు దిగేందుకు ప్రయత్నిస్తున్నారని చెబుతూ టిడిపి పార్టీశ్రేణులు ఎక్కడా అదుపుతప్పకుండా సంయమనం పాటించి , వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు.. బుధవారం అచ్చంపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు..వైకాపా అరాచకాలు పెరిగిపోయాయని అన్నారు. ఇలాంటి దాడులతో సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి అరాచకాలు చూడలేదని అన్నారు. ఒక ఊరు మీద వందల మంది యువతను రెచ్చగొట్టి దాడులకు ప్రయత్నించం తీవ్రమైన చర్యగా పేర్కొన్నారు. ఇది పోలీసుల అండదండలతోనే జరుగుతోందన్నారు. పోలీసు



వ్యవస్థ నిర్వీరనయంఅయిపోయిందని పేర్కొన్నారు. ఇలాంటి వారికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని కన్నా పేర్కొన్నారు.

# టెట్ దరఖాస్తులు నేటి నుంచి స్వీకరణ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది.ఈ క్రమంలో రెండు పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్‌కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత 10-15 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తులు స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మొత్తం 6 వేల పోస్టులను డీఎస్సీలో భర్తి చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
వేలము ప్రకటన
నెం.280/2022/... తేది: 25.01.2024
... 2024 ... 07.02.2024, మ.2.00గం. ...
సం/- జిల్లా అటవీశాఖాధికారి, పల్నాడు.
DIPR.No. 12696/CL/Advt/1/1/2022-23 తేది: 31.01.2024



pnb Housing Finance Limited
... www.pnbhousing.com
... తేది: 31.01.2024 ... PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

చెడును ఉపేక్షించడం అంటే మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

-టాల్‌స్టాయ్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా, ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్నభరోసా లేకుండాపోతున్నది. అభివృద్ధికి సోపానాలుగా వర్థిల్లాల్సిన రహదారులు వికలాంగమో వీరస్వర్గమో అన్నట్లుగా దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాల సంఖ్యభారీ స్థాయిలోనే జరుగుతున్నది. యేటా సరాసరి రెండు లక్షల యాభైవేల మంది వరకు మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు పదమూడులక్షల మందికిపైగా మరణించగా, యాభైలక్షల మందికిపైగా గాయపడినట్లు అంచనా. ప్రపంచంలోనే మొత్తం వాహనాల్లో ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాల్లో మాత్రం పది శాతానికి పైగా చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. రోడ్డు ప్రమాదాల వల్ల భారత్‌కు యేటా లక్షాముప్ఫైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టంవాటిల్లుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా జరుగుతున్న ప్రమాదాలు తక్కువేమీ కాదు. యేడాది యేడాదికి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఈసంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందంటున్నారు. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్నమానసిక వేదన వర్ణనాతీతం. ఆదివారం రాత్రి అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులతోసహా ఆరుగురు మృతిచెందారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ మరో ఐదు, పదినిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్నారన్న సమయంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో కారు పల్టీకొట్టి అక్కడికక్కడే ఐదుగురు మరణించగా ఆస్పత్రిలో మరో చిన్నారి మరణించింది. ఇలా నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాల్లో అమాయకులు బలైపోతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడం లేదనిపిస్తుంది. అలాని సమీక్షలకు, సమావేశాలకు కొదవ లేదు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15వరకు రోడ్డు భద్రతా మాసాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ డిజిపి రవిగుప్తా ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు సమిష్టిగాకృషి చేయాల్సిన అవసరాన్ని గురించి జిల్లా ఎస్పీలకు, ఇతర అధికారులకు దిశానిర్దేశనం చేశారు. రోడ్డు భద్రతా మాసాన్ని కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా నిరంతరం అమలు చేసేందుకు కృషి చేయాలని డిజిపి పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు ఎన్నోసార్లు భద్రతా మాసోత్సవాలు జరపడమేకాదు. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. అనేక తర్జనభర్జనల అనంతరం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని కూడా ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయిగల అధికారిని అక్కడ నియమించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్నతాధికారిని నియమిస్తున్నా సిబ్బందిని, నిధులు యేటా ఇవ్వడం విస్మరించారు. ఆ విభాగం నామమాత్రంగానే మిగిలిపోతున్నది. ఒకరకంగా చెప్పాలంటే కుర్చోబెట్టి యేటా లక్షలాది రూపాయల జీతం ఇస్తున్నారనే చెప్పొచ్చు. చివరకు రోడ్‌సేఫ్టీ ఆథారిటీ పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే తమ కక్షలు తీర్చుకోవడానికి పనిష్మెంట్ కింద అక్కడ పోస్టింగ్ ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అది వాస్తవం కూడా. ఇక దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత కూడా చట్టంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. భారీగా జరిమానాలు విధించే విధంగా రూపకల్పన చేశారు. కానీ అవేమీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలి. దీనికితోడు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తులో జరుగుతున్నవే. ఈ విషయంలో అనేక అధ్యయనాల్లోనూ పరిశీలనల్లోనూ వెలుగుచూశాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నివారణ చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని విధంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్టీఏ విభాగంలో అవినీతిపై, మధ్యదళారీ వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా రవాణాను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. కొన్నివిదేశాల్లో లాగా మొదటితప్పుకు ఒక హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్స్ సస్పెన్షన్. ఆ తర్వాత అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. రోడ్‌సేఫ్టీ ఆథారిటీకి సిబ్బందిని, నిధులను కేటాయించి మరింత పటిష్టపరచాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. అప్పుడే కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మరణాల సంఖ్య తగ్గుతుంది.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నాని పాల్కీవాలా

వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు. సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు.



వివేకానందుడు

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

**వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలు నిరంతరంనపెరుగుతూ సామాన్య కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి.**

బొల్లిముంత సాంబశివరావు

ఆయుధాలే కాదు ఆహార ధాన్యాలకు కూడా విదేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులను నేడు దేశం ఎదుర్కొంటున్నది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలను వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలునిరంతరంనపెరుగుతూ సామాన్యకుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. దేశంలో ప్రతి కుటుంబం తప్పని సరిగా కందిపప్పును ఆహారంలో వినియోగిస్తాయి. పేదలకు సామాన్యులకు లభించే పోషకాహారకందిపప్పే. ఇప్పుడు ఆ కందిపప్పు కూడా వారికి అందుబాటులో లేని విధంగా ధర పెరుగుతూ సంపన్న వర్గాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం60 లేక 70 రూపాయలకు లభించిన కందిపప్పు నిరంతరం పెరుగూతూ నేడు కిలో 180 రూపాలకు చేరింది. 2023 ఫిబ్రవరి సీజన్‌లో 90 నుండి 100 రూపాయల ధర ఉన్న కందిపప్పు జూన్‌లో రూ.135 పెరిగి నేడు 185 రూపాయలకు ధర ఎగబాగికింది. మారుమూల ప్రాంతాల్లో 200 రూపాయలకు, మినపపప్పు 80 నుండి 120, మేలురకం 160 దాకా కిలోధర పలుకుతున్నది. సెనగపప్పు కూడా 70నుండి 100రూపాయలకు చేరింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దేశంలో కంది సాగు 40.20 లక్షల ఎకరాలుగా ఉంటే, అందులో 11% కంటే ఎక్కువగా సాగు విస్తీర్ణత తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షలు, తెలంగాణలో 6లక్షల ఎకరాల్లో మాత్రమే కంది సాగుతున్నది. ఇది గత విస్తీర్ణత కన్నా తక్కువ. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా కందిపంట సాగు చేస్తున్నారు. కందిసాగు విస్తీర్ణత తగ్గటానికి ఆ పంటపై రైతాంగానికి న్యాయమైన ధర లభించకపోవటమే. 2018లో దేశంలో మొత్తం కందిపప్పు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉండగా 2023లో 34 లక్షల టన్నులకు పడిపోయింది. 2022-23 పంటసీజన్లో కందిపప్పు ఉత్పత్తి లక్ష్యం45.50 లక్షల టన్నులుగా ఉండగా ఉత్పత్తి మాత్రం 34.30 లక్షలుగా ఉంది. ఫలితంగా భారతవార్షిక పప్పుధాన్యాల వినియోగంలో 15శాతం దిగుమతి చేసుకుంటుండగా, 2020-21లో 24.66 లక్ష టన్నుల పప్పులను దిగుమతి చేసుకుంటే, 2021-22 లో 26.99 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకున్నాం. కందిపప్పు కనీస దిగుమతి ధరను 351 రూపాయలకు పెంచమని సెంట్రల్ అరెకానట్ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ ఆపరేటివ్(క్యాంపో) లిమిటెడ్ కోరగా అందుకు కేంద్రంఆమోదం తెలిపింది. ఇదే కాకుండా కందిపప్పు, మినపపప్పు దిగుమతులపై 2025 వరకు ఎటువంటి ఆంక్షలు ఉండవని ప్రభుత్వం పేర్కొన్నది. ఫలితంగా దేశీయ మార్కెట్లో కందిపప్పు ధర పెరుగుతూ ఉంది. దేశ అవసరాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని పండించి బియ్యం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పే దేశ పాలకులు, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం ప్రకారం విదేశాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవటాన్ని ఎందుకు మభ్యపెడుతున్నారు. దేశంలో బియ్యం ధరలుఎందుకు పెరుగుతున్నాయో కూడా చెప్పటం లేదు. దేశ అవసరాలనుమించి ధాన్యం ఉత్పత్తి జరిగి బియ్యం ఎగుమతి స్థాయికి చేరినప్పుడు బియ్యం ధరలు తగ్గాలి గాని పెరగకూడదుగదా! ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. కోట్లాది మంది ప్రజలు ఆకలితో ఎందుకు అలమటిస్తున్నారు. 2022లో గోధుమ ఎగుమతులను, 2023లో బియ్యం ఎగుమతులపై నిషేధం ఎందుకు విధించారు అన్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమా



ధానం రావటంలేదు. 2018లో కిలో 40రూపాయలు ఉన్న మేలు రకం బియ్యం ఇప్పుడు 58 రూపాయలకు ఎందుకు చేరింది. ప్రైవేట్ మార్కెట్లో 75కేజీల మేలు రకం ధాన్యం బస్తాకు 2వేల ధర ప్రస్తుతం లభిస్తున్నది. బస్తాకి 45కేజీల పాలిష్ బియ్యం లభిస్తుంది. కేజీ 45 రూపాయలు పడుతుంది. వ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలకు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58 రూపాయలు చెల్లిస్తున్నారు. అంటేవ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58రూపాయలు చెల్లిస్తున్నారు. అంటే కేజీపై అదనంగా వినియోగదారుల నుంచి 10 రూపాయలు వ్యాపారులు పొందుతున్నారు. దీనిప్రకారం బస్తాధాన్యంపై వ్యాపారులు 450 రూపాయలు ప్రజల నుంచి కాజేస్తున్నారు. ఈ దోపిడీని పాలకులు ఎందుకు అరికట్టలేకపోతున్నారు. మద్దతు ధర ప్రకారమైతే మేలురకం బియ్యం కేజీ 35రూపాయలకే ప్రజలకు అందించవచ్చు. ఆ పని ప్రభుత్వాలు ఎందుకు చేయటం లేదు. వంట నూనెల ఉత్పత్తిలో భారతదేశం చాలావెనుకబడి ఉంది. అవసరమైన వినియోగంలో 56% పైగా నూనెలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతిలో 50% పైగా ఇండోనేషియా, మలేషియాల నుండి వస్తున్నది. 2022లో 80వేల కోట్ల విలువైన 1కోటి మెట్రిక్ టన్నులను ముడి పామాయిల్‌ను భారతదేశం దిగుమతి చేసుకుంది. దేశంలో 3లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి మాత్రమే జరుగుతున్నది. ఉక్రెయిన్, రష్యా, బ్రెజిల్ దేశాల నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్, యుఎస్ నుండి సోయాబిన్ దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతులు పెరగటానికి ప్రధాన కారణం ఎగుమతి దేశాలైన ఇండోనేషియా, మలేషియాలు అక్కడి పరిశ్రమలకు పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తున్నాయి. ఇతర దేశాలకన్నా తక్కువ రేటుకు ఎగుమతి చేస్తున్నాయి. ఇది కాక ప్రపంచంలోనే ప్రముఖంగా కూరగాయల కొనుగోలు దారుగా భారత్ ఉంది. నూనెలకు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వలన అంతర్జాతీయమార్కెట్లో వీటి ధరలు ఆధారపడి ఉన్నాయి. మార్కెట్ ధరలను తమ ప్రయోజనాలకు అనుకూలంగా బడా అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ధరలను నిర్ణయిస్తున్నాయి. వాటి ప్రయోజనాలు కోసమే అప్పుడప్పుడు ధరలు తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. అందులో భాగంగా భారత్‌లో నేడు ధరల తగ్గింపు ప్రచారం. తగ్గింపు ప్రచారం కొన్నిసంస్థలు లీటరు పైనా రూ. 15 నుంచి 30తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. 2021లో సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ 190నుంచి 200, పామాయిల్ 160 నుంచి 170 వరకు ధర పెరిగింది. 2023 మేలో కూడా సన్‌ఫ్లవర్ ఆయిల్ 180 రూపాయల ధర ఉంది. ప్రస్తుతం దాని ధర తగ్గిన మాట వాస్తవమే. వంట గ్యాస్ ధర 700 పెంచి రెండు వందలు తగ్గించునట్లు ప్రచారం చేసినట్లుగానే, వంట నూనెల ధరలు బాగా పెంచి 20 రూపాయలు తగ్గిందని చెబితే అది వంచన మాత్రమే. కొద్ది రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరిగాయనే పేరుతో దేశంలో వంటనూనెల ధరలు తిరిగి పెరుతాయనటంలో సందేహానికి ఆస్కారం లేదు. అపరాలు, బియ్యం, నూనెలధరలు పెరగటానికి పాలకప్రభుత్వాలు అనుకరిసున్న విధానాలు, పంటల సమతుల్యత లోపించుట మౌలికకారణం అన్నది అర్థం కావాలి. 1970 దాకా గ్రామీణ రైతు కుటుంబాలు నూనెలు, పప్పులు, బియ్యం విషయంలో స్వయం సమృద్ధికలిగి ఉన్నారు. ధాన్యంతోపాటు కంది, మినుము, పెసర, నువ్వులు, ఆవాల పంటలుపండించేవారు. ధాన్యంతో పాటు, కందులు, మినుములు సంవత్సరానికి సరిపోను ఇంట్లో నిల్వచేసుకునేవారు. బయట మార్కెట్లో చాలా తక్కువమంది మాత్రమే కొనుగోలు చేసేవారు. రాయలసీమ, ఇతర గరువు నేలల ప్రాంతాల్లో వేరుశనగ పండించేవారు. నూతనంగా ఆర్థిక విధాల ప్రవేశంలో పంటల సమతుల్యత స్థానాన్నే ఎగుమతికి అవసరమైన వాణిజ్య ధరలు పెరుగుతున్నాయి. నూనె గింజల సేద్యం విస్తీర్ణత, ఉత్పత్తి పెరగకపోవటం వలన దేశంలో వంటనూనెల కొరత ఏర్పడి దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితమే నూనెధరల పెరుగుదల. దేశంలో అన్ని రకాల సాధారణ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించి, మేలు రకాల బియ్యం ఎగుమతికి అనుమతించటమే దేశంలోని దాని ధరల పెరుగుదలకు కారణమైంది. దేశ ప్రయోజనాలకు అనుకూలమైన సొంత వ్యవసాయ విధానాలు అమలుజరిపి, ఆహార పంటల సమతుల్యత పాటించి, మేలురకమైన విత్తనాలతో కందులు, మినుములు, వేరుశనగ, సన్‌ఫ్లవర్ ఆయిల్, నువ్వుల పంట విస్తీర్ణత పెంచి, వాటి దిగుబడులు పెరిగేలా చేసి స్వయం సమృద్ధిని సాధించినప్పుడే పప్పుల, నూనెల ధరలు తగ్గుతాయి. ఇందుకోసం ప్రజలు ఉద్యమించాలి. •

# నిధుల లేమితో నీరుగారిపోతున్న బాలల సంరక్షణ!

సంపతి రమేశ్

జాతికి నిజమైన సంపద బాలలే. కావున వీరి భావితరానికి బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అందుకు వారి ఎదుగుదలకు కావలసిన వనరులను సమకూర్చాలి. అప్పుడే ఉత్తమ పౌరసమాజం నిర్మితమవుతుంది. బాలల హక్కుల సంరక్షణ జరగాలంటే వారికి శారీరక, మానసిక ఒత్తిడి నుంచి రక్షణ కల్పించాలి. అంతేకాకుండా పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడాలి. ముఖ్యంగా బాలల మనుగడకు ప్రభుత్వాలు సమకూర్చే నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం, విద్య, వినోదం, అభివృద్ధి, కుటుంబ జీవనంపై ఆధారపడి ఉంటుంది. దీనికై బడ్జెట్లో నిధులుకేటాయింపే కీలకం కానుంది. గత కొన్ని సంవత్సరాలుగా బాలలకు జరిగే కేటాయింపు, ఖర్చుల మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయి. మరోవైపు వారి వారి పథకాలను హేతుబద్ధీకరించడం ఆందోళన కలిగిస్తుంది. 2016లో నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ బాలల సంక్షేమానికి కనీసం ఐదుశాతం కేంద్రబడ్జెట్లో ఖర్చు చేయాలని సిఫార్సు చేసింది. అయినప్పటికీ ఖర్చులు, కేటాయింపులు 2.3 నుండి 3.4 శాతం వరకు ఉన్నాయని విశ్లేషకుల అంచనా. కావున ఇప్పటికైనా వారిపట్ల కొనసాగుతున్న దుర్విచక్షణను రూపుమాపడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని బాలల హక్కుల ఉద్యమకారుల ప్రధాన డిమాండ్. భారతదేశ విషయానికి వస్తే బాలల అభివృద్ధికి భారత రాజ్యాంగం, చట్టాలు వాళ్ల హక్కులకు ప్రత్యేక రక్షణలను కల్పించింది. అయినప్పటికీ బాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. తాజాగా జాతీయ నేరగణాంక సంస్థ విడుదల చేసిన నివేదిక్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగాఆవేదన చెందుతున్నాయో స్పష్టమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో తాజా నివేదిక ప్రకారం 2017-18 నుండి 2022 -23 మధ్య ఐదుసంవత్సరాలలో 47 వేల మంది చిన్నారుల ఆచూకీ తెలియడం లేదు. వారిలో 71.4 శాతంమంది మైనర్ బాలికలేనని ఆ నివేదిక తెలిపింది. అంతేకాకుండా కనీసం అవసరాలను పొందలేని పిల్లలసంఖ్య కూడా నేటికీ తాండవిస్తోంది. దీని ప్రభావం పిల్లలపై తీవ్రంగాపడింది. భారతదేశ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 2019-20 ప్రకారం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సుఉన్న పిల్లల్లో 35.5శాతం ఎదుగుదల లోపం, 19.3 శాతం బలహీనంగా, 32.1 శాతం తక్కువ బరువుతో ఉన్నట్లు పేర్కొంది. బాలల పోషణకు సరైన రీతిలో నిధుల కేటాయింపు జరగకపోవడమే దీనికి కారణం. పాఠశాలకు వెళ్లే పిల్లల్లో అత్యధికులు శారీరక దృఢత్వం లేకుండా బలహీనంగా ఉంటున్నారని ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన స్పోర్ట్స్ విలేజ్ దేశవ్యాప్త సర్వేలో వెల్లడించింది. ఈ క్రమంలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి మరిన్ని చర్యలకు శ్రీకారం చుట్టి వారి భావి జీవితానికి బాటలు వేయాలి. అధిక జనాభాగల భారతదేశం బాలలహక్కులను సంరక్షణ నిధులతో ముడిపడిఉంది. మొత్తం జనాభాలో 37శాతం బాలలున్నారు. ముఖ్యంగా అందరికీ ఉచిత విద్య, వైద్య అవకాశాలు మెరుగుపరచడానికి ప్రస్తుతం ఉన్న చట్టాల, విధానాలను పునఃసమీక్షించాలి. పిల్లలను పేదరికం నుండి విముక్తి చేయడానికి కుటుంబ సామాజిక భద్రత పథకాలపె ఆడపిల్లల అభివద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంఇవ్వాలి. ఒత్తిడి, భయం, అభద్రత తదితర ప్రతికూల ప్రభావాలు తొలగించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించాలి. దీనికై ఇప్పుడున్న నిధుల కన్నా అధికంగా కేటాయింపు జరగాలి. పిల్లల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యను అందించాలి. బాలల హక్కుల సంరక్షణకు మరిన్ని చట్టాలుచేసి పటిష్టంగా అమలుపరచాలి. బాలల సంరక్షణ కోసంపోక్సో చట్టం 2012, బాలల న్యాయ చట్టం 2015, బాల హక్కుల పరిరక్షణ కమిషన్ 2005 లాంటివి ఉన్నాయి. వీటిని పటిష్టంగా అమలుపరచాలి. •

# ప్రజావాక్కు



### లౌడ్ స్పీకర్లతో ఇబ్బంది

రాష్ట్రంలోని వివిధ మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలలో లౌడ్ స్పీకర్లు చేసే శబ్దాలు అంతా ఇంతా కాదు. ప్రజలకుఎంతోఇబ్బంది కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, పసిపిల్లలు, గుండెజబ్బులు గలవారు. ఇతర వ్యాధిగ్రస్తులుపడే బాధలు వర్ణనాతీతం. తెల్లవారుజామునాలుగు గంటలు మొదలు రాత్రి పదకొండు గంటల వరకు, ముఖ్యమైన రోజుల్లో అర్థరాత్రి దాటిన వరకుసాగుతుంది. దేవునిపై భక్తి ఉండటం తప్పు కాదు. శబ్దకాలుష్యం నేరం. నిశ్శబ్దంగా లేదా మైకులు లేకుండా ప్రార్థనలు, భజనలు, పూజలు చేసుకోవచ్చు. అంతేగాని బహిరంగంగా మైకులుపెట్టి మితిమీరిన శబ్దంతో పాటలు పాడటం, భజనలు చేయడం ప్రార్థనలు చేయడం వలన ప్రజలలో చికాకు కలిగించడమే కాకుండా ఉన్న భక్తిని పోగొడుతుంది. ఎంతో మందిని గుండె జబ్బులు, మానసిక వ్యాధులకు గురిచేస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### అదనంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంవల్ల మహిళలు, ప్రయాణికులు సరైన సమయానికి బస్సులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులకోసం గంటల తరబడి వేచి చూడటం జరుగుతుంది. దీంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులలో మహిళలు సీట్ల కోసం ఘర్షణ పడుతున్న సందర్భాలు చూస్తున్నాం. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చూస్తున్నాం. కావున వీటి అన్నిటికిని పరిష్కారం అదనంగా బస్సులు నడపడమే రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పని.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### పేలుడు పదార్థాల నిల్వను అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాలి.

- కె.నాగరాజు, నల్గొండ జిల్లా

### అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు బరితెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కృతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే వీరి వ్యవహారశైలిని చూస్తే అత్యంత బాధ్యాతాయుతమైన, గౌరవకరమైన వృత్తిలో కొనసాగుతూ కూడా వారి పవిత్ర వృత్తికి మచ్చ తెచ్చేలా, కళంకం వచ్చేలా ఇలా నానా గడ్డి మేస్తుండటం ఏ మేరకు, ఎంత మేరకు సబబో ఒక్కసారి వారి మనస్సాక్షిని ప్రశ్నించుకుంటే బాగుంటుంది. అయితే ఇలాంటి మితిమీరిన లంచం తీసుకునే ప్రభుత్వ అధికారులు ఉన్న నేటిసమాజంలో కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ తమ వృత్తిని దైవప్రదంగా భావిస్తూ, నీతి, నిజాయితీ, నడుచుకునే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం కొదువ లేదు. కాసులకు కక్కృతిపడేకొంతమంది ప్రభుత్వఉద్యోగుల మూలాన మొత్తం ప్రభుత్వ వ్యవస్థనే అప్రతిష్టపాలు చేస్తున్నారు.

-బుగ్గనమధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని

ఇటీవల కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చిపారేయడం వలన అవి గోవులు, బర్రెలు తినిచనిపోతున్నాయి. కూల్‌డ్రింగ్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తాగి ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు. అవి అలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేటజిల్లా

### ప్రజాయుద్ధ నౌక

జీవిత కాలం ప్రజల కోసం పోరాడిన ప్రజల మనిషి గద్దర్. ప్రత్యేక తెలంగాణ కోసం ఆట, పాట, మాట అందించినవారు. వెన్నులో తుపాకీ గుండు మోస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసినారు. ప్రభుత్వం గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి. చాలా చోట్ల కొన్ని విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల ఆవేశాన్ని విగ్రహాల మీద చూపించకూడదు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

రామ కిష్టయ్య సంగనభట్ల

భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1977 ఫిబ్రవరి 1వ తేదీన భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చింది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ కావడం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి, తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్నిపిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం, నౌక వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌదురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ షిప్పింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక, చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను, దానిస్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరులో భారత మంత్రివర్గం ఖుస్రోఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటుచేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరాలను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు, బొంబయి హై నుండి చమురు ఆవిష్కరణ, సముద్ర చట్ట అమలు, రక్షణ సేవ అవసరాన్ని మరింతనొక్కి చెప్పింది. ఈ కమిటీ 31జులై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈసేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్‌గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనికి భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జిదేశాయ్ గార్డ్‌ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యంనెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్రనేవీ చట్టం కలిగిఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐ.సి.జి)ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌లతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005లో పాకిస్థాన్, మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008ముంబై దాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్ ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్నివిషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్‌శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టం అమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. •




ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## తెదేపాలోనే ఆర్యవైశ్యులకు గౌరవం, అవకాశాలు ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీలోనే సముచిత గౌరవం, అవకాశాలు ఉంటాయని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తన నివాసంలో ఎపి ఆర్యవైశ్య మహసభ కార్యదర్శిగా ఎన్నికైన గుర్రం సాంబశివరావును ప్రత్తిపాటి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి



మాట్లాడుతూ టిడిపి హయంలో రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపార కార్యక్రమాలు చేసుకునే పరిస్థితి ఉండేదన్నారు. అయితే గడచిన ఐదేళ్లుగా జగన్ దానిని పూర్తిగా చెడగొట్టారని ప్రత్తిపాటి తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమం పట్టకపోగా వైకాపా ఎలుబడిలో వారిపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఎపి ఆర్యవైశ్య మహసభ కృషిచేస్తుందని ప్రత్తిపాటి అభినందించారు. రాజకీయంగా ఆర్యవైశ్యులపై ఇప్పటికే తమ విధానం స్పష్టం అని యువగళం పాదయాత్రలో లోకేష్, వివిధ సందర్భాలలో తమ అధినేత చంద్రబాబు అదేవిషయం స్పష్టం చేశారని తెలిపారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ ఎర్పాటుచేసింది చంద్రబాబు హయాంలో అని, తరువాత వారి సంక్షేమం, అభివృద్ధి కోసం జగన్ ఒక మంచిపనైనా చేశారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. 5 సంవత్సరాలుగా వ్యాపార కార్యకలాపాలు పూర్తిగా దెబ్బతి, అభద్రతలో ఉన్న ఆర్యవైశ్యులంతా ఇప్పుడు తెలుగుదేశం పార్టీవైపే చూస్తున్నారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. వారందరిని ఏకతాటిపైకి తీసుకురావలసిన అవసరం ఉందని తెలిపారు

## తెనాలి మునిసిపల్ కమిషనర్‌గా శేషన్న బాధ్యతల స్వీకారం

తెనాలి, జనవరి 31, ప్రభాతవార్త: తెనాలి మునిసిపల్ కమిషనర్‌గా బి.శేషన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఉనిసిపాల్ కార్యాలయంలోనికమిషనర్ ఛాంబర్‌లో ఒంగోలు కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న ఎం.జస్వంతరావును ఆయన బాధ్యతలు స్వీకరించారు.నూతన కమిషనర్‌గా బాధ్యలు స్వీకరించిన శేషన్నను అధికారులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నూతన కమిషనర్ శేషన్న మాట్లాడారు.. అందరి సహాయ సహకారాలతో తెనాలి



పట్టణ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. బదిలీపై వెళుతున్న కమిషనర్ జస్వంతరావు మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాల ఆరు నెలల కాలంలో తనకుసహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో తెనాలి పురపాలక సంఘంలోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ

గుంటూరు కల్చరల్, జనవరి 31,ప్రభాతవార్త : భారత్ 5లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఆదిశగా యోచించి మౌలిక సదుపాయాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు విజ్ఞప్తిచేశారు.సంస్థ కార్యాలయంలో మధ్యంతర బడ్జెట్ ఉపశమన చర్యలు అంశంపై చర్చ జరిగింది.విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారని,ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టే బడ్జెట్ కాబట్టి పన్ను ప్రతిపాదనలు ఉండవన్నారు.అర్థశాస్త్ర అధ్యాపకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం పై బడ్జెట్ లో ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందన్నారు.మహిళకు స్వయం సమృద్ధికి అవకాశాలు కల్పించబడాలన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు జేస్తామన్న గత వాగ్దానాలకు అనుగుణంగా ఈ 92వ బడ్జెట్ ఉండాలన్నారు.చర్చలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

## గుంటూరు పార్లమెంట్ సీటు దళిత క్రైస్తవులకు కేటాయించాలి

### --దళిత క్రైస్తవ పాస్టర్ల సంఘాల డిమాండ్

గుంటూరు విద్య, జనవరి 31,ప్రభాతవార్త : 1950నుంచి క్రైస్తవ మతం తీసుకున్న, ముస్లీం మతం తీసుకున్న ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని,70సంవత్సరాలుగా తమను ఎస్సీ హోదా కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలో అనుదినం ఉద్యమం చేస్తున్న,ఇప్పటివరకు న్యాయం జరగలేదని,ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు,రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో మూడు లోక్‌సభ స్థానాలను దళిత క్రైస్తవులకు కేటాయించాలని ప్రధానంగా గుంటూరు లోక్‌సభ స్థానాన్ని దళిత క్రైస్తవులు అత్యధికంగా సుమారు 22శాతంగా ఉన్న దళిత క్రైస్తవులకు కేటాయించాలని ప్రముఖ



సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబుతో పాటు,గుంటూరు నగర పాస ్టర ్ల అసోసియేషన్,ఐక్య (ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్) నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్ లో క్రైస్తవ నాయకులు,పాస్టర ్లతో కలసి మీడియాతో మాట్లాడుతూ భారత కరెన్సీపై అంబేద్కర్ ఫోటో,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సమస్య,సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులకు రిజర్వేషన్లు విధానం అమలుచేయడం,తదితర అంశాల్లో ప్రజలకు నష్టం కలిగించారని విమర్శించారు.రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు గుంటూరు లోక్‌సభ స్థానాన్ని దళిత క్రైస్తవులకు ఇవ్వకుంటే అన్ని లోక్‌సభ స్థానాల్లోనూ దళిత క్రైస్తవులకు ఇవ్వకుంటే అన్ని లోక్‌సభ స్థానాల్లోనూ దళిత క్రైస్తవులే స్వతంత్ర అభ ్యర్థులుగా పోటీ చేస్తామని హెచ్చరించారు.పాస్టర్ పేరుపోగు సురేష్ జేమ్స్,డొక్కా జార్జి తదితరులు మాట్లాడుతూ గుంటూరు లోక్‌సభ స్థానాన్ని దళిత క్రైస్తవులకు కేటాయించాలని కోరుతూ త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద ప్రదర్శనలు చేస్తామని తెలిపారు.పాస్టర్ల పై దాడులు జరుగుతూ ఉంటే సరైన చర్యలు తీసుకునే నాథుడే లేదని ప్రభుత్వానిక చెప్పుకుంటానికి సరైన ప్రజాప్రతినిధి కూడా లేదని ఇలాంటి పరిస్థితుల్లో గుంటూరు లోక్‌సభ సా ్థనాన్ని దళిత క్రైస్తవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఐక్య నాయకులు గడ ్డం సురేష్,గోరపాటి అజయ్,రాయపూడి చిన్నరాజు,రాయపుడి మరియదాస్,దళిత క్రైస్తవ నాయకులు చిన్నం డేవిడ్ విలియమ్స్,మాల ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సుందరీకరణకు ప్రజలు సహకరించాలి

తెనాలి, జనవరి 31, ప్రభాతవార్త: పట్టణ పరిశుభ్రత, సుందరీకరణలకు పౌరులు సహకరించాలని మునిసిపల్ చైర్‌పర్సన్‌న తాడిబోయిన రాధిక అన్నారు. వార్డుల పర్యటనలో భాగంగా బుధవారంమారీసుపేటలోని 21,22,24 వార్డులను పరిశీలించారు. మురుగు కాల్వల్లో సిల్టును తొలగించే పనులను ఆమె పరిశీలించి సిబ్బందికి సూచనలుచేశారు. రాధిక మాట్లాడుతూ, మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయటం వలన మురుగునీటి పారుదల నిలిచిపోయి సిల్ట్ పేరుకుపోతుందన్నారు. వ్యాపారులు,ప్రజలు ఆయా వ్యర్థాలను , ప్లాస్టిక్ వస్తువులను పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఖాళీస్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగకుండా యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. వైకాపా నాయకుడుతాడిబోయిన రమేష్,పలువురు మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ పర్యటన

గుంటూరు, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌చైర్మన్ కేసరి అప్పారావు, సభ్యులు టి.ఆదిలక్ష్మి బుధవారం జిల్లాలో పర్యటించారు.. స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిసునంతన్న బాల సదనంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు.. ఈసందర్భంగా బాలసదనంలో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను, బాలికల వివరాలను



పరిశీలించారు. బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు పరిశీలించారు. బాలికల ఆరోగ, విద్య, ప్రగతి తదితర వివరాలను సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. బాలకల రక్షణ నిమిత్తం తీసుకోవాల్సి న చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈసందర్భంగా బాలసదనంలో అందిస్తు్న సౌకర్యాలు, సిబ్బంది తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# అర్హులందరికీ ఓటు హక్కు

గుంటూరు, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ 2024కు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తిచేసి జనవరి 22వ తేదీ నుంచి ఓటర్ల తుది జాబితాను ప్రచురించటం జరిగిందని, తుది జాబితా ప్రచురణ అనంతరం అందిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించిపరిష్కరించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై

**-ఓటర్ల నమోదులో బిఎల్‌ఓలు, డేటా ఎంట్రా ఆపరేటర్లు అవకతవకలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు**
**-ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై కలెక్టర్ సమీక్ష**
**-హాజరైన రాజకీయపార్టీల ప్రతినిధులు**

రాజకీయ పార్టీల ప్రతినిదులతోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా తుది ప్రచురణ తదుపరి వచ్చిన క్లైమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ చేయాలని, బిఎల్‌ఓలు, డేలా ఎంట్రీ ఆపరేటర్లు ఓటరు నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడినట్టు తేలితే కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.. డూప్లికేట్ ఓట్లను, డబుల్ ఎంట్రీలను గుర్తించి సరిచేయాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రాల్లోఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు, సపోర్టింగ్ స్టాఫ్ ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా చదివి



అవగాహనపెంచుకని ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.. అర్హత ఉన్న నరపతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జెసి జి.రాజకుమారి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అదికారి కె.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగరాజస్వామి నగరోత్సవం అభిషేకార్చనలు

గుంటూరు కల్చరల్, జనవరి 31,ప్రభాతవార్త : స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం,త్యాగరాజ స్వామి కళావేదికగా 177వ శ్రీసద్గురు త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు 45వ సంవత్సరం ఉత్సవాలు ముగింపుగా బుధవారం ఉదయం శ్రీ త్యాగరాజస్వామికి అభిషేకాలు,విశేషపూజలు నిర్వహించి త్యాగరాజస్వామి నగరోత్సవం నిర్వహించారు.నాట్యాచార్యులు





డాక్టర్ కాజా సుబ్రహ్మణ్యం త్యాగరాజస్వామి వేషధారణలో ఉంచవృత్తి అనంతరం నగరోత్సవంలో అనేకమంది కళకారులు,కార్యవర్గం,ప్రముఖుల మేళతాళాలతో త్యాగరాజ స్వామి కీర ్తనలను ఆలాపిస్తూ నగరోత ్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం కళాకారుల సామూహిక పంచరత్న కీర్తనల గానం,తీర్థప్రసాద వితరణతో ఉదయం కార్యక్రమాలు ముగిసాయి.సాయంత్రం ఉత్సవాల ముగింపుగా నాట్యాచార్యులు బి.సురేష్ బాబు,వారి శిష్యబృందం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజస్వామి విరచిత నౌకా చరిత్రము నృత్య రూపకం కనుల పండువగా జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్ మాట్లాడుతూ 177వ ఆరాధనా మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న సలహాదారు నేతి విశ్వేశ్వరరావు,ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు.

## జగన్‌ను ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధం

గుంటూరు, జనవరి 31,ప్రభాతవార్త : రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌ను ఈవిఎం బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు.స్థానిక అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల



సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు.జగన్ "సిద్ధం"అని ఇప్పుడు చెబుతున్నాడు కానీ,ఆయన్ను గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలే ఏనాడో సిద్ధమయ్యారని,తానేదో యుద్దానికి సిద్ధమతున్నట్లు జగన్ ఇప్పుడు ఫోజులు పెడుతున్నాడు కానీ ప్రజలు ఏనాడో ఆయనపై యుద్ధం ప్రకటించారని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో పారిపోవడానికి జగన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నాడన్నారు.అందుకే సిద్ధం అని జగన్‌రెడ్డి ముందే ఎంచుకున్నారని పేర్కొన్నారు.ఒక్క అవకాశం అంటూ,అధికారంలోనికి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేశారన్నారు.

## రా...కదలిరా...విజయం జిల్లాలో క్లీన్ స్వీప్‌కు నాంది

గుంటూరు, జనవరి 31,ప్రభాతవార్త : గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో టిడిపి,జనసేన కూటమి సంపూర్ణ విజయానికి రా...కదలిరా.. కార్యక్రమం విజయవంతం నాంది పలికిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక



కొరిటెపాడులోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.స్వచ్ఛందంగా గుంటూరు పార్లమెంట్‌తోపాటు జిల్లా నుంచి టిడిపి,జనసేన కార్యకర్తలు భారీగా హాజరై సభను విజయవంతం చేయడం కూటమి సాధించబోయే విజయానికి సంకేతం అన్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఆర్టీసీ బస్సులను పంపిస్తూ వాలంటీర్లు,డ్వాక్రా మహిళలను బలవంతంగా తరలిస్తూ వైసీపీ సభలను నిర్వహిసు ్తంటే ప్రజలే స్వచ్ఛందంగా తరలివస్తూ తెలుగుదేశం అధినేత సభలను విజయవంతం చేయడం టిడిపి,జనసేన కూటమి పట్ల పెల్లుబీకుతున్న అభిమానానికి నిదర్శనమన్నారు

## లక్ష్య సాధనకు ప్రణాళిక అవసరం

### --ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 31,ప్రభాతవార్త : విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక అవసరమని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సూచించారు.వర్సిటీలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో బుధవారం గ్రూప్ 2 అవగాహన సదస్సు వికాస భవన్‌లో జరిగింది.ప్రస్తుతం వివిధ రకాల పోటీ పరీక్షలకు నోటిఫికేన్లు వచ్చాయని వాటిని ప్రణాళికాబద్ధంగా సిద్ధమైతే విజయాలు సాధ్యమవుతాయన్నారు.లక్ష్యాలు పొందేందకు ప్రతి



ఒక్కరూ వారు ఎంచుకున్న సబ్జెక్టులపై కనీస అవగాహన పెంచుకోవాలన్నారు.గౌరవాతిథిగా పాల్గొన ్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ మాట్లాడుతూ వర్ ్సటీలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన గ్రూప్ 2 మెటీరియల్ 500మందికి ఉచితంగా అందజేశారు.ఈ సదస్సులో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత,పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు అంజిరెడ్డి,తక్షశిల ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు దురా ్గప్రసాద్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్,రాష్ట్ర కమిటి సభ్యురాలు నమిత,యూనివర్సిటీ ప్రెసిడెంట్ సంతోష్,సెక్రటరీ ఆదిశేషు,భార్గవి,అజయ్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు 'తూర్పు'ను గంజాయి కేంద్రంగా మారుస్తున్న ముస్తఫా

**- 'తూర్పు' తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్**

గుంటూరు, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యేముస్తఫా గంజాయికేంద్రంగా మారుస్తున్నారని టిడిపి ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ పేర్కొన్నారు..ఆయన అక్రమాలకు హద్దులేకుండా పోతోందని దుయ్యబట్టారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిటీ టిడిపి కార్పొరేటర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే ముస్తఫా గానీ ఆయన వారసులు కానీ తమ పార్టీ అధినేత చంద్రబాబును విమర్శించేస్థాయి లేదన్నారు. చంద్రబాబు నాయుడు చేపట్టిన 'రా కదలిరా' కార్యక్రమానికి



రాష్ట్రవ్యాప్తంగా ప్రజల జేజేలు పలుకుతున్నారని అన్నారు. జగన్ చేతిలో మోసిపోయిన ప్రజలంతా జగన్‌ను ఓడించటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నిత్యం వైనాట్175 అని చెప్పుకునే జగన్ ఇపుడు ఆ మాటను ధైర్యంగాచెప్పలేకపోతున్నారని నసీర్ వ్యాఖ్యానించారు.. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టిన సైకో జగన్ ఏ ఒక్క కేసును కూడ నిరూపించలేకపోయారని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు కు వస్తున్న ప్రజా మద్దతును చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందన్నారు. చంద్రబాబుపై అవాచుకులు., చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరిస్తున్నామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన పార్టీల తరపున సామన్యులేస్టార్ క్యాంపెయిన్లుగా పనిచేయబోతున్నారని, ప్రజా మద్దతు కూడగట్టుకుని సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపబోతున్నాని చెప్పారు. సమవేశంలో కార్పొరేటర్లు పోతురాజు సమత, ముప్పవరపు భారతి, యల్లావుల అశోక్, బిసి నాయకులు శ్రీనివాస్, పఠాన్ జమీర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల పంచాయతీలో అవకతవకలు!

పెదకాకాని,జనవరి31,ప్రభాతవార్త: మండల పరిదిలోని వెనిగండ్ల గ్రామపంచాయితీలో పాలనలో సర్పంచ్ శ్రావణి తీవ్రమైన ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని,సాధరణ నిధులు,14,15,ఫైనాన్స్‌కమీషన్ నిధులతో ఆపరేట్ చేసేందుకు అనుమంతించడం జరిగిందని జిల్లాపంచాయితీఅధికారి భావించారు.వెనింగండ్ల సర్పంచ్ శ్రావణి కి షోకాజ్‌నోటీసు ఇవ్వడం జరిగింది.ఈనోటీసు అందిన తేది నుండి 15రోజులలో సమాధానంరాకపోతే,అమె ప్రతిపాదిత చర్యకు వ్యతిరేకంగా చూపడానికి ఎటువంటి కారణం లేదని భావించి తదుపరి చర్య తీసుకోబడుతుందని తెలిపారు.

## లక్షా 33వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, జనవరి 31, ప్రభాత వార్త : గుంటూరు మిర్చి యార్డుకు 1,32, 165 బస్తాల మిర్చి బుధవారం అమ్మ కానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 1,28, 340 బస్తాల మిర్చి అమ్మ కాలు జరిగాయి. ఇంకా 76,406 బస్తాల మిర్చి నిల్వ ఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8, 500నుంచి 20,200వరకు, ఐదవ నంబర్ రకం రూ.11, 000నుంచి 18,800 వరకు, 273 నంబర్ రకం రూ.13, 500 నుంచి రూ.15,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 20,000 వరకు ధర పలికింది.

**శ్రీ సహస్ర లింగేశ్వర స్వామివారి దేవస్థానము**
పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా. ఫోన్: 08643-247099

స్థలము : పొన్నూరు | ఇ- టెండరు కమ్ సీల్డు టెండరు ప్రకటన | తేది : 31.01.2024

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణములో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవస్థాన వినియోగార్థం 2024-25 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన ఐటమ్‌ల సప్లైకి గాను ప్రభుత్వ రంగ సంస్థలు, హెూల్‌సేల్ వర్తకులు, సూపర్ బజారుల వారల నుండి ఇ- టెండరు లేదా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 'ఇ' టెండరు దాఖలు చేయువారు ది. 01.02.2024 నుండి http://tender.eprocurement.gov.in ద్వారా వివరములు తెలుసుకొనవచ్చును. టెండర్లు దాఖలు చేయవచ్చును. సీల్డు టెండర్లు దాఖలు చేయు వారు దేవాలయ కార్యాలయము నందు టెండరు షెడ్యూలు ది.14.02.2024 సాయంత్రం గం.5.00ల లోపు కొనుగోలు చేసి పూర్తి చేసిన టెండర్లు ది.15.02.2024 సాయంత్రం గం.05.00ల లోపు దేవస్థాన కార్యాలయము నందు గల టెండరు బాక్సు నందు దాఖలు చేయవలెను. ది.16.02.2024 ఉదయం గం. 11.00లకు టెండర్లు తెరువబడును. 1.షెడ్యూలు దాఖల సరుకులు సప్లై చేయుటకు టెండరు షెడ్యూలు రేటు రూ.1000/-లు. డిపాజిట్టు రూ.1,00,000/-లు, 2. పూలదండలు సప్లై చేయుటకు, 3. ఎలక్ట్రికల్ సామానులు సప్లై చేయుటకు, 4.నూతన వస్త్రములు సప్లై చేయుటకు. 5.పుస్తకములు వగైరాలు ప్రింట్ చేయుట టెండర్లకు టెండరు షెడ్యూలు రేటు రూ.200/-లు డిపాజిట్టు రూ.1,000/-లు చొప్పున చెల్లించవలెను. టెండరు షరతులు ఇతర వివరముల కొరకు పై దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

**తుల్లిమిల్లి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి.**

**పొన్నూరు పురపాలక సంఘం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

ఆర్.సి.నెం.443/2023/ఇ1 తేది: 30-01-2024

పొన్నూరు పురపాలకసంఘ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వము నిధుల రూ.20.00 లక్షల అంచనాలతో 3 పనులు నిర్వహించుటకు గాను అర్హత గల సివిల్ కాంట్రాక్టర్ల నుండి పనులు చేయుటకు ఇ- ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు దాఖలుకు ఆహ్వానించడమైనది.

1.బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది. 30.01.2024 సమయము సా॥ 9.00ల నుండి.
2.బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడింగ్‌నకు చివరి సమయం 03-02-2024 సమయము సా॥4.00ల వరకు. మరియు
3.టెండర్లు ఓపెనింగ్ తేది. 03.02.2024, సమయం సా॥4.30లకు.

మిగతా వివరములకు www.tender.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

**కమీషనరు, పొన్నూరు పురపాలకసంఘం.**

## తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షం

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ప్రతిక్షణం, ప్రతి అడుగులో ప్రజల పక్షాన్నే ఉంటుందని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రారంభంనుంచి అదేస్ఫూర్తితో కొనసాగుతున్న పార్టీ భాధ్యతను వైకాపా పాలన మరింత రెట్టింపు చేసిందని అన్నారు. మోసపూరిత, విధ్వంసక శక్తులకు అధికారం అందితే ఏలా ఉంటుందో వైకాపా చూపిస్తున్న ఉదాహరణలే అందుకు కారణం అని ప్రత్తిపాటి తెలిపారు. ఈ క్రమంలోనే వైకాపా అరాచక పాలనపై



పోరాడుతూ టిడిపికి సంబందించిన సమాచారాన్ని, రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరువచేసేందుకు మన టిడిపి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మన టిడిపి యాప్‌ను సమర్ధవంతంగా వినియోగిస్తూ లక్షకు పైగా పాయింట్లు సాధించిన పార్టీ కార్యాకర్తలకు అధీష్టానం పంపించిన సైకిల్ సింబల్ మెమెంటో లను బుధవారం తన నివాసంలో పంపిణీచేసి అభినందించారు. ఈ జ్ఞాపికలను పార్టీ నాయకులు తన్నీరు పుల్లారావు, కువైట్ కరిముల్లా, పిల్లి మోహన్‌లకు లభించాయి. టిడిపినాయకులు, శ్రేణులకు మధ్య అనుసంధాన వారధిగా మన టిడిపి యాప్ పనిచేస్తుందని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు. టిడిపి కార్యకర్తలకు చంద్రబాబుకు మరింత దగ్గర చేసేందుకే మన టిడిపి యాప్‌ను అందుబాటులోకి తెచ్చారని, పార్టీ నాయకత్వానికి, కార్యకర్తల మధ్య వేగంగా సమాచార మార్పిడికి ఈ డిజిటల్ వేదిక పనిచేస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. వైకాపా ప్రభుత్వంపై పోరుకు డిజిటల్ అస్త్రంగా మన టిడిపి యాప్ ఉపకరిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.

## వైకాపా ప్రజావ్యతిరేక విధానాలతోనే టిడిపిలోకి వలసలు

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికార వైకాపా, ప్రజావ్యతిరేక విధానాలు, ఒంటెద్దుపోకడలతో విసుగుచెందే టిడిపి లోకి భారీస్థాయిలో వలసలు పోటేత్తుతున్నాయని, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టిడిపి, జనసేన గేట్లు పూర్తిగా తెలిస్తే వైకాపా మొత్తం రోజుల వ్యవధిలో ఖాళీ కావడం ఖాయమని అన్నారు. వైసిపి జెండా జగన్ బొమ్మ పెట్టుకొని ప్రజలముందుకు వెళ్లడానికి ఎవరికి కనీసం మోహం చెల్లడంలేదని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. బుధవారం తన నివాసంలో 37వ వార్డుకు చెందిన మహిళలు, యువకులు వైకాపానుంచి టిడిపిలో చేరారు. వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి మోసపూరిత విధానాలకు విసుగుచెంది టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఐప్యాక్‌తో వైకాపా చేయించుకుంటున్న సొంత సర్వేలోనూ వరుసగా జగన్‌కు ప్రతికూల ఫలితాలే వస్తున్నాయని అన్నారు. ప్రతి సర్వేలో వైకాపా ఓటమి తప్పదని తేలుతున్న తరుణంలో మునిగిపోయే నావలామారిన ఆ పార్టీలో ఎవరుమాత్రం కొనసాగాలని కోరుకుంటారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. కాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటికి ప్రాధాన్యంఇస్తామని ప్రత్తిపాటి తెలిపారు.

## రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్ష

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై ఎన్నికల ప్రత్యేకఅధికారి జి వసంతబాబు సమీక్ష



నిర్వహించారు. ఈ సమీక్షలు ఓటర్లజాబితా ధరఖాస్తులు, అభ్యంతరాలు, చేర్పులు, తొలగింపుల గురించి చర్చించారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట, నాదెండ్ల తహసిల్దార్‌లు జి సుజాత, నాంపల్లి నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ చుక్కల గోవిందరావు, వివిధ పార్టీల నాయకులు మురకొండ మల్లిఖార్జునరావు, రావు సుబ్రహ్మణ్యం, ఎన్ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షేక్ సుభాని, యం కోటి, పి కోటేశ్వరరావు, పి బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సత్కారం



చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: పట్టణంలోని డిఆర్ఎన్ కళాశాలలో 43సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బుధవారం పదవి విరమణ చేసిన బొమ్మినేని లక్ష్మినారాయణకు అభినందన సభ నిర్వహించారు. సభకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత అధ్యక్షత వహించి మాట్లాడుతూ లక్ష్మినారాయణ అంకితభావం, సమయపాలనకలిగి కళాశాలలో పనిచేసి కళాశాల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. అదేవిధంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, ఎఒ చుండి వెంకన్నరావు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని లక్ష్మినారాయణ దంపతులను సత్కరించారు.

## ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా తలారి ధ్యాని, ప్రధాన కార్యదర్శిగా



మేకపోతుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా యం సాయినాయక్, బొంతా అశోక్, సహాయ కార్యదర్శులుగా జాన్ వెస్లీ, నాగపృధ్వి కౌశల్, కోశాధికారిగా ఫణికుమార్, కార్యవర్గ సభ్యులుగా జగదీష్, రత్నాకర్, రాకేష్, హేమంత్‌లతో పాటు మరో 18మందిని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నాసర్‌జి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు, పేలూరి రామరావు, గాత్రం భగత్‌సింగ్, షేక్ ఖాదర్‌వలి, నాయుడు శివకుమార్, బొంతా భగత్‌సింగ్‌లు అభినందనలు తెలియచేశారు.

## తెదేపాకు చెందిన 10 కుటుంబాలు వైకాపాలో చేరిక



విజయపురిసౌత్, జనవరి 31 ప్రభాతవార్త: మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన 10 తెదేపా కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైకాపాలోకి చేరారు. వైకాపా విధి విధానాలు నచ్చి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పిన్నెల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలంటీర్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

విజయపురిసౌత్, జనవరి 31 ప్రభాతవార్త: మాచర్ల మండలం పసువేముల గ్రామ వలంటీర్ పండ్ల శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వలంటీర్ సేవలను గుర్తు చేస్తూ పండ్ల శ్రీనివాస్



కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం పభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శం : కలెక్టర్, ఎమ్మెల్యే



నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త : ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శం అని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డిలు అన్నారు. బుధవారం ఎస్టీయు నూతన భవనం నిర్మాణం కొరకు స్థల కేటాయింపుకు సంబంధించి భూమిపూజ కార్యక్రమం నిర్వహిచారు. కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిలు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయుల కొరకు రూ.60లక్షల విలువ చేసే ప్రభుత్వ భూమి కేటాయింపు సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలో ఏర్పాడిన నూతన జిల్లాలో పలుమార్లు ఉపాధ్యాయులు కోరిన మేరకు సానుకూలంగా కలెక్టర్‌గా స్పందించారని పేర్కొన్నారు. భవననిర్మాణంలో తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ ముందు ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆడుదాం-ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీలు

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త : ఆడుదాం-ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీలను బుధవారం సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే



డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. క్రీడాకారులనుద్దేశించి ఈ సందర్భంగా ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. జిల్లాస్థాయి పోటీలకు హాజరయ్యేందుకు వచ్చిన క్రీడాకారులకు శుభకాంక్షలు తెలిపారు. వాలీబాల్, క్రికెట్, కోకో, కబాడీ, షటిల్ బ్యాట్మింటన్ ఆటలను ప్రభుత్వం నిర్వహించటం జరిగిందన్నారు. సచివాలయం, గ్రామస్థాయి, మండల, నియోజకవర్గ స్థాయిలలో విజయం సాధించి జిల్లాస్థాయి వరకు రావటం సంతోషమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించటం జరుగుతుందన్నారు. ఆటలాడేందుకు ఆట పరికరాలు మండల, జిల్లా స్థాయి విజేతాలకు బహుమతులు ప్రభుత్వం పంపటం జరిగిందన్నారు. ఆడుదాం-ఆంధ్రా ద్వారా ఆటలలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రోత్సాహం కల్పించామని తెలిపారు. శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఆటలు కల్గిస్తాయని తెలిపారు. పెద్ద సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వ పిలువు మేరకు క్రీడాకారులు తరలి రావటం పాల్గొనటం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధిగా గంగాధర్

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధిగా కొక్కెర గంగాధర్ ఎంపికయ్యారు. బుధవారం పార్టీకార్యాలయంలో ఆయన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్



చదలవాడ అరవిందబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి విజయం సాధించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి తన వంతు ముందుకు వెళతాననితెలిపారు. పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు, సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేల్పుల సింహాద్రి, కడియం కోటిసుబ్బారావు తదితరులు పాల్గొని గంగధర్‌ను అభినందించారు.

**టిడిపిలో చేరిన మూనమాక గ్రామంలోని కుటుంబాలు :**

మునమాక గ్రామానికి చెందిన 50కుటుంబాల వారు టిడిపిలోకి చేరారు. డాక్టర్ చదలవాడ అరవిందబాబు వారికి పార్టీ కండువాలు కప్పిఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ వైకాపాను గెలిపించి తప్పు చేసామని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారన్నారు. అందుకే వారు టిడిపిలోకి వస్తున్నారని పేర్కొన్నారు. 2024ఎన్నికలలో ఖచ్చితంగా టిడిపిని గెలిపించి తమ సమస్యలు పరిష్కారించుకుంటామని వారి వెంట ఉంటామని పార్టీలో చేరిన వారు చెప్పటం జరిగిందని డాక్టర్ అరవిందబాబు తెలిపారు.

## ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని కలిసిన పలువురు పోలీస్ అధికారులు

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డిని బుధవారం పలువురు పోలీస్ అధికారులు ఆయన కార్యాలయంలో కలిసారు. సిఐగా పదోన్నతి పొంది బిఎస్‌బి సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఈ బాల నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదే విధంగా సైబర్ క్రైమ్ సిఐగా ఎమ్ విజయ్‌చరణ్ బాధ్యతలు



స్వీకరించారు. ఆయన ఎస్‌పిని కలిసారు.అదే విధంగా క్రైమ్ ఎస్పీగా పదవీ విరమణ చేసిన ఎస్‌కె చంద్రశేఖర్‌ను అధికారులు ఘనంగా సత్కారించారు. 1989నుండి పోలీస్‌శాఖలో సేవలందించిన ఆయన కడప, రేణిగుంట, తిరుపతి జిల్లాలో విజయవంతంగా విధులు నిర్వహించారని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. వారి సేవలు ఎప్పటికీ డిపార్టమెంట్ మరవబోదని, ఆయనకు ప్రభుత్వం పోలీస్ సేవ పథకంతో సత్కారించిందని ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి గుర్తు చేసారు.

## అంబేద్కర్, పూలే బహుజన సమితి గోడ పత్రికల అవిష్కరణ

నరసరావుపేట, జనవరి 31 ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పూలే బహుజన సమితి గోడ పత్రికలు అవిష్కరణ కార్యక్రమం బుధవారంపట్టణంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మంద మార్కు నాయకత్వం వహించి మాట్లాడారు. మహనీయుల ఆశయ సాధన కొరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీలు గమనించి ఓటు హక్కును వినియోగించాలని సూచించారు. బహహీన వర్గాల వారిపై జరుగుతున్న దాడులను రాజకీయపార్టీలు ఖండిచటం లేదని విమర్శించారు. మన రాష్ట్రంలో అంబేద్కర్‌వారసులమని చెప్పుకుంటున్న బలహీన వర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరు ఎందుకు మెదపటంలేదన్నారు. ఒక వైపు సాటి కులస్తులు అనేకసమస్యలు ఎదుర్కొని ఇబ్బందులు పడుతుంటే ఆస్తులు సంపాదించుకుని కారుల్లో తిరిగే వారు మోసం చేస్తున్నారని మంద మార్కు విమర్శించారు.

## పట్టణంలో జగనన్న సురక్ష..

నరసరావుపేట టౌన్, జనవరి 31 ప్రభాతవార్త : పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక ఐదవ వార్డులోని క్రిస్టియన్‌పాలెంలో బుధవారంనిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎ జ్రా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడి సూచనల మేరకుఆరోగ్యశిబిరం స్థానికంగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షరెడ్డి వారి మెడికల్ సిబ్బంది కార్యక్రమంలో వైద్య సేవలందించారని పేర్కొన్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించటం జరిగిందని నాయకులు కందులఎజ్రా తెలిపారు. స్థానికులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి, వైద్యులకు వారి సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరామమూర్తికి సన్మానం

మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్తః వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యాన ఇటీవల నూతనంగా



ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన కొత్తమాసు శ్రీరామమూర్తిని దుశ్శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ శ్రీరామమూర్తి సేవా బావం కలిగిన వ్యక్తి అని, ఆయన ఎన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పందిరి నరసింహారావు, కోశాధికారి చుండూరి సత్యనారాయణ, రీజియన్ ఛైర్మన్ మేడం నాగేశ్వరరావు, పొలిశెట్టి పిచ్చయ్య, తిరువీధులు వెంకట నాగేశ్వరరావు, మేడా వెంకటలక్ష్మి, పరిటాల ధనలక్ష్మి, నిడమనూరి లక్ష్మి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో సోమేపల్లి చెరగని ముద్ర : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్దిలోనూ, రాజకీయాలలోనూ మాజీ శాసనసభ్యుడు సోమేపల్లి సాంబయ్య చెరగని ముద్ర వేశారని, స్వచ్ఛమైన, నీతివంతమైన రాజకీయాలకు ఆయన పెట్టిందిపేరని, శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ అన్నారు.సోమేపల్లి సాంబయ్య 24వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని భాస్కర్ సెంటర్‌వద్దనున్న సోమేపల్లి, వైఎస్ఆర్ విగ్రహలకు మర్రి రాజశేఖర్, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తమల్లెల రాజేష్‌నాయుడు పూలమాలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని తాతపూడి గ్రామంలో ఉన్న







సోమేపల్లి విగ్రహనికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ మర్రి రాజశేఖర్, మల్లెల రాజేష్‌నాయుడులు మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజల సేవకోసమేనని నమ్మిన వ్యక్తి సోమేపల్లి అని, చిలకలూరిపేట నియోజకవర్గంలో రైతులకోసం తొలిసారిగా రాష్ట్రంలోనే ఎత్తిపోతల పథకాలకు అంకురార్పణ చేసింది సోమేపల్లేనని తెలిపారు. అనంతరం బ్యాంక్‌కాలనీలో ఉన్న వైసిపి ఎన్నికల కార్యాలయంలోకూడా సోమేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు, రాజేష్‌నాయుడు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, సోమేపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, జడ్‌పిటిసిలు కాట్రగడ్డ మస్తాన్‌రావు, కోడే సుధారాణి, ముక్తావాసు, 3మండలాల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, వైసిపి కౌన్సిలర్లు, పార్టీకి చెందిన వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా పఠాన్ చినసత్తార్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పఠాన్ యూసఫ్‌ఖాన్, ఆరాధ్యుల రామకృష్ణలు సోమేపల్లి, వైఎస్ఆర్ విగ్రహలకు ప్రత్యేకంగా తయారు చేయించిన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సోమేపల్లి విగ్రహనికి పార్టీ నాయకులు బేతంచర్ల రామకోటేశ్వరరావు, కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు నాయుడు వాసు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట ఉన్న సోమేపల్లి, వైఎస్ఆర్ విగ్రహలకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఇమ్రాన్, సుంకర హరిబాబు, సంజీవరెడ్డి, షేక్ ప్రకృద్దిన్, వెంకటేష్ తేవర్,ఎ అంజిరెడ్డి, దార్ల రాజు, నాజ్‌సిరాజ్, ఖాజాబుడే, అల్లం సుబ్బారావు, స్వప్నకుమార్, షేక్ సుభాని, రాజశేఖరరెడ్డి, బాజీ, మిరియాల వెంకట రత్నం, శ్యాంబాబు, శ్రీనివాసరావు, పి రాజు, షేక్ భాషా, తేజ, ఇస్మాయిల్, కోటయ్య, పుల్లగూర నరేంద్ర తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బలహీనవర్గాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : మల్లెల

చిలకలూరిపేట,జనవరి31,ప్రభాతవార్త: పేద,బడుగు,బలహీనవర్గాలకు అండగా ముఖ్యమంత్రి సహయనిది ఉంటందని వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి



సహయనిధినుంచి వచ్చిన చెక్కులను వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు బుధవారం అందచేశారు. యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన పెద్ది రామ్మూర్తికి రూ55వేలు, బింజు అప్పారావుకు రూ38వేలు, ప్రత్తిపాటి నాగేశ్వరరావుకు రూ15వేలు, ఉప్పరపాలెం గ్రామానికి చెందిన దాసరి దీనమ్మకు రూ42వేలు, పట్టణంలోని 25వ వార్డుకు చెందిన జి కళ్యాణికి రూ24వేలు, నాదెండ్ల గ్రామానికి చెందిన యం నారాయణమ్మకు రూ62వేలు చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు మండల వైసిపి అధ్యక్షుడు గంటా శంకర్, నాయకులు రాచమంటి చింతారావు, కె రామకృష్ణ, జి సింగయ్య, యం విజయభాస్కరరెడ్డి, టి రవి, వి రవి, వి దేవస్వామి, డి బొల్లయ్య, వీరాంజి, వెంకటేష్, కృష్ణారావు, అంకమ్మ, వెంకట్రావు, సాంబయ్య, 25వ వార్డు కౌన్సిలర్ తోట నాగలక్ష్మి, సురేష్, ఇర్రి రాఘవ, ఆతుకూరి అమర్, బి శంకర్, ఖాదర్, జిలాని, శివనాగేశ్వరరావు, శివసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లి ఖార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

యడ్లపాడు, జనవరి 31, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని పురాతన శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయ పున:నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గ్రామ అభివృద్ధి భక్త



మండలి సభ్యులు తెలిపారు. సుమారు రెండు వందల సంవత్సరాల కాలం నాటి ఈ దేవాలయ పున:నిర్మాణం కొరకు గ్రామస్థులు పూనుకున్నారని, ఈ దైవ కార్యక్రమాన్ని పూర్తిచేయుటకు ఖర్చుతోకూడిన విషయం కాబట్టి భక్తులు అలయ నిర్మాణంలో భాగస్వాములు అయ్యి తమ సహాయ సహకారాలు అందజేయాలని వారు కోరుతున్నారు. దాతలు పూర్తి వివరాలకు 9160916070,9705120640 సం ప్రదించ వచ్చుననితెలిపారు.

## దుర్గి ఎంపిడిఒ బదిలీ



దుర్గి, జనవరి 31, ప్రభాతవార్త : దుర్గి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిణి సమతావాణి బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న బదిలీలలో భాగంగా ఆమెను ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు. 8 నెలల క్రితం దుర్గి ఎంపిడిఒగా సమతావాణి బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న ఎంపిడిఒను ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎవో శివ ప్రసాద్, అడిగొప్పల సర్పంచ్ నలబోతుల వెంకటేశ్వర్లు(చిన్నబ్బాయి), హుస్సేన్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## 'కులగణనలో అవకతవకలు'



దుర్గి, జనవరి 31, ప్రభాతవార్త : కుల గణనలో అవకతవకలు జరుగుతున్నాయని దళిత బహుజన సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ఆరోపిస్తూ దానిని నివారించాలని కోరుతూ బుధవారం ఎంపిడిఒ సమతావాణికి వినతిపత్రం అందచేశారు. ముటుకూరు ఎస్సీ కాలనీలో కుటుంబ సభ్యుల నుండి పూర్తి వివరాలు తెలుసుకోకుండానే సచివాలయం-1 వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు వారి వేలిముద్రలు తీసుకొని ఆన్‌లైన్‌లో ఇష్టంవచ్చినట్లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సక్రమంగా కుల గణన జరగకపోతే మా కుటుంబానికి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వివిధ పనుల మీద సచివాలయానికి వెళ్ళిన గ్రామస్తులకు అందుబాటులో ఉండటం లేదని, వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చేపట్టిన కుల గణను సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ వినతిపత్రాన్ని అందచేశారు.

# సాధారణ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ దాకా ఓటర్ల నమోదు

బాపట్ల,జనవరి31, ప్రభాతవార్త: సాధారణ ఎన్నికల్లో నామినేషన్‌ల స్వీకరణ వరకు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్దానిక కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాష మాట్లాడుతూ హోమ్ ఓటింగ్ వంటి నూతన



విదానం అమలులోకి రానుందన్నారు.80 సంవత్సరాలు దాటిన వృద్దులు,దివ్యాంగులు ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే అటువంటి వారికి నూతన విదానం ద్వార ఇంటి వద్దనే తమ ఓటు హాక్కు వినియోగించుకోవచ్చునన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.స్థానికంగా నివాసం ఉండే వారందరికి ఓటు హాక్కు తప్పని సరిగా కల్పించడమే ఎన్నికల కమీషన్ ముఖ్య ఉద్ధేశ్యమన్నారు. డిసెంబర్ 9వ తేది నుంచి ఇప్పటివరకు మొత్తం 39.412 దరఖాస్తులు వచ్చాయన్నారు. నూతన ఓటర్ల దరఖాస్తులతో పాటు చిరునామాల మార్పులు ,చేర్పులు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 5,083 దరఖాస్తులు తిరస్కరించగా 8.818 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎన్నికల కొరకు ఈవిఎం యంత్రాలు పంపిణి,స్ట్రాంగ్‌రూమ్‌ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసి రాష్ట్ర ఎన్నికల అదికారులకు నివేధిక పంపామన్నారు. ఎన్నికల కమీషన్ నుంచి అనుమతులు వస్తే కమీషన్ మార్గదర్శకాల అనుసరించి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకట రమణ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్,వివిద రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలోనే దేశంలోనే ఎపి ప్రథమస్థానం

బాపట్ల,జనవరి31, ప్రభాతవార్త: దేశంలోనే విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ప్రథమ స్థానంలో ఉందని,విప్లవాత్మక మార్పులతో విద్యార్థులు అభివృద్ధి చెందుతున్నారని వైఎస్ఆర్‌సీపి విద్యార్ది విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య తెలిపారు.స్థానిక కోనా చాంబర్‌లోని వైసిపి కార్యాలయంలో బుధవారం జగనన్న కాలేజ్ కెప్టెన్సీ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ 2021 విద్యా సంవత్సరాన్ని నమూనాగా తీసుకుని పరిశీలిస్తే అ ఏడు పాఠశాలల్లో



స్థూల నమోదు నిష్పత్తిలో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమస్థానంలో నిలిచిందన్నారు.ఈ విషయాన్ని స్వయంగా ఎస్‌బీఐ రిసెర్చ్ నివేదిక వెల్లడించిందన్నారు.మంచి చేసిన ప్రభుత్వం,మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం,ప్రతి పేదవాడి భవిష్యత్ గురించి ఆలోచన చేసిన చేస్తున్న ప్రభుత్వం,కులమతాలకు అతీతంగా మా విద్యార్థిలందరికి ఉమ్మడి మేనమామ వైఎస్ జగన్ న్యాయకత్వంలోని మనందరి ప్రభుత్వ మరో 30 సంవత్సరాల పాటు నిరాటకంగా పరిపాలన కొనసాగించాల్సిన చారిత్రక అవసరం ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. వైఎస్ఆర్ విద్యార్ది విబాగం జిల్లా అధ్యక్షులు యల్లావుల సోహిత్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టచతుష్టయం పై ధర్మ యుద్దం ప్రారంబించాలన్నారు. ఈ యుద్దంలో స్టార్ క్యాంపైనర్లుగా క్రియాశీలక పాత్ర పోషించడానికి జగనన్న కాలేజ్ కెప్టెన్స్ సంసిద్దంగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికలలు ఎందుకు ముఖ్యమో చెప్పాల్సిన బాధ్యత విద్యార్దుల పై ఉందన్నారు.ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు,,ఎంపిలను ఎన్నుకోనేందుకు మాత్రమే కాదని,పేదల కుటుంబాల భవిష్యత్ ను నిర్ధేశించెందుకన్నారు. ఈ ఏన్నికల్లో ఓటు వేస్తే వారి భవిష్యత్ మారుతుందని ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి పేద వాడి భవిష్యత్ మారాలన్నా పేదవాడు చదువుతున్న బడులు మరింత మెరుగుపడాలన్నా,ఇంగ్లీషు మీడియం చదువులు కొనసాగాలన్నా పిల్లలచేతుల్లో ట్యాబులు ఉండాలన్నా మరో 10,15 ఏళ్ళ తరువాత ప్రపంచంతో పోటీ పడేలా చదువులు అందాలన్నా జగన్ వస్తేనే జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మైఎస్ఆర్ విద్యార్ధీ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పవన్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి,జిల్లా ఉపాధ్యక్షులు చోప్రరాజశేఖర్,లక్ష్మికాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశోక్,తదితరులు పాల్గొన్నారు.

## 4న వేగేశన ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం


బాపట్ల,జనవరి31, ప్రభాతవార్త: వేగేశన ఫౌండేషన్,రమేష్ హస్పటల్ సంయుక్త అధ్వరనయంలో ఈ నెల 4వ తేదిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహిసునతన్నట్లు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.స్ధానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిభిరం కరపత్రాలను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిభిరం ఈనెల 4వ తేదిన స్ధానిక టౌన్ హాల్‌లో ఉదయం 8 గంటల నుంచి సాయింత్రం 4 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు.వేగేశన పౌండేషన




ద్వారా పలుసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ ఉచిత మెగా వైద్య శిభిరం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.వైద్య శిభిరంలో 7 గురు ప్రముఖ వైద్యనిపుణులు పాల్గొంటారన్నారు.ఈ అవకాశాన్ని బాపట్ల నియోజకవర్గంలోనిప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ వైద్య శిభిరంలో డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిభిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎల్ రామారావు,నరాలు,వెన్నుముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు అరుణ్‌కుమార్,స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు భానుతేజ,ఊపిరితిత్తులు,శ్వాసకోస వైద్య నిపుణులు బాలభాస్కర్,బిసి,షుగర్ మరియు జనరల్ వైద్య నిపుణులు సుభ,గ్యాస్ మరియు లివర్‌సమనయల వైద్య నిపుణులు లోకేష్,వైరస్ వ్యాదులకు సంబందించిన వైద్య నిపుణులు నీరేన్‌లు పాల్గొని ఉచిత వైద్య సేవలు అందిస్తారన్నారు.ఈ శిభిరంలో షుగర్,బిపి,పరిక్షలతో పాటు గుండెమరియు ఊపిరితిత్తులకు సంబందించిన ఈసీజి,,పిఎఫ్‌టి మొదలగు పరిక్షలు ఉచితంగా చేయడంజరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్,రమేష్ హస్పటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం పదిమందికి ఆదర్శవంతం, అనుసరణీయం అయిందన్నారు.



దేశం కోసం మహాత్ముడు పడిన తపన అంతా ఇంతా కాదన్నారు. మహాత్మాగాంధీ తెచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశ యువతపై ఉందన్నారు. తొలుత గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు అవ్వారు వెంకటేశ్వరరావు, తిరువీధుల జయసేన్ గుప్త, బొలిశెట్టి రోశయ్య తదితరులున్నారు.

## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా: ఎపిటిఎఫ్

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఈ నెల ఒకటో తేదీన కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మునిసిపల్, విద్యారంగ సమస్యలపై ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. ఈ ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఎపిటిఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, జి.శివరామకృష్ణ, మేకా శ్రీనివాసరావు, ర్సి ంహారావు, బాలకృష్ణ, నూరుద్దీన్, ఎ.శ్రీనివాసరావు, షేక్ బద్రుద్దీన్, తదితరులున్నారు

## గంజి చిరంజీవి గెలుపుతోనే సామాజిక న్యాయం గెలుస్తుంది

### --గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

### --సామాజిక సాధికారిక బస్సుయాత్ర సక్సెస్

మంగళగిరి, జనవరి 31,ప్రభాతవార్త : వైసీపీ మంగళగిరి అభ్యర్థి గంజి చిరంజీవిని గెలిపిస్తే సామాజిక న్యాయం గెలుస్తుందని గృహనిర్మాణ శాఖమంత్ర జోగి రమేష్ అన్నారు.టిడిపిని కృష్ణానదిలో కలిపేద్దామా మంగళగిరిలో లోకేష్ కుర్చీని మరోసారి మడత పెట్టేద్దామా అంటూ కార్యకర్తలను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.వైసీపీ చేపట్టిన సామాజిక సాధికారిక బసు ్స యాత్ర బుధవారం మంగళగిరి చేరుకుంది,.తొలుత పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం డిగ్రీ కళాశాల వద్ద బహిరంగ సభ ఏర్పాటుచేశారు.సభకు మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ గంజి






చిరంజీవి అధ్యక్షత వహించగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి జోగి రమేష్ మాటా ్లడుతూ మంగళగిరి వైసీపీ కి అడ్డా అన్నారు.జగనన్న నిలబెట్టిన అభ్యర్థి మంగళగిరిలో గెలిచేది అని తెలిపారు.మంగళగిరిలో మరోసారి లోకేష్‌ను ఓడిద్దామా అంటూ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.టిడిపిని కృష్ణానదిలో కలిపేద్దామా అంటూ వైసీపీ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు.సాంఘీక సంక్షేమ శాఖమంత్రి నాగార్జున మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత జగన్మోహనరెడ్డికె దక్కుతుందన్నారు.ఏపిలో సంక్షేమ పథకాల ద్వారా సామాజిక విప్లవానికి జగన్మోహనరెడ్డి తెరతీశారన్నారు. మంగళగిరిలో వైసీపీ అభ్యర్థి గంజి చిరంజీవిని భారి మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు.మంగళగిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఆపి పద్మశాలి సామాజికి వర్గానికి చెందిన చిరంజీవికి టిక్కెట్ కేటాయించడంలో జగన్మోహనరెడ్డి చూపిన చొరవ అభినందించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 4సార్లు టిక్కెట్ ఇస్తే పద్మశాలి సామాజిక వర్గం మంగళగిరిలో కాంగ్రెస్‌పార్టీ తరుపున గెలిచారని మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల అన్నారు.

**-దేశం గరి ్వంచదగ్గ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి : గంజి చిరంజీవి**

దేశం గరి ్వంచదగ్గ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి అనా ్నరు.పేద,బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జగన్మోహనరెడ్డి ప్రత్యేకత అని పేర్కొన్నారు. రెండు లక్షల 42వేల కోట్లు సంక్షేమ పథకాలకు ఖర్చు చేశారని తెలిపారు.పేదల గుడిసెలకు ఇంగ్లీషు మీడియాన్ని తీసుకెళ్ళిన పూలే వంటి వ్యక్తి జగన్ అని అన్నారు.నాడు నేడు పేరిట ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారని తెలిపారు.మహిళకు హోంమంత్రి పదవి ఇచ్చిన ఏకైక నాయకుడు జగన్ అని అన్నారు. పార్టీ పరిశీలకులు నిమ్మకాయల రాజు నారాయణ,ఎంపి నందిగం సురేష్,ఆప్కో మాజీ చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు,నాయకులు శ్యాంబాబు,రూరల్ మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,నాయకులు గుంబా మధు,మల్లవరపు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే సీఎం ధ్యేయం:కిలారి

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: పేద ప్రజలకు పైసా ఖర్చులేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించడమే లక్ష్యం, ధ్యేయయంగా సీఎం జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని నండూరు, చిన ఇటికంపాడు గ్రామాల్లో రూ.25 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. రోశయ్య మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి హయాంలోనే



ఉచిత వైద్య సేవలు ఎక్కువగా వినియోగంలోకి వచ్చాయన్నారు. ప్రతి క్లినిక్‌లోనూ బిఎస్సీ నర్సి ంగ్ అర్హత కలిగిన మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడరన్‌ను నియిమంచి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్లినిక్‌లలో 12రకాల వైద్య సేవలను అందించడంతోపాటు 14రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 65రకాల మందులతో పాటు 67రకాల బేసిక్ మెడికల్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంటుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇక్కడే టీకాలు వేయించుకునేందుకు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోశయ్యతోపాటు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు మతిభ్రమించిన మాటలు: తెదేపా విమర్శ

పొన్నూరు, జనవరి 31,ప్రభాతవార్త: టిడిపి పార్టీ ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నేతృత్వంలో ఈ నెల 29వ తేదీన చేబ్రోలు మండలం, వడ్లమూడిలో రా...కదలిరా... సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసిన వైకాపా నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. మా నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్రకు మార్‌ను విమర్శించేస్థాయి, అర్హత వైకాపా నాయకులకు లేదన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దొంగే దొంగ దొంగ అని అరచినట్లు వ్యవహరిస్తు న్నాడన్నారు. ధూళిపాళ్ళ నరేంద్రకు



మార్ పాదయాత్రలో 700ఎకరాలలో అక్రమ మైనింగ్ చేసి వేలాది కోట్ల రూపాయాలు దోచుకున్న చరిత్ర రోశయ్యదని బయటపడిందన్నారు. సంగం డెయిరీ గురించి రోశయ్యకు ఏం తెలుసని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. రూ.100కోట్ల సంగం డెయిరీ టర్నోవర్‌ని రూ.11వందల కోట్లకు పెంచిన ఘన చరిత్ర ధూళిపాళ్ళదన్నారు.పట్టణంలో రోడ్ల విస్తరణ పేరుతో భవన యజమానులను బెదిరించి, వాళ్ళకు ఆత్మహత్యలే శరణ్యం అనే వరకు తీసుకెళ్ళిన చరిత్ర రోశయ్యదన్నారు. గ్రామాల్లో మట్టితవ్వకాలు జరిపి దోచుకున్నది రోశయ్య కాదా? అని ప్రశ్నించారు. సమావేశంలో చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహమ్మద్‌ఖాన్, మహిళా నాయకురాలు పోలవరపు రత్నకుమారి తదితరులున్నారు.

## కన్నా లక్ష్మీనారాయణపై దాడికి కాపు జెఎసి ఖండన



తెనాలి, జనవరి 31, ప్రభాతవార్త: మాజీ మంత్రి కన్నాలక్ష్మీనారాయణపై పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం కొండెపి గ్రామంలో జరిగిన దాడిన రాష్ట్ర కాపు జెఏసి తీవ్రంగా ఖండించింది. కాపు కుటుంబ పెద్ద అయినటువంటి కన్నాలక్ష్మీనారాయణపై జరిగిన దాడి సహేతుకమైందని కాదని రాష్ట్ర కాపు జెఏసి అధ్యక్షుడు చందు జనార్దన్ విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు ఉండటం మంచిదేకానీ, ప్రత్యక్ష దాడులు సరైన విధానం కాదన్నారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని అన్నారు.. రాష్ట్రంలోకొన్ని ప్రాంతాల్లోవివిధ రంగాల్లో ఉన్న కాపుముఖ్యులపై జరుగుతున్న దాడుల పట్ల కాపు, తెలగ, బలిజ, ఒంటరి , మున్నూరుకాపు కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని జనార్ధన్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా సమాజంలో కాపు కుటుంబసభ్యులను కాపాడుకోవాల్సిన అవసరం , ఐక్యతతో ముందు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## 'సమాజంలో పాత్రికేయుల బాధ్యత కీలకం'

తెనాలి (వేమూరు), జనవరి 31, ప్రభాతవార్త: సమాజంలో పాత్రకేయుల బాధ్యత కీలకమని ఆచార్య నాగార్జున వరిసటీ అంబేద్కర్ చైర్‌పర్సన్ , ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ అన్నారు..



బుధవారంస్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో మీటింగ్ హాలులో ఎపిడబ్ల్యూజెఎఫ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అభినందన సభలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో దారుణాలను, ప్రభుత్వ బాధ్యతను ఎప్పటికపుడు గుర్తుచేస్తూ సమస్యలను ఎలుగెత్తి ప్రజల ముందు బట్టబయలు చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కనపర్తి రత్నాకర్, నూతన అధ్యక్షుడు మేకల సుబ్బారావు, నూతన కమిటీ ఉపాధ్యక్షుడు సభ్యులు, దాసరి వెంకటేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## 'సెబ్' అధికారులు దాడులు



మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్తః పట్టణంలో బుధవారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. కోడెల శివప్రసాద్ కాలనీలో 10 లీటర్ల నాటుసారా కలిగి ఉన్న బనావత్ బుజ్జి అనే మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమెను న్యాయాధికారి వద్ద హాజరుపరుచగా రిమాండ్ విధించినట్లు అధికారులు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ రమణబాబుకు సన్మానం

మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్తః పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సి పల్ కమిషనర్ రమణబాబును ఘనంగా సన్మానించారు. రమణబాబు బదిలీపై వెళ్తుండడంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన రమణ బాబును సన్మానించారు. కాగా నూతన



కమిషనర్‌గా వెంకటదాసు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేసీపీ జీఎం వెంకటరమణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం


మాచర్ల, జనవరి 31 ప్రభాతవార్తః పట్టణంలోని పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎక్స్‌అఫిషియో మెంబర్ గా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కౌన్సిలర్లతో సమావేశమై మాట్లాడారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య



మంత్రిని చేసుకోవడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో బడ్జెట్ నిధులకు సంబంధించి ఏకగ్రీవం తీర్మాణం చేశారు. నూతన కోఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే కాసు

గురజాల, జనవరి 31 ప్రభాతవార్తః రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో బుధవారం 4, 5, 6, 8 వార్డుల్లో వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలను నిర్వహించారు. ముందుగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కమ్యూనిటీ హాల్స్‌తోపాటు సీసీ డ్రెయిన్లు ప్రారంభించారు. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అధికా ప్రాధాన్యతనిస్తోందన్నారు. నవరత్నాల పేరుతో ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణమాఫీ చేస్తామని



అధికారంలోకి వచ్చి రుణమాఫీ చేయకుండా మోసం చేశారన్నారు. గురజాల నగర పంచాయతీ పరిధిలో రూ. 10.22 కోట్లను నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొమ్మినేని నారయణమ్మ బుజ్జి, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, మండల కన్వీనర్ సిద్ధారపు గాంధీ, కౌన్సిలర్లు బండి రవి, సుభాని, చల్లా కాశిబాబు, జక్కా సత్యం, కనకం ఆదినారాయణ దత్తు, పోలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలపై విచారణ జరపాలి

గురజాల, జనవరి 31 ప్రభాతవార్తః తహసీల్దార్ మీసాల దానియేలు అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డికి బీజేపీ నేతలు బుధవారం వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని పోరంబోకు, గ్రామకంఠం, అసైన్డ్ భూములు, కుంట భూములకు నగదు తీసుకొని కొందరికి పట్టాలు ఇస్తున్నారన్నారు. రైతులకు సంబంధించిన పొలం పాసు పుస్తకాల విషయంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్‌పై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.



## పల్నాడు నాగమ్మ దూబచెరువు ప్రారంభం

గురజాల, జనవరి 31 ప్రభాతవార్తః పల్లెలుగా ఉన్న గ్రామాలను పట్టణాలుగా అభివృద్ధి చేసిన ఘనత, పేదలకు సంక్షేమం కేరాఫ్ ఫోటోస్‌గా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బుధవారం సాయంత్రం పల్నాడు నాగమ్మ దూబచెరువు ప్రారంభోత్సవం చేసి బ్రహ్మనాయుడు కూడలిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎన్నో యేళ్ల కలగా మిగిలిన దూబ చెరువును కోట్ల రూపా యలతో అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగ పడేలా వాకింగ్ ట్రాక్, పిల్లలు సాయంత్రం సమయంలో ఆడుకునేం దుకు మైదానం, అన్ని విధాల సౌకర్యాలతో



దూబచెరువును సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. రానున్న అతి తక్కువ కాలంలోనే ప్రతి ఇంటికి తాగునీటిని అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ గురజాల ప్రాంతం ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉండేదని, వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతం ఇంతలా అభివృద్ధి చెందడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మహేష్‌రెడ్డిని మరోమారు గెలిపించి మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అనంతరం పల్నాడు బ్రహ్మనాయుడు, దివంగత నేత వైఎస్ఆర్, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, సీనీయర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ బడేజాని, మన్య ప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఆంధ్రయ్య, వైసీపీ మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలి'

కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త: వేగవంతంగా ఇంటిపన్నులు వసూళ్ళు చేయాలని ఈఓపిఆర్‌డి ప ూ ర్ణ శ ం క ర రా వు అన్నారు.బుధవారం స్ధానిక మండల పరిషత్ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పూర్ణ శంకరరావు మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాల్లో కోటి 38 లలక్షల 5 వేల రూపాయలను ఇంటి



పన్ను వసూళ్ళు చేయాల్సి ఉండగా ఇప్పటికి 35 లక్షలు రూపాయలు మాత్రమే వసూళ్ళు చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి చంద్రమోహన్,,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్నవరం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కొల్లిపర,జనవరి 31 ప్రభాతవార్త: కొల్లిపర మండలం అన్నవరం పీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం గురువారం విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు.మండల కేంద్రం కొల్లిపర సబ్‌స్టేషనులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తూములూరు,హనుమాన్‌పాలెం,బొమ్ము వానిపాలెం,అన్నవరం,అన్నవరం గౌడపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

# ప్రేమికుడితోనే ఎమీజాక్సన్ వివాహం!

సౌత్లో స్టార్‌హీరోయిన్‌గా ఓ వెలుగువెలిగిన బ్రిటన్‌కు చెందిన ఎమీజాక్సన్ తాజాగా ఇంగ్లండ్‌కు చెందిన అపరకుబేరుడు, బిలియనీర్ బిజినెస్ మ్యాగ్నెట్ జార్జి పనాయటౌతో ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు అతనితో కలిసి ఓ బిడ్డకు కూడ జన్మనిచ్చింది.. అయితే పెళ్లిచేసుకోవటానికి ఎంత ప్రయత్నించినా వీలుపడలేదు.. ఆ తర్వాత బ్రేకప్, వంటి కథనాలు వైరల్ అయ్యాయి. ఇదిలా ఉండగా తాజాగా తన ప్రియుడుని పెళ్లిచేసుకోవటానికి ఈ భామ సిద్ధమైందని తెలిసింది. సోమవారం ఎడ్ వెస్ట్‌విక్‌తో తన నిశ్చితార్థం జరిగిందని ప్రకటించి అందరినీ ఆశ్చర్యంలో పడేసింది.. సోషల్‌మీడియాతో ఆమెనిశ్చితార్థానికి సంబంధించిన ఫొటోలువైరల్ అయ్యాయి. ఇంకే ముంది..ఆమె స్నేహితురాళ్లు శ్రుతిహాసన్, కృతిసనోన్, కియారా అద్వానీ, ఆథియాశెట్టి, ఓర్రి మొదలగు వారు ఈ నూతన జంటకు విషెస్ తెలిపారు. అంతేకాదు హెమీజాక్సన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో 'హెల్ అవును' అని క్యాప్షన్ పెట్టింది.. ఎడ్ ఒక మోకాలిపై కూర్చొని ఎమీకి ప్రపోజ్ చేయటంతో తను షాక్‌లో ఉన్నట్టు కన్పించింది..ప్రపోజల్ తర్వాత



ఈ జంట ఆనందంగా ఉననన ఫొటోలను కూడ అమ్మడు షేర్ చేసింది.. స్విట్జర్లాండ్‌లో మంచు పర్వతాల మధ్య ఎమీకి ఆమె ప్రియుడు ఎడ్ ప్రపోజ్ చేశాడు.. కాగా కామెంట్ సెక్షన్‌లోకియారా పలు హార్ట్ ఎమోజీలను పోస్ట్‌చేసింది.. కృతిసనోన్ అయితే । ఓమ్... అభినందనల ప్రేమ' అంటూ పోస్ట్‌పెట్టింది..



# ప్రభాస్ మూవీకి థమన్ సంగీతం

'సలార్' మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పాన్ స్టార్ ప్రభాస్ ఇపుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలోసైన్స్ ఫిక్షన్ డిస్టపియన్ మూవీ 'కల్కి 2898 ఏడీ' చేస్తున్నారు. హాలీవుడ్ రేంజ్‌లో భారీ బడ్జెట్‌తో ఈచిత్రం రూపొందుతోంది.. ఈ ఏడాది మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.. అంతేకాదు ప్రముఖ దర్శకుడు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' అనే మూవీని కూడ ప్రభాస్ చేస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల నిర్మిస్తు న్నారు. సంక్రాంతి పురస్కరించుకుని ఈ సినిమా టైటిల్‌ను రివీల్ చేసిన సంగతి తెలిసిందే.. అందేకాద విడుదలైన ప్రభాస్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది..మారుతి మాట్లాడుతూ, ముందుగా కల్కి రానుందని, ఆతర్వాత ఈచిత్రం గురించి మాట్లాడుకో వాలన్నా రు. ఈమూవీ తర్వాత రాజా సాబ్ గురించి అప్‌డేట్ వస్తాయని తెలిపారు. ఈ ఏడాది చివర్లోనే రాజాసాబ్ విడుదల అవుతుందనే టాక్ విన్పిస్తోంది. . ఈచిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు.



# సామ్.. బ్యాక్ టు వర్క్...

సమంత రూత్ ప్రభు.. 'ఏ మాయ చేశావే' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి..టాప్ హీరోయిన్‌గా కెరీర్‌లో దూసుకుపోతోంది.. తెలుగుతోపాటు దేశ వ్యాప్తంగా పలు భాషల్లో ఈ భామకు అభిమానులున్నారు. ఫ్యామిలీ మాన్ వెబ్ సిరీస్‌తో హిందీలో కూడ అభిమానులను సొంతంచేసుకుంది.. అంతేకాదు నిత్యం వరుస ప్రాజక్టులతో బిజీగా ఉండే ఈ భామ ఇటీవల తన ఆరోగ్య సమస్యల కారణంగా చాలా గ్యాప్ తీసుకుంది. తాజాగా తన అభిమానులకు గుడ్ న్యూస్‌చెప్పింది.. త్వరలో బాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు రెడీ అవుతోందఇ.. సిటాడెట్ వెబ్‌సిరీస్ డబ్బింగ్ పనులను స్టార్ చేసింది.. స్టూడియోలో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ చెబుతున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది.. అంతేకాదు హిందీ సిరీస్ రషెస్ చూశానని చాలా బాగా వచ్చింది..అంటూ ఓ పోస్ట్ పెట్టింది.. వరుణ్ ధావన్, దర్శకులు రాజ్ డీకేలతో కలిసి దిగదిన ఫొటోలను కూడ షేర్ చేసింది..ఈ ఫొటోలు ఇపుడు వైరల్‌అవుతున్నాయి.. సమంత రీ ఎంట్రీతో ఫ్యాన్స్ ఖుషీ అవుతునానరు. సిరీస్ కోసంఈగర్లీ వెయిటింగ్ ..అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ సిరీస్‌కోసం సమంత ప్రత్యేకంగా సిద్ధమైంది.. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడ తీసుకుంది.. వరుణ్, సామ్ కలిసిచేసే యాక్షన్ సన్నివేశాలు అలరిస్తాయని అంటున్నారు. 1990 నేపథ్యలో ఈసిరీస్ ఉంటుందని, ఎలాంటి డూప్ లేకుండా సమంత తనే యాక్షన్ సీక్వెన్స్‌న పూర్తిచేసినట్టు తెలిసింది. విశేషం ఏంటంటే..హాలీవుడ్‌లో ప్రియాంక చోప్రా లీడ్‌రోల్‌లో చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఆధారంగా ఈ ఇండియన్ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులుకూడ పూర్తయ్యాయి. ఈ వెబ్‌సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఓటిటి ప్రేక్షకులకు చేరువకానుంది.



# ఆ ధీమా తోనే..ముందుకు..

అందాల భామ శ్రీలీల.. వరుససినిమాలను చేసుకుంటూ కెరీర్‌ను కొనసాగిస్తోంది.. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వాటిపై అంతగా బెంగ పెట్టుకున్నట్టు అస్సలు కన్పించటం లేదు.. తన పని తనుచేసుకూంటూ వెళ్తోంది.. ప్రతిభకు ప్రతి సినిమాతో మార్కులు పడుతూనే ఉన్నాయి. డ్యాన్సులు, నటన పరంగా మంచి నటిగా పేరుతెచ్చుకుందనే చెప్పాలి.. అదే ధీమాతో తాను ముందుకు వెళ్తున్నట్టు కూడ చెప్పింది. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఎక్కడా తగ్గేదేలే. అన్నట్టు వరుస ఫొటోషూట్లలో అభిమానులను అలరిస్తోందీభామ... తాజాగా బ్లాక్ లెదర్ కోట్‌లో శ్రీలీల ఇచ్చిన ఫొజులు అంతర్జాలంలో సెగలు పుట్టిస్తున్నాయి.



# జక్కన్న ప్రాజెక్టు కోసం...

'గుంటూరు కారం' సక్సెస్ సెలబ్రేషన్స్ జరుపుకుని ఫ్యామిలీతో కలిసి సూపర్‌స్టార్ మహేష్‌బాబు విదేశాలకు వెళ్లినసంగతి తెలిసిందే.. అయితే తదుపరి చిత్రం రాజమౌళితోచేయబోయే సినిమాలో తన క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారాయన..ఈచిత్రం ఆయన వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్‌గా ఉండబోతున్నారు.. దీనికోసం ఫారిన్‌ట్రిప్ పెట్టుకున్నారని తెలిసింది.. త్వరలో ఫారిన్ నుంచి మహేష్ ఇండియాకు తిరిగి రాగానే ఒప్పుకున్న మూడుయాడ్స్‌కి సంబంధించిన కమర్షియల్ యాడ్ షూట్‌ను పూర్తిచేయనున్నారని సమాచారం.. ఈ యాడ్ షూటింగ్‌కంప్లీట్ అయిన వెంటనే పూర్తిగా జక్కన్న సినిమాపె ఫోకస్ పెట్టనున్నారు సూపర్‌స్టార్ కాగావ ఋందుగానే తన క్యారెక్టర్‌కు సంబంధించి అవగాహన పెంచుకోవటం, రిహార్సల్స్ కూడ స్టార్ట్‌చేయనున్నారట. ఈసినిమాలో హాలీవుడ్ యాక్టర్‌ను మహేష్‌కు జోడీగా తీసుకోనున్నారని తెలిసింది.. అలాగే దీపికా పడుకొనేని ఓకీలకపాత్ర కోసం సంప్రదింపులు జరుగుతున్నాయని సమాచారం.. అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ కథ నడస్తున్న నేపథ్యంలో హాలీవుడ్‌కు చెందిన చాలా మంది యాక్టర్స్ ఈ చిత్రంలో నటించనున్నారు. త్వరలోరాజమౌళి ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ ఇవ్వనున్నారని తెలిసింది.



vaartha.com



# బాలయ్య భామ కన్ఫర్మ్

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కిస్తున్న సాలిడ్ ప్రాజెక్టు అందరికీ తెలిసిందే.. బాలయ్యకెరీర్‌లో 109వ చిత్రంగా ఈ భారీ యాక్షన్ ప్రాజెక్టును ప్లాన్‌చేస్తున్నారు. ఈసినిమా కోసం ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు.. ఈచిత్రంలో బాలీవుడ్ భామ, 'వాల్తేరు వీరయ్య'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి ఫేమ్ అందుకున్న బ్యూటీ ఊర్వశి రౌటేలా కూడ కకన్పించనున్నట్టు టాక్ వచ్చింది. ఇపుడు అది కన్ఫర్మ్ అయ్యింది.. ఊర్వశి ఈ విషయాన్ని తాజాగా కన్ఫర్మ్‌చేసింది.. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ ..ఈచిత్రంలో ఆమె పోలీసు ఆఫీసర్‌గా కన్పించనున్నట్టు చెప్పుకొచ్చింది. తన రోల్ కూడ రివీల్ చేసింది. సో ఈ క్రేజీ ప్రాజెక్టులో ఆమెకు మంచి పాత్రే దక్కిందని అంటున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.

# పిసి ఎమోషన్స్...

గ్లోబల్ స్టార్ భామ ప్రియాంక చోప్రా, ఆమె భర్త నిక్ జోనాస్ అతని సోదరులు ఇటీవల ఇండియాలో తమ తొలి సంగీత కచేరి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.. ముంబై సంగీత కచేరీకి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.. నిక్ ప్రత్యక్ష ప్రదర్శనలో ఆడియెన్స్ 'జిజు' అని పెద్దపెట్టున నినాదాలు చేస్న్ను వీడియోపై గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇపుడు స్పందించారు.'ముంబయి'కి కృతజ్ఞతలు అంటూ చెప్పుకొచ్చారు. ఎమోషనల్ వీడియో అభిమానుల్లో వైరల్‌గా మారింది.. 'నా హృదయం .ధన్యవాదములు ముంబై.' అంటూ ఆమె హార్ట్ కన్నీటి ఎమోజీలతో షేర్ చేసింది. నిక్ జోనాస్, ఆయన సోదరులు జో , కెవిన్‌లతోకలిసి జనవరి 27న ముంబై లో జరిగిన లోల్లపలూజా కచేరీలో వారి హిట్ పాటల మెడ్లీని ప్రదర్శించారు. ఈ సమయంలో పేక్షకులు వారిని ఉత్సాహపరిచారు. నిక్‌ని జిజు. .అంటూ ఆప్యాయగా పిలవటం అందరి కంటా పడింది.. నిజానికి ఈ స్పందన చూసిన పీసి ఉద్వేగం ఏమాత్ర దాగలేదు. నిక్ దానిపై సరదాగా స్పందించిన తర్వాత పీసీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోను రీపోస్ట్ చేసి థాంక్స్ చెప్పింది. పీసీ కెరీర్ విషయానికొస్తే తన హాలీవుడ్ ప్రాజెక్టులతోబిజీగా ఉంది.. అమెరికన్ వెబ్ సిరీస్ సిటాడెల్‌లో తన యాక్షన్ ప్యాక్డ్ పెర్ఫామెన్స్‌తో అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి అమెరికన్ చిత్రం లవ్ ఎగైన్..లో కన్పించింది. ఇపుడామె 'హెడ్స్ ఆఫ్ స్టేట్' షూటింగ్‌లో బిజీగా ఉంది.







# 'ధీర' ప్రీరిలీజ్ ఈవెంట్

లక్ష్ చదలవాడ తాజాగా ధీర అనే సినిమాతో రాబోతున్నారు. ఈమూవీని చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర బ్యానర్‌పై పద్మాతి చదలవాడ నిర్మించారు.. విక్రాంత్‌శ్రీనివాస్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాతదిల్‌రాజు, నిర్మాతల చదలవాడ శ్రీనివాసరావు, లక్ష్ చదలవాడ, గోపీచంద్‌మలినేని, త్రినాధ రావు నక్కిన, వైవిఎస్ చౌదరి,తుమ్మల ప్రసన్నకుమార్, బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్, విజయరామరాజు, అజయ్‌కుమార్, అనిల్, విక్రాంత్ శ్రీనివాస్, నాగు గౌర మాట్లాడారు.




# నాచురల్ స్టార్ దర్శకుల జాబితా పెద్దదే!

నాచురల్ స్టార్ నాని ఇపుడు గ్రేట్ స్టార్ ఎస్టాబ్లిష్ అయ్యే పనిలో ఉన్నారు. వరుసగా సక్సెస్‌లు అందుకుంటూ కెరీర్‌లోదూసుకుపోతున్నారు.. ఏటా రెండేసిసినిమాలు చేస్తూ బిజీగా మారారు.గత ఏడాది ఆయనచేసిన దసరా, హాయ్‌నాన్న సినిమాలు సూపర్‌డూపర్ హిట్ అయ్యాఇ.. ఈ ఏడాది వివేక్ ఆత్రేయ డైరెక్షన్‌లో చేస్తున్న 'సరిపోదా శనివారం' ఆగస్టులో రిలీజ్ కావటానికి రెడీ అవుతోంది. ఇక తదుపరి ప్రాజెక్టులపై నాని ఇంకా పూర్తిక్లారిటీ ఇవ్వలేదు.. అయితే చాలా మంది దర్శకుల పేర్లు లైన్‌లోఉన్నాయని తెలిసింది.. వారిలో ముఖ్యంగా సుజీత్ నానితో తదుపరి చిత్రం చేయటానికి టాప్‌రేసులో ముందున్నారని తెలిసింది.. కాగా ఓజీ మూవీ విడుదల కాగానే నానితో మాఫియా బ్యాక్‌డ్రాప్ స్టోరీ నేపథ్యంలో ఈసినిమా చేయటానికి సుజీత్ రెడీగాఉన్నారని, నిర్మాత కూడ ఫైనల్ అయ్యారని తెలిసింది.. అంతేకాకుండా త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ తన తదుపరి చిత్రం నానితో చేయాలని అనుకుంటున్నారనే టాక్ విన్పి స్తోంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండాలని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ కూడ నాని కోసం ఒక స్టోరీని సిద్ధం చేశారని తెలిసింది.. నాని డేట్స్ కనుక ఇస్తే సెట్స్‌లోకి వెళ్లానికి వెయిటింగ్‌లో ఉన్నట్టు సమాచారం.. అంతేకాకుండా తమిళ డైరెక్షన్ సిబి చక్రవర్తి కూడ ఇప్పటికే నాచురల్‌స్టార్‌కి ఒక కథను చెప్పి లాక్ చేయించుకున్నారని తెలిసింది. ఆపై 'దసరా' లాంటి బిగ్గెస్ట్ హిట్‌ను నానికి అందించిన శ్రీకాంద్ ఓదెల ఆసక్తికర స్టోరీలైన్‌ను మళ్లీ నానికి చెప్పి ఓకే చేయించుకున్నారని సమాచారం.. 'బలగం' దర్శకుడు, కమెడిన్ వేణు నానితో సినిమా కోసంవెయిట్ చేస్తున్నారని తెలిసింది.. దీనికి ప్రొడ్యూసర్‌గా దిల్ రాజు ఉన్నారని డేట్స్ అందుబాటులోకిరాగానే సెట్స్‌పైకి వెళ్తారని తెలిసింది. కాగా శైలేస్ కొలను దర్శకత్వంలో హిట్3 కూడ నాని చేయాల్సి ఉంది.. ఇదిరావటానికి కనీసం రెండేళ్ల పట్టొచ్చని అంటున్నారు.




# 'ధమ్ బిర్యానీ లాంటి సినిమా'

యష్ పూరి హీరోగా నటించిన తాజా చిత్రం హ్యాపీ ఎండింగ్.. అపూర్వరావ్ హీరోయిన్.. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్ కుమార్,సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. ఈసినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుందఇ.. తాజాగా మీడియా సమావేశాన్ని యష్‌పూరి నిర్వహించారు. ఈచిత్రం అంతా ఫన్,ఎంటర్‌టైనింగ్‌గా సాగుతుందన్నారు. ఇది థమ్ బిర్యానీ లాంటి మూవీ అన్నారు. ఈ చిత్రం తప్పకుండా హిట్ అవుతుందని ట్రైలర్ రిలీజ్ రోజునే చెప్పానని అదే నమ్మకంతో టీం అంతా ఉందన్నారు.



# 'ది గోట్ లైఫ్' బిగినింగ్ లుక్ పోస్టర్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న చిత్రం ది గోడ్ లైఫ్ (ఆడు జీవితం) . హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలా పాల్ , కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ కీలకపాత్రల్లో నటిస్తునాననరు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమా ను దర్శకుడు బ్లెస్సీ రూపొం దించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మాలయాళ చిత్ర పరిశ్రమలో భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఏప్రిల్ 10న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లోవిడుదల కానుంది. తాజాగా ఈచిత్రం నుంచి ది బిగినింగ్ పోస్టర్‌ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సోషల్‌మీడియాలోవిడుదల చేసి టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.



# రాహుల్ జోడోయాత్ర వాహనంపై రాళ్లు



## వెనుక అద్దం పగిలినా అదే వాహనంపై రాహుల్ యాత్ర

**పాట్నా, జనవరి 31:** భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌ప్రయాణిస్తున్న కారు విండ్‌షీల్డ్ పగిలిపోవడంతో యాత్రకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయి. కటిహార్‌లోని డిఎస్ కళాశాల సమీపంలో ఉత్సాహం ఎక్కువయిన కార్యకర్తలు వాహనం చుట్టూచేరి నినాదాలు చేయడంతోను, కారు అద్దాలను గుద్దుతూ నాయకుడు కావాలన్న నినాదాలు పెరిగిపోవడంతో కారు విండ్‌షీల్డ్ పగిలింది. అయినా కూడా రాహుల్‌గాంధీ అదే వాహనం టాప్‌పై కూర్చుని యాత్రను కొనసాగించారు. రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లురువ్వారని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్డాలో ఈ సంఘటన జరిగిందని, ఇదంతా యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మాల్డాలోని హరిశ్చంనరదాపూర్ ప్రాంతంలో గుర్తు తెలీని పురుషులు రాహుల్ కాన్వాయ్‌పై రాళ్లురువారని ఆరోపించారు. వాహనం వెనుక అద్దం రాళ్ల తాకిడికి పూర్తిగా పగిలిపోయిందని ఇది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదని చౌదరి అన్నారు. బీహార్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఇండియా కూటమికి విఘాతం కలిగిస్తాయని భావించినా యాత్రకు భారీ ఎత్తున స్పందన లభించింది. పార్టీ నాయకుడు జైరామ్‌రమేష్ యాత్రకు లభించిన ఆదరణనుచూసి విస్మయాన్ని వ్యక్తంచేసారు. బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా నితీష్‌కుమార్‌చేసిన జంపింగ్‌కు కూటమి కుదుపునపడింది. పూర్నియాలో హాజరయిన కార్యకర్తలుప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నితీష్‌కుమార్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వెళ్లడంపై మాట్లాడుతూ బీహార్ రాజకీయాల వాస్తవరంగులు అర్థం అవుతున్నాయన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం నుంచి ఒత్తిళ్లు పెరగడం వల్లనే ఆయన జెండా మార్చారని సామాజిక న్యాయ సాధనలో నితీష్‌కుమార్ బీహార్‌కే కాదు జాతీయ రాజకీయాలకు సైతం ఎంతమాత్రం అవసరం లేదని అన్నారు. పూర్నియా తర్వాతనుంచి ఆరారియా జిల్లాలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి మళ్లీ యాత్రను కొనసాగించారు. కటిహార్‌లో రోడ్‌షోతోపాటు మార్గం పొడవునా లభించిన జనాదరణకు కాంగ్రెస్ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

## బిజెపి తీవ్ర ఆరోపణలు

**రాంచీ, జనవరి 31:** కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయన ఢిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సిఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురుచూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. 'హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సిఎం అరవింద్-కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది.

ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను అక్కడి నుంచి జార్ఖండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు' అని ఎక్స్‌లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని, ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సిఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.

# వీసాలమోసాలకు అమెరికా చెక్!

**వాషింగ్టన్, జనవరి 31:** హెచ్‌వన్‌బీ వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలకనిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీచేసే వీసాల ఎంపికప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై ఒక లబ్ధిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా ఒకే దరఖాస్తుగా పరిగణిస్తారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడంకోసం ఈ కేంద్రీకృత ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం యుఎస్‌ఐసిఎస్ వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో ఈ నిబంధనలను అమలుచేయనున్నారు. అంతేకాకుండాప్రతి లబ్ధిదారు సరైన పాస్‌పోర్టు వివరాలు ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దుచేసే అధికారం యుఎస్‌సిఐఎస్‌కు ఉంది. పాస్‌పోర్టు, ఇతర




గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారడి రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. హెచ్‌వన్ వీసాలకోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి ఆరునుంచి మార్చి 22వరకూ కొనసాగుతుంది.

ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు రిజిస్ట్రేషన్ దరఖాస్తు రుసుము చెల్లింపులకోసం తప్పనిసరిగా యుఎస్‌సిఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ ఖాతాలు తెరుచుకునేందుకు అనుమతిస్తారు. ఫామ్ ఐ129, నాన్‌క్యాప్‌హెచ్‌వన్‌బి పిటిషన్లకోసం ఫామ్ ఐ907 పత్రాలను ఆన్‌లైన్‌లోనమోదుచేయాల్సి ఉంటుందని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వృత్తి నిపుణులకు ప్రతి ఏడాదిపరిమిత సంఖ్యలో హెచ్‌వన్‌బీ వీసాలుజారీచేసానతరు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీకోసం మరో 20 వేల వీసాలను కేటాయిస్తారు. అమెరికాలో కొంత కాలం ఉండేందుకు ఇచ్చే హెచ్‌వన్‌బీ వీసాలు పొందేవారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీచేస్తుంటారు. గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగంచేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది ఈ వీసాలకోసం ఏకంగడా 7.80 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఒకే లబ్ధిదారుని తరఫున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విదానంలో అనుచితప్రయోజనం పొందేందుకు యత్నిసున్నాయి. దీనితో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలు తీసుకువచ్చారు.



# బస్సు, ట్రక్కు ఢీ 19 మంది మృతి

**మెక్సికో, జనవరి 31:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఓ బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 19 మంది మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వివరాల్లో వెళితే, ఉత్తర మెక్సికోలోని సినలోవాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ట్రక్కు ఢీకొనడం వల్ల 19 మంది మృతి చెందగా, మరో 22మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా పసిఫిక్ తీర రాష్ట్రం సినాలోవాలోని జాతీయ రహదారిపై సరుకులను రవాణా చేసే ట్రక్కు, బస్సు ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘట నకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

# ప్రధాని మోడీ 190 అడుగుల కాంస్య విగ్రహం!

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ఎన్నో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వంతెనలను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా ప్రధాని మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. అది కూడా 190 అడుగుల కాంస్య విగ్రహం. 200 కోట్ల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఈ విగ్రహం మొత్తం 60 అడుగుల పీఠభాగంతో కలుపుకొని విగ్రహం ఎత్తు 250 అడుగులు ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని అస్సాంకు చెందిన ఓ వ్యాపారవేత్త ఈ విధంగా తీర్చుకుంటున్నారు. మోడీపై తనకున్న అభిమానంతో 190 అడుగుల ఎత్తైన ప్రధాని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రాజెక్టుకు సోమవారమే ఆ వ్యాపారవేత్త భూమి పూజ కూడా ప్రారంభించారు. అస్సాంకి చెందిన వ్యాపారవేత్త నవీన్‌చంద్ర బోరా. గువాహటి నగరానికి సమీపంలో ఉన్న తన స్థలంలోనే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా ఆయన మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ విగ్రహం మెడ భాగంలో అస్సాం సంస్కృతికి చిహ్నంగా గమోసా ఉంటుందని నవీన్‌చంద్ర బోరా తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వివరాలతో గత సంవత్సరం ప్రధాని కార్యాలయానికి లేఖ కూడా పంపినట్లు ఆయన చెప్పారు. నవీన్ చంద్ర బోరా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వీరాభిమాని. ఆయన చేతుల మీదుగా 2016లో ప్రశంసాపత్రాన్ని కూడా అందుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతడబ్బులతో, గౌహతిలోని జలుక్‌బరిలోని బస్టాండ్ సమీపంలోని తన సొంత స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు ఆయన పనులు ప్రారంభించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని ఆశిస్తున్నానని నవీన్‌చంద్ర వెల్లడించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం

## అటల్ టన్నెల్ వద్ద 300 మందిని రక్షించిన పోలీసులు



**సిమ్లా, జనవరి 31:** భారీ హిమపాతం కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహ్‌తంగ్‌లోని అటల్ టన్నెల్ సౌత్ పోర్టల్ సమీపంలో భారీ మంచు కారణంగా చిక్కుకుపోయిన దాదాపు 300 మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. ఎటిఆర్ సౌత్ పోర్టల్ సమీపంలో దాదాపు 50 వాహనాలు, ఒక హిమాచల్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు చిక్కుకుపోయాయి. వీటిలో దాదాపు 300 మంది పర్యాటకులుఉన్నారని, ఈ క్రమంలో ఎటిఆర్ నుంచి వాళ్లను ఖాళీ చేయించినట్లు కులు ఎస్పీ సాక్షివర్మ తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో తనతోపాటు మనాలీ ఎస్డీఎం, తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. అంతకుముందు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. ఫలితంగా లాహౌల్, స్పితి, కిన్నౌర్, చంబా, కులు, మండి, సిర్మౌర్, సిమ్లా జిల్లాల్లోని ఎత్తైన ప్రాంతాలు సిమ్లా, పరిసర ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని దిగువ కొండలు, మైదానాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని, ఎత్తైన పర్వతాల్లోని పలుప్రాంతాల్లో ఈ కాలంలో ఈదురు గాలులను రావచ్చని అంచనా వేసింది. రాబోయే ఆరు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో వర్షం కురిసే అవకాశం ఉంది. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో చంబా, లాహౌల్,స్పితి, కిన్నౌర్, కులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ మంచు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. కాంగ్రా, బిలాస్‌పూర్, సిమ్లా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త సందీప్‌కుమార్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇండిగో విమానం రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇండిగో విమానం ఆలసనయం అవడంతో కొందరు ప్రయాణికులు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో నిరసనకు దిగారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్‌సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సిన ఇండో విమానం ఆలసనయకాకడమే ఇందుకు కారణం. ఢిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగడ్‌కు బుధవారం విమానం వెళ్లాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల రద్దు చేయడంతో ప్రయాణికులు నిరసరకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులు స్పందిస్తూ ఎయిర్‌పోర్ట్ టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్న ప్పుడు క్యాట్ త్రీలో లేని విమానాలకు సమస్యలు తలెత్తవచ్చు. ప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరు తున్నాం. అసౌకర్యానికి చింతిస్తుంది. ఇటీవల పొగమంచు కారణంగా విమానాల అంతరాయం కలిగిన టేకాఫన ఆలస్యంకావడంతో ఓ ప్రయాణి కుడు ఆగ్రహం చేస్తే పైలట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోయింది. వీటలో 11 విమానాలు రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు అంత రాయ సూచిక 3.0కి పెరిగింది. ట్రాకర్‌ప్రకారం వాతావరణ ప్రతికూల పరిస్థితుల వ్ల 94 విమా నాలు

# రాజ్యసభ ఎంపిగా రెండు సార్లు ప్రమాణం చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 31:**ఆమ్ ఆద్మీ పార్టీ నేత, డిసిడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ పార్లమెంటు సభ్యురాలిగా రాజ్యసభలో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఒకసారి కాకుండా రెండుసార్లు ప్రమాణం చేయాల్సి వచ్చింది. తొలుత ప్రమాణ స్వీకారం అనంతరం చివర్లో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ స్వాతి మలివాల్ ముగించారు. దీనిపై బిజెపినేత పీయూష్ గోయల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆమె ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేశారు. అనంతరం సభా విధానాలకు అనుగుణంగా స్వాతి మలివాల్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగి ఢిల్లీ రాజ్యసభ ఎన్నికల్లో అప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్ ఆ పార్టీ నిలబెట్టగా, ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాల్దీవుల ప్రాసిక్యూటర్ జనరల్‌పై పట్టపగలే దాడి

**మాలె, జనవరి 31:** మాల్దీవుల్లో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మొదలైన రాజకీయ ఘర్షణలు పతాక స్థాయికి చేరాయి. ప్రతిపక్షం నియమించిన ప్రాసిక్యూటర్ జనరల్ హుస్సేన్ షమీమ్‌ను రాజధాని మాలెలో గుర్తు తెలియని దుండగుడు పదునైన వస్తువుతో దారుణగా పొడిచాడు. ఆయన ఉదయం పూట వ్యాయమం చేస్తుండగా ఈ దాడి చోటు చేసుకొంది. షమీమ్ ఎడమ చేతికి గాయమైనట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ దాడి కలకలం సృష్టిస్తోంది. 2019లో ఎంపిడి అధికారంలో ఉన్న సమయంలో నాటి అధ్యక్షుడు ఇబ్రహీం సోలి, షమీమ్‌ను ప్రాసిక్యూటర్ జనరల్‌గా నియమించారు. ఆయన పదవీకాలం నవంబర్ వరకు ఉంది. ఇప్పటికే ఆ దేశంలో గ్యాంగులు పలు మార్లు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నాయి. అధ్యక్షుడు మహమ్మద్ ముయిజుపై అభిశంసనకు విపక్షాలు పట్టుబట్టిన సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి అవసరమైన సంతకాల సేకరణలో తలమునకలయ్యారు. త్వరలోనే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవల ముయిజు 'ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల నియామకాన్ని పార్లమెంట్ తిరస్కరించిన విషయం విదితమే. ఈ క్రమంలో అక్కడే ఉన్న అధికార పక్షమైన పిఎన్‌సి-పిపిఎం సభ్యులు ఎండిపి ఎంపిలతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురు సభ్యులు గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం తరలించారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

అధ్యక్షుడు ముయిజు' చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయన అండ చూసుకొని ఇటీవల కొందరు మంత్రులు భారత ప్రధానిపై హద్దులు మీరి వ్యాఖ్యలు చేయడంతో అక్కడ రాజకీయ వివాదం మొదలైంది. ఆతర్వాత సదరు మంత్రులను పదవుల నుంచి తప్పించారు. అధికార పక్ష వైఖరిని ప్రతిపక్ష ఎండిపి తప్పు పడుతోంది. న్యూఢిల్లీతో విరోధం మాలెకు ఏ మాత్రం క్షేమం కాదని చెబుతోంది.

# తైవాన్‌కు డ్రాగన్ వేధింపులు

**బీజింగ్, జనవరి 31:** ద్వీపదేశం తైవాన్‌ను వేధించేందుకు చైనా మరో ఎత్తుగడ వేసింది. ఆ దేశ పౌర వైమానిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం అత్యంత సున్నితమైన తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌కు సమీపంనుంచి తమ పౌర విమానాలు ఎగిరేలా ఏర్పాట్లు చేసింది. ఈ చర్యతో తైపీ వైమానిక రంగం, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిపోతుంది. చైనా పౌర విమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైమానిక మార్గంలో తమ విమానాలు తైవాన్ జలసంధి వద్ద మీడియన్ లైన్‌కు ఆరు నాటికల్ మైళ్లదూరంలో వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో చైనా విమానాలు ఆ రేఖకు అత్యంత సమీపంలోకి వెళ్లేఅవకాశం లభించింది. వాస్తవానికి 2015లో ఆ రేఖకు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణించేలా ఇరు పక్షాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఎం503 మార్గాన్ని అనుసంధానించేలా ఫుజియాన్ ప్రావిన్స్‌లోని ఫుజువా, షియామిన్‌నగరాలనుంచి మరో రెండు అనుబంధ మార్గాలనుకూడా ప్రారంభిస్తున్నట్లు బీజింగ్ తెలిపింది. ఈ నిర్ణయంతో తైవాన్‌లోని మట్సు, కిన్మెన్ ద్వీపాల మీదుగా ప్రయాణించే పౌరవిమానాలు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటాయి. ఈ నిర్ణయంపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తైపీ ప్రకటించింది. తైవాన్‌లో చైనా వ్యవహారాలను పర్యవేక్షించే మెయిన్ ల్యాండ్ అఫైర్స్‌కౌన్సిల్ స్పందిస్తూ వైమానిక రంగం భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు ఇడి మళ్లీ సమన్లు

## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి అధికారులు సమన్లలో కోరారు. ఇడి అధికారులు లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం ఇది ఐదవసారి. ఇంతకు ముందు నాలుగుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన వరుసగా ఇడి సమన్లు జారీ చేయడం తెలిసిందే. నాలుగుసార్లు విచారణకు రాకపోవడంతో ఈసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఇడి అధికారులు కోరారు. ఈసారి విచారణకు కేజ్రీవాల్ రాకుంటే అరెస్టు వారంట్ జారీ చేసే వీలుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే!



## తోడుగా భార్య..ఎన్నికల్లో పోటీకీ అనర్హుడు

**ఇస్లామాబాద్, జనవరి 31:** పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధినేత, ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ప్రత్యేక న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. ఊహించినట్టే సంచలనం రేపిన సైఫర్ కేస్ ఆయనకు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది ప్రత్యేక న్యాయస్థానం. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీ ఇదే కేసులో దోషిగా తేలారు. వారిద్దరికీ 10 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ మహ్మద్ జుల్కర్ తుది తీర్పును వెలువడించారు. దీని నుంచి తేరుకోకముందే మరో బిగ్ షాక్ తగిలిందాయనకు. మరోకేసులో కూడా ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. అత్యంత వివాదాస్పదమైన తోషాఖానా కేసులో దోషిగా గుర్తించింది న్యాయస్థానం. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. ఇదే కేసులో ఆయన తొలి భార్య బుష్రా బీబికి కూడా 14 సంవత్సరాల జైలు శిక్షను వర్తింపచేసింది. అక్కడితో ఆగలేదు న్యాయస్థానం. 10 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోకూడా ఏ రూపంలో అయినా ఇమ్రాన్ ఖాన్ పని చేయడానికి అనర్హుడని తేల్చింది. అలాగే 787 మిలియన్ల జరిమానాను విధించింది. దీన్ని బట్టి చూస్తే ఫిబ్రవరి 8వ తేదీన జరగబోయే పాకిస్థాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పోటీకి అనర్హుడని స్పష్టం చేసినట్లయింది. వెంటవెంటనే రెండు కీలక కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలడం సంచలనం రేపింది.

పాకిస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలను పుట్టించింది. ప్రస్తుతం ఆయన పిటిఐ తరపున సార్వత్రిక ఎన్నికలకు సిద్ధపడుతున్న పరిస్థితుల్లో రెండు కేసుల్లో కలిపి 24 సంవత్సరాల పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి రావడం కలకలం సృష్టించింది. తాజా తీర్పులపై పిటిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్తామని తెలిపింది. ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్రాన్ ఖాన్‌పై అక్రమ కేసులను బనాయించి, రాజకీయంగా లబ్ధి పొందాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు ఆరోపించింది.

# డిపాజిట్లు సేకరించవద్దని పేటిఎంకు ఆర్బీఐ ఆదేశాలు!




**ముంబయి, జనవరి 31:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకును డిపాజిట్లు సేకరించడం చెల్లదని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి కస్టమర్ ఖాతానుంచి కూడా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఆదేశాలు జారీచేసారు. వాలెట్లు, ఫాస్టాగ్‌లు ఎలాంటిప్రీపెయిడ్ వ్యవస్థలనుంచి అయినా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఈ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి డిపాజిట్లుకానీ, క్రెడిట్ లావాదేవీలు కానీ, టాప్‌అప్‌లుకానీ పేటిఎంలోకి అనుమతించబోమని ఆర్బీఐ స్పష్టంచేసింది. అంతేకాకుండా వడ్డీ క్యాష్‌బ్యాక్‌లు, రీఫండ్లు మాత్రం అనుమతించింది. నిల్వలను విత్‌డ్రాచేసుకోవడం లేదా ఉన్న నిధులను వినియోగించుకోవడం అనేది కస్టమర్లపైనే ఆధారపడి ఉంటుందని, సేవింగ్ బ్యాంకు ఖాతాలు, కరెంటు ఖాతాలు, ప్రీపెయిడ్ వ్యవస్థలు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు వంటి వాటిని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించవచ్చని వారి ఖాతాల్లో ఉన్న నిల్వలకు అనుగుణంగా లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. 2022 మార్చినెలలో ఆర్బీఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను కొత్తకస్టమర్లను చేర్చుకోవడం వెంటనే నిలిపివేయాలనిఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ ఆదేశాలతో ఇపుడు పేటిఎం కస్టమర్ల సంఖ్యకూడా భారీఎత్తున కుప్పకూలే అవకాశం ఉంది. వీరంతా మరో సమాంతర వ్యవస్థలను అన్వేషించుకుంటున్నారు. అంతేకాకుండా సంస్థ ఆర్థిక పరిపుష్టికి కూడా కుదుపులు తప్పవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# విద్యార్థులు తమ ప్రతిభను సమాజాభివృద్ధికి ఉపయోగించాలి: గవర్నర్ అబ్దుల్ నజీర్



ఘనంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్నాతకోత్సవం

– ఛాన్సలర్ అబ్దుల్ నజీర్

చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం

– సుధా కృష్ణమూర్తికి గౌరవ డాక్టరేట్ – బంగారు

పతాకాన్ని కైవసం చేసుకున్న జక్కంపూడి విజయలక్ష్మి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** విద్యార్థులు తమ ప్రతిభను తమ ప్రాంత సమాజాభివృద్ధికి దోహదం చేయాలని విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం, మీరు ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందని అదే సమయంలో మీ మూలాలను మరువరాదని, మీ ప్రాంతం అభివృద్ధికి స్థిరమైన నిర్ణయాలతో ముందడుగు వేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఛాన్సిలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పిలుపు నిచ్చారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండల పరిధిలో ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 13, 14, 15 స్నాతకోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ గ్రహీత సుధా మూర్తి, గోల్డ్ మెడల్ సాధించిన, పిహెచ్‌డి పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్ పిహెచ్‌డి, డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.పద్మరాజు, రిజిస్ట్రార్ జి.సుధాకర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ సెనేట్, అధ్యాపకులు, బోధన భోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రముఖులు అవార్డు గ్రహీతలు, అతిథులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ, భవిష్యత్తులోకి అడుగు పెట్టడానికి, మీకు సంపూర్ణమైన విద్యను అందించిందని నాకు నమ్మకం ఉందన్నారు. ఈ రోజు ఉత్తీర్ణత సాధించిన కొత్త గ్రాడ్యుయేట్లందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పట్టుదల కృషి కారణంగా మీరు ఈ ముఖ్యమైన మైలు రాయిని సాధించారన్నారు. విద్య అనేది ఒక కుండను నింపడం కాని దాని యొక్క ఫలితాలను సమాజ శ్రేయస్సుకు సమర్థవంతంగా వినియోగించడంలో చూపే చతురత అని అన్నారు. మీరు సంపాదించిన జ్ఞానం సంకుచిత, మతపరమైన ఆలోచనలకు దారితీయకూడదన్నారు. జీవితంపై విస్తృత సానుభూతితో కూడిన అవగాహనకు దారితీయాలని, విశ్వ విద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం, మీరు ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి తెలుగు సాహిత్యంలో గొప్ప శాస్త్రీయ కవి నన్నయ పేరు పెట్టబడిందని, అతని కవితా దృష్టి అసమానమైనదని, స్వేచ్ఛానువాదం, మానవ సంస్కృతి అభివృద్ధిలో ఒక గొప్ప యుగంగా పేర్కొన్నారు. గొప్ప ఇతిహాసమైన మహా భారతాన్ని అనువదించే ప్రయత్నంలో, కవి ధర్మం వైపు మానవీయ విలువల యొక్క గొప్ప పరివర్తనను దృశ్యమానం చేసిన మహోన్నత వ్యక్తిగా గవర్నరు పేర్కొన్నారు. డిగ్రీలు పూర్తి చేసిన యువ గ్రాడ్యుయేట్‌లుగా, ఈ దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన ఆదర్శాలను, మన రాజ్యాంగాన్ని, మన ప్రాచీన వారసత్వం యొక్క సార్వత్రిక విలువలను సమర్థించడం మీ కర్తవ్యమని స్పష్టం చేశారు. సత్యమే విజయం సాధిస్తుందని మీ అందరూ గుర్తెరిగి బాధ్యతతో కూడిన పౌరులుగా అడుగులు వేయాలని కోరారు. భారతదేశ సంస్కృతిలో మమేకమైన ఆధ్యాత్మిక విద్యలో మార్గదర్శకత్వం కోసం ప్రపంచం మొత్తం మనవైపు చూసి విశ్వ గురువుగా ఒక ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. యూనివర్సిటీ నుంచి డిగ్రీలు పొందిన ప్రతి విద్యార్థి క్రమ శిక్షణ కలిగి భాధ్యతాయుతమైన పౌరులుగా సమాజాభివృద్ధి కృషి చేయాలని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం ఉన్నత విద్యలో భాగస్వామ్య రేటును రెట్టింపు చేయాలని దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

## హాస్యనటుడు బ్రహ్మానందం సైకత శిల్పం

**చిల్లకూరు, జనవరి 31, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం ఏరూరుకు చెందిన మంచాల సనత్ కుమార్ హాస్యనటుడు బ్రహ్మానందం జన్మదినం పురస్కరించుకుని బ్రహ్మా నందం సైకత శిల్పం తయారు చేశారు. చలన చిత్రాల్లో వివిధ భాషల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో తనకంటూ ఒకగుర్తింపు తెచ్చుకున్న బ్రహ్మానందం వివిధ భాష లలో 1250కి పైగా సినిమాలలో నటించి 2010లో గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కాడు. 2009లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాలు, ఒక ఫిల్మ్ ఫేర్ పురస్కారం, ఆరు సినీమాఅవార్డులు, మూడు సైమా పురస్కారాలు అందు కున్నారు. 2005లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానంచేసింది. కన్నెగంటి బ్రహ్మానందం రాజేంద్రప్రసాద్ కథానా యకుడిగా నటించిన ఆహానా పెళ్ళంట సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేశాడు. తన సైకతం బ్రహ్మానందంకు అంకితమని మంచాల సనత్ కుమార్ తెలిపారు.



## జీవితంలో క్రీడలు భాగం కావాలి : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), జనవరి 31, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరి జీవితంలోనూ క్రీడలు బాగం కావాలని, ప్రతిఒక్కరూ క్రీడలకు కొంతసమయం కేటాయించాలని ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.ఢిల్లీరావు పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి క్రీడాపోటీలను మంగళవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయ పతాకం ఆవిష్కరించి కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన కొద్దిసేపు క్రికెట్ ఆడి అందర్నీ ఉత్సాహ పరిచారు. ఈసందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందే వీలుందన్నారు. విద్యార్థులంతా క్రీడల్లో పాల్గొనాలని, తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. క్రీడలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జేసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, డిఎస్‌డిఓ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎపి వాసులకు అనేక ఉచిత సేవలు

### ఎపియస్ఆర్‌టియస్ సంస్థ అధ్యక్షుడు వెంకట్ ఎస్ మేడపాటి

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీ ప్రభుత్వ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం (ఏపీఎన్ఆర్టీఎస్) విదేశాల్లో ఉన్న ఆంధ్రులకు అందిస్తున్న సంక్షేమ,ఇతర సేవలు మంచి గుర్తింపును పొందుతున్నాయి.. . ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏపీ రాష్ట్ర వాసులకు అనేక ఉచిత సేవలు అందిస్తూ వారికోసం నిరంతరాయంగా పనిచేస్తోంది. ఈ సంస్థ సీఎం జగన్ మార్గదర్శనంలో పనిచేస్తోందని ఏపీయస్ఆర్‌టీయస్ సంస్థ అధ్యక్షులు శ్రీ వెంకట్ ఎస్ మేడపాటి, సీఈఓ శ్రీమతి పి హేమలత రాణి మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం (ఏపీఎన్ఆర్టీఎస్) వెంకట్ ఎస్ మేడపాటి తమ సంస్థ కార్యకలపాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైట్ ( ఏపీయస్ఆర్‌టీయస్ ) ప్రపంచవ్యాప్తంగా ఉంటున్న ప్రవాసాంధ్రుల సంక్షేమం భద్రత అభివృద్ధి ధ్యేయంగా, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో ముందుకేళ్తోందని అన్నారు. ఏపీయస్ఆర్‌టీయస్ 24/7 హెల్ప్ లైన్ ప్రవాసాంధ్ర భరోసా బీమా, ఉచిత అంబులెన్సు సర్వీస్ ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా, అడ్వాన్స్ ఐటి కోర్సులలో శిక్షణ, అంతర్జాతీయ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు మరియు స్థానిక విదేశి కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రవాసాంధ్రులకు తగు సలహాలు సూచనలు అందించడం, ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ ద్వారా ప్రవాసాంధ్రులకు స్వరాష్ట్రంలో స్థిర చర ఆసినత వివాదాలు వివాహ సమస్యలు మోసాలు పరిష్కరించడం, అత్యవసరం పరిస్థితుల్లో ఆయా ఎంబసీలతో సమన్వయం చేసూనత వ్యక్తులను స్వదేశం తీసుకురావడం, ఆయా దేశాలు ఆమ్నెస్టే ప్రకటించినప్పుడు రాష్ట్ర వాసులను ఉచితంగా స్వస్థలాలకు తీసుకురావడం వంటి అనేక సేవలను అందిస్తోంది. విద్యావాహిని ద్వారా విదేశాలలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్ అండ్ జగనన్న విదేశీ విద్యా దీవెన (జేవీవీడి) గురించి వివరించడం, ఏపీఎన్ఆర్టీ ట్రస్ట్ ద్వారా ప్రవాసాంధ్రులు వారి గ్రామాలు, పట్టణాలలో పాఠశాలల్లో విద్యార్థుల కొరకు లైబ్రరీలు ఏర్పాటు చేయడం, ప్రవాసాంధ్రుల పల్లెలలో వారి కోరిన నాడు నేడు లో పొందుపరచని అవసరాలను పాఠశాలల్లో సమకూర్చడం ఆసుపత్రులు, అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేయడం వాటిని ఏపీఎన్ఆర్టీ ట్రస్ట్ సంబంధిత శాఖలు, అధికారులతో సమన్వయము చేయడం, పాస్పోర్ట్ పిసిసిలలో డాక్యుమెంటేషన్ సహాయం పోగొట్టుకున్న పత్రాలను తిరుగి పొందడంలో సహాయం, రాష్ట్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానంతో సహా ప్రముఖ పుణ్యక్షేత్రాలలో విఐపి దర్శనం తదితర సేవలను కూడా ఏపీయస్ఆర్‌టీయస్ అందిస్తోంది. అంతేకాకుండా ఉపాధి, ఉద్యోగ నిమిత్తం ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళ్తున్న వారికోసం సక్రమ వలసల పై పలు జిల్లాల్లో ముందస్తు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## శ్రీవారి సేవలో అలనాటి సినీనటి వైజయంతిమాల

**తిరుమల, జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** అలనాటి సినీనటి వైజయంతిమాల కుటుంబంతో కలసి బుధవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన అలనాటి నటిని చూసి ఫోటోలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## కేంద్రంనుండి మరిన్ని నిధులు రాబట్టేందుకు ప్రయత్నించాలి : సిఎస్

**విజయవాడ(గన్నవరం), జనవరి 31, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు విడుదల చేసిన నిధులను సకాలంలో ఖర్చుచేసి ఈఆర్థిక సంవత్సరంలో మరిన్ని నిధులు రాబట్టేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుండి మన రాష్ట్రానికి విడుదలయిన నిధులు, వాటికి రాష్ట్రప్రభుత్వ నిధులు కలిపి చేసిన ఖర్చు, ఇంకా రావాల్సిన నిధులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. వివిధశాఖలకు వచ్చిన నిధులు పనుల పురోగతిపై సమీక్ష జరిపారు. డిల్లీలోని ఎపి భవన్ రెసిడెంట్ కమీషనర్ లవ్ అగర్వాల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రానికి విడుదలయిన నిధులు, ఇంకా రావాల్సిన నిధుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈపథకాలకు సంబందించిన ఆయా శాఖలు పూర్తివివరాలు ఇస్తే మరిన్ని నిధులు సాధించేందుకు కృషిచేద్దామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్రడైరీ డెవలప్‌మెంట్ యండి. బాబు.ఏ, వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ జే.నివాస్, ట్రైబల వెల్‌ఫేర్ డైరెక్టర్ మురళీ, ఏపి టిడ్కో యండి శ్రీధర్ తదితర అధికారులుపాల్గొన్నారు.

## చేనేత జౌళిశాఖకు అవార్డుల వర్షం

– మదనపల్లె పట్టుకు జ్యూరీ అవార్డు

– సిఎం చేతులు మీదుగా

అవార్డు అందుకున్న

అన్నమయ్య జిల్లా చేనేత జౌళి శాఖ

అధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి



**అమరావతి, జనవరి 31 ప్రభాతవార్త** ఒక జిల్లా ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ –ఓడిఓపి)లో ఆరు ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ అధికారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓడిఓపిలో ఒక్క ఏపికే 6 అవార్డులు, కాకినాడ జిల్లా ఉప్పాడ జామ్దాని చీరలు, అల్లూరి జిల్లా అరకు కాఫీ బంగారు పతకాలు, పొందూరు కాటన్, కోడు మూరు గద్వాల్ చీరలకు కాంస్య పతకాలు, మదనపల్లె పట్టు, మంగళగిరి చేనేతచీరలకు ప్రత్యేక జ్యూరీ అవార్డులు. సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో దేశంలోని ప్రతి జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి బ్రాండింగ్, విస్తృత ప్రచారం కల్పించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి అవార్డుల వివరాలను పరిశ్రమలు, వాణిర్యు శాఖ (చేనేత, జౌళి) శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఇటీవల న్యూ ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డులు అందుకున్న అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి పరిశ్రమల, చేనేత, జౌళి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల, వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి సునీత, ఆ శాఖ డైరెక్టర్ ఎంఎం.నాయక్, అధికారులు పెద్దిరాజు, సురేష్‌కుమార్, ధర్మారావు, హరికృష్ణ, శ్రీనివాసరెడ్డి, వనజ తదితరులు ఉన్నారు.

## ఇన్సూరెన్స్ పాలసీ కాజేద్దామనే దురుద్దేశ్యంతో కటకటాలకు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 31, (ప్రభాతవార్త):** తనంతట తాను చనిపోయినట్లుగా సమాజానికి ఇన్సూరెన్స్ కంపెనీ వారిని మోసం చేద్దామనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం నలుగురు కలిసి చేసిన చిత్రీకరణను పోలీసులు ఛేదించి నలుగురిని కటకటాలకు పంపిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం పాతవీరంపాలెంలో జరిగింది. డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనపర్తి సిఐ, రంగంపేట ఎస్సై రెండు టీంలుగా విభజించి దర్యాప్తు చేయగా అసలు విషయం బయట పడిందని తెలిపారు. జనవరి 26వ తేదీన రంగంపేట మండలం పాతవీరంపాలెం కేతమల్ల గంగారావు పొలం ఎలక్ట్రికల్ ట్రాన్సారం వద్ద గుర్తుతెలియని విధంగా కాలిపోయి ఉందని సదరు వ్యక్తి కేతమల్ల వెంకటేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని కేసు నమోదు చేయడం జరిగిందని దీనిపై దర్యాప్తు చేయగా కేతమల్ల వెంకటేశ్వరరావు ఇన్సూరెన్స్ పాలసీ సాధారణ మరణం అయితే 20లక్షలు మాత్రమే వస్తుందని యాక్సిడెంట్లు పాలసీ అయితే 40లక్షల రూపాయలు వస్తుందనే దురుద్దేశ్యంతో తనకు తానుగా చనిపోయినట్లుగా చిత్రీకరించుకునేందుకు వందే శ్రీను, చీర చిన్ని, తలారి సుబ్బారావుతో కలిసి ఒక మగ శవాన్ని తీసుకుని వచ్చి కేతమల్ల గంగారావు పొలం వద్ద ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మగ శవానికి నిప్పు పెట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

## నూతన ఏడాదిలో వందకోట్లుదాటిన వెంకన్న హుండీ ఆదాయం !

### – జనవరి నెల కానుకల రాబడి రూ.115కోట్లు

**తిరుమల, జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి 2024 నూతన ఆంగ్ల సంవత్సరం ఆరంభంనెలలోనూ హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డుచేకూరింది. జనవరిలో దాదాపు 115కోట్ల రూపాయల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. 2024 జనవరినెలకు సంబంధించి గత 30రోజుల హుండీ ఆదాయం ఇప్పటికే 111.83కోట్లరూపాయలు లభించింది. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా జనవరినెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే 28వతేదీ హుండీ ద్వారా 5.04కోట్లు రూపాయలు, 2వతేదీ 4.97కోట్లు రూపాయలు, 29న 4.79కోట్లు, 22న 4.58కోట్లు వరకు ఆదాయం లభించింది. ఇక నెలలో వరుసగా సరాసరి 4కోట్ల రూపాయల



వరకు ఆదాయం చేకూరడంతో 30రోజులకు సంబంధించి 111.83కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభమైతే తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు ,కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బడ్జెట్‌లో కూడా అధికంగా హుండీ ఆదాయంపైనే ఆధారపడి రూపొందిస్తారు. ఏటా 5వేల కోట్లరూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1,600 కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. అందుకు భిన్నంగా ఈ ఏడాది వార్షిక బడ్జెట్ అంచనాలకు మించి భక్తుల మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే అంచనా వేస్తూ 5వేలకోట్ల రూపాయలు పైగా బడ్జెట్ రూపొందించారు.

గత నెలరోజులుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21లక్షల మంది వరకు చేరింది. ఈనెల 28వతేదీ 85,142మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 20న 76,041మందికి, 27న 76,104మందికి, 22న 67,568మంది, 15వతేదీ 80,964మంది, 14న 86,017మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 75వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేయించారు.

## టెక్స్‌టైల్స్ టెక్నాలజీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

### – చేనేతజౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత



**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సులతోఉజ్వల భవిష్యత్తు ఉందని విద్యార్థులు ఈకోర్సులను ఎంచుకోవటం ద్వారా తక్షణం ఉపాధి పొందవచ్చని చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత అన్నారు.. టెక్స్‌టైల్ టెక్నాలజీ విభాగంలోని పాలిటెక్నిక్ కోర్సులపై అవగాహన కల్పించే క్రమంలో చేనేత జౌళిశాఖ బుధవారం గుంటూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీలోక్రియాశీలక కార్యక్రమాన్ని నిర్వహించింది.. సునీత మాట్లాడుతూ, ఆశాజనకమైన అవకాశాలను దృష్టిలో ఉంచుకుని టెక్స్‌టైల్ రంగంలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రేరేపించటం, ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ రంగంలో విస్తారమైన అవకాశాలను నొక్కిచెబుతూనే వివిధ కోర్సులను అన్వేషించమని విద్యార్థులకు సూచించారు.. టెక్స్‌టైల్స్‌లో భవిషనయత్‌కు గేట్‌వే అయిన ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సునీత కోరారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎపి టెక్స్‌టైల్స్ అసోసియేషన్ చైరనమన్ కోటిరావు, విజ్ఞాన్ వర్సిటీసహాయ ఆచార్యులు శివ జగదీష్‌కుమార్, టైక్స్‌టైల్ మిల్లల సంఘం ప్రతినిధులు రఘురామ్‌రెడ్డి, చేనేత జౌళిశాఖ సంయుక్త సంచాలకులు కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజి చిరంజీవి గెలిస్తే సామాజిక న్యాయం గెలుస్తుంది

### గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**మంగళగిరి, జనవరి 31,ప్రభాతవార్త :** వైసీపీ మంగళగిరి అభ్యర్థి గంజి చిరంజీవిని గెలిపిస్తే సామాజిక న్యాయం గెలుస్తుందని గృహనిర్మాణ శాఖమంత్ర జోగి రమేష్ అన్నారు.టిడిపిని కృష్ణానదిలో కలిపేద్దామా మంగళగిరిలో లోకేష్ కుర్చీని మరోసారి మడత పెట్టేద్దామా అంటూ కార్యకర్తలను,ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.వైసీపీ చేపట్టిన సామాజిక సాధికారిక బసు స్యాత్ర బుధవారం మంగళగిరి చేరుకుంది,.తొలుత పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం డిగ్రీ కళాశాల వద్ద బహిరంగ సభ ఏర్పాటుచేశారు.సభకు మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ గంజి చిరంజీవి అధ్యక్షత వహించగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పలువురు మంత్రులు హాజరయ్యారు.మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మంగళగిరి వైసీపీ కి అడ్డా అన్నారు.జగనన్న నిలబెట్టిన అభ్యర్థి మంగళగిరిలో గెలిచేది అని తెలిపారు. మంగళగిరిలో మరోసారి లోకేష్‌ను ఓడిద్దామా అంటూ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.టిడిపిని కృష్ణానదిలో కలిపేద్దామా అంటూ వైసీపీ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు.సాంఘీక సంక్షేమ శాఖమంత్రి నాగార్జున మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత జగన్మోహనరెడ్డికె ద క ు త ు ం ద న ్ న ా ర ు . ఏపిలో సంక్షేమ పథకాల ద్వారా సామాజిక విప్లవానికి జగన్మోహనరెడ్డి తెరతీశారన్నారు. --చిరంజీవిని భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్సీ హనుమంతరావు మంగళగిరిలో వైసీపీ అభ్యర్థి గంజి చిరంజీవిని భారి మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. మంగళగిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని ఆపి పద్మశాలి సామాజికి వర్గానికి చెందిన చిరంజీవికి టిక్కెట్ కేటాయించడంలో జగన్మోహనరెడ్డి చూపిన చొరవ అభినందించదగ్గ విషయమన్నారు.

## మరోసారి శ్వేతడైరెక్టర్‌గా భూమన్

### -టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అన్నకు అరుదైన అవకాశం

**తిరుమల, జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సొంత అన్న, టిటిడి శ్వేత మాజీ డైరెక్టర్ భూమన సుబ్రమణ్యంరెడ్డి(భూమన్)కు అరుదైన అవకాశం లభించింది. రెండవసారి ఆయన శ్వేత డైరెక్టర్‌గా నియమితులయ్యారు. టిటిడికి చెందిన ఉద్యోగుల శిక్షణ అకాడమీకి రెండవసారి డైరెక్టర్‌గా భూమన్ నియమితులు కావడం పట్ల ఆయన అభిమానులు, తోటి విశ్రాంత అధ్యాపకులు అభినందనలు తెలిపారు.టిటిడి కళాశాలలో సుదీర్ఘకాలం అధ్యాపకుడుగా పనిచేసి పదవీవిరమణ చేసిన భూమన్ రాయలసీమ ఉద్యమనాయకుడుగా, ఉపన్యాసకులుగా ప్రసిద్ధి.

## లోకేష్ రెడ్‌బుక్ వ్యవహారం: విచారణ వాయిదా వేసిన ఎసిబి కోర్టు

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్తప్రతినిధి:** నారా లోకేష్‌ను రెడ్‌బుక్ బెదిరింపు వ్యవహారంలో అరెస్ట్‌కు ఉత్తర్వులు ఇవ్వాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది.సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనలను ఉల్లఘించి,దర్యాప్తు అధికారులను బెదిరించేలా వ్యాఖ్యలు చేసారనే ఆరోపణతో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ అరెస్ట్‌కు అనుమతిని అభ్యర్దిస్తూ సీఐడీ ఇప్పటికే విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.తమపై కేసులు నమోదు చేసిన అధికారులపై అధికారంలోకి రాగానే ప్రతీకారం తీసుకుంటామని,వారి పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నామని లోకేష్ బహిరంగంగా ప్రకటించారన్నది సీఐడీ అభియోగం.ఈ పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విచారణ జరిపి,తదుపరి విచారణను ఫిబ్రవరి6కి వాయిదా వేసారు.ఈ కేసులో లోకేష్ తరపు న్యాయవాదులు వకాల్తా దాఖలు చేసారు. ఫైబర్‌నెట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్‌పై విచారణ ఫిబ్రవరి22కి వాయిదా పడింది.ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబుపై ఏపీ సీఐడీ పలు అభియోగాలు చేసింది.ఆయన అరెస్ట్‌కు పీటీ వారెంటుపై అనుమతిని కోరుతూ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

## కంటైనర్ టెర్మినల్‌పై ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

**నెల్లూరు అర్బన్ జనవరి 31, ప్రభాతవార** దేశంలోనే అతిపెద్దపోర్టు అయిన శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నంపోర్టు విషయంలో కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు తరలిపోకుండా ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి డిమాండ్‌చేశాడు. బుధవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ నేతలు, పోర్టు ఉద్యోగులతో కలిసి చేస్తున్న ధర్నాకి సోమిరెడ్డి సంఘీభావం తెలిపాడు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే టాప్‌ఫోర్‌లో ఉన్న పోర్టు సీఈఓ జీ జేరావు, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాటలువిని, నిజాలు దాచిపెట్టి మాట్లాడడం సిగ్గుచేటన్నాడు. రోడ్డును పడ్డ పదివేలమంది కుటుంబాలకు 2వేలమంది ఉద్యోగులకు సీఈఓ ఖచ్చితమనైన భరోసా ఇవ్వగలడాని ఆయన ప్రశ్నించాడు. టెర్మినల్ మూతపడితే రాష్ట్ర ఖజానాకి రూ.1000కోట్లు నష్టమని తెలిపాడు. పోర్టులో అడ్డగోలుగా ట్యాక్సులు కట్టించుకుంటున్న టోల్‌గేట్‌ను అవసరమైతే వామపక్షాలతో కలిసి ధ్వంసం చేసేందుకు కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించాడు. బొగ్గు, బూడిద కంటెనర్లతో ముత్తుకూరు కాలుష్యంతో దెబ్బతింటోందని ఆగ్రహం వ్యక్తంచేశాడు. రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం, స్థానిక మంత్రి కాకాణి అవినీతితో పోర్టుపూర్తిగా ఉనికిని కోల్పోనుందని సోమిరెడ్డి మండిపడ్డాడు. ఇప్పటికే పోర్టును మూసేస్తున్నట్లు ఆన్‌లైన్ సందేశాలను పోర్టు యాజమాన్యం పంపించిందని మీడియా ముందు చంద్రమోహన్‌రెడ్డి ఆధారాలను బయటపెట్టాడు. పోర్టు మూతపడితే రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతుందని, సీపిఎం, సిపిఐ, జనసేన పార్టీలతో కలిసి టీడీపీ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నాడు. అన్నిపార్టీలతో కలిసి కంటైనర్ టెర్మినల్ కాపాడుకుంటామని తెలిపాడు. సీఎం జగన్ తీరుతో కంటైనర్ రవాణా ద్వారా వచ్చే ఆదాయంలో సుమారు రూ.850కోట్లు రాష్ట్ర ఖజానా నష్టపోవాల్సివస్తోందని ఆయన వెల్లడించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని కంటైనర్ టెర్మినల్, బల్క్ కార్గోకు వినియోగించుకోవాలని అదాని సంస్థ భావిస్తోందన్నాడు. పోర్టుకోసం భూములిచ్చిన రైతులకు బూడిద మిగులుతుందని, ఉద్యోగాలు పోయి, ఆదాయానికి గండి పడుతుందన్నాడు. మంత్రి మాటలువిని ప్రెస్‌మీట్ పెట్టిన పోర్టు సీఈఓ ఉద్యోగస్తులకు భరోసా ఇవ్వగలడాని ఆయన తన అసహనాన్ని వ్యక్తంచేశాడు. నెల్లూరు, ఆంధ్ర వాళ్ళు ఇంత అన్యాయం జరుగుతున్న చూస్తూ ఉండడానికి అంతచేతకాని వాళ్ళులాగా కనిపిస్తున్నామాని సోమిరెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశాడు. ఈ ధర్నాలో బీజేపీ నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన

### లిక్కర్ కేసులో బిజిగా లేకపోవడంతో కవిత పూలే నినాదం

### రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 31,ప్రభావార్త:** కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అనేక సందర్భాలలో బలహీనవర్గాలకు న్యాయం చేయాలని దాని కోసం కులగణన చేయాలని అంటున్నారని గుర్తుచేశారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన చేస్తామని పేర్కొన్నామని ఇటీవల ముఖ్యమంత్రి కూడా శాఖల పరంగా చర్చలు జరిపినపుడు కులగణన విషయంలో కట్టుబడి ఉన్నామని తెలిపారని వివరించారు. కాంగ్రెస్ బలహీన వర్గాల పార్టీ వచ్చేశాసనసభ సమావేశాలలో బిసికులగణన చట్టబద్దంగా చర్చజరిపి విద్యావంతల సలహాలుతీసుకొని శాస్త్రీయంగా కులగణ జరపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అవసరమైన నిధులు కూడా కేటాయింపులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కవిత నాలుక దగ్గరపెట్టుకొని మాట్లాడాలి పది సంవత్సరాలు బిఆర్ఎస్‌కు ఫూలే గుర్తుకు రాలేదు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ఎస్టీ, బిసిలకు పార్టీ పదవులు ఇచ్చి సామాజికన్యాయం గురించి మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. కవిత లిక్కర్ కేసులో బిజిగా లేనట్లుఉంది అందుకే కొత్త నినాదం అందుకొంది. ఫూలే విగ్రహంతో కవిత రాజకీయాలు చేస్తోంది. పది సంవత్సరాలుగా మీరే అధికారంలో ఉన్నారు కదా ఎందుక ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. శాసనసభ ఆవరణలో రాజకీయాలు చేయడం తగదని కవితకు పొన్నం హితవు చెప్పారు. రాజకీయాలు చేయాలను కుంటే బయట చేసుకోండి. మెస్ చార్జీలు ఆగకుండా విడుదల చేస్తున్నాం అని ఆయన తెలిపారు. గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేస్తాం గత కొద్ది సంవత్సరాలుగా మెస్‌చార్జీలు బకాయిలు ఉన్నాయి. వెల్ఫేర్ ఎడ్యుకేషన్‌లో టీచింగ్ నాన్ టిచింగ్ పోస్టులు భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. నేను గతంలో పార్లమెంట్‌లో కూడా ఓబిసి కమిటీ మెంబర్‌గా ఉన్నానని వందశాతం బిసిలకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కవిత ఇప్పుడే నిద్రలేచింది. విహను మంతరావు ఎన్నో ఏండ్లుగా ఫూలే విగ్రహం కోసం కష్టపడుతున్నారని గుర్తు చేశారు.

## రాష్ట్ర అకౌంటెంట్ జనరల్(ఆడిట్)గా మాధవి బాధ్యతలు చేపట్టిన ఇండియన్ ఆడిట్ అకౌంట్ సర్వీస్ అధికారి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)గా పి మాధవి నియామకమయ్యారు. ఆమె బుధవారం అకౌంటెంట్ జనరల్‌గా బాధ్యతలను స్వీకరించారు. 2001 ఇండియన్ ఆడిట్, అకౌంట్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ స్థాయి హోదాలో ఉన్నారు. గతంలో మహారాష్ట్ర ఏజీగా, చెన్నై ప్రాంతీయ శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొలొంబో, పోర్ట్ లూయిస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, న్యూయార్క్‌లలోనూ ఆడిట్‌లను నిర్వహించారు. బుధ వారం బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

## డిప్లొమా, డిగ్రీ అర్హతతో రైల్వేలో ఉద్యోగాలు

## రాత పరీక్ష లేకుండానే నియామకం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జూనియర్ టెక్నికల్ అసోసియేట్ పోస్టులను భర్తీ చేయనుంది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనుండగా, ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే నియామక ప్రక్రియను పూర్తి చేయనుంది. అకడమిక్ ఇయర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే పోస్టులను భర్తీ చేస్తారు. అర్హులైన అభ్యర్థులు కేవలం ఆఫ్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ విభాగాలలో డిప్లొమా, ఇంజనీరింగ్‌లో డిగ్రీలో ఐటి, సిఎస్, కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రిక్, ఎలక్ట్రికల్‌లో ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి. వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలనీ, రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుందనీ, విద్యార్హతలో సాధించిన మార్కులు, పని అనుభవం, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని పేర్కొంది. మొత్తం 100 మార్కులలో అకడమిక్ విద్యార్హతతో వచ్చిన మార్కులకు 55 శాతం, వర్క్ ఎక్స్‌పీరియన్స్‌కు 30 శాతం, పర్సనాలిటీ టెస్ట్‌కు 15 శాతం మార్కులు కేటాయించినట్లు ద.మ.రైల్వే పేర్కొంది.

## పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్త సదస్సులు: పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీ కులాల్లో అనాదిగా ఒకటి రెండు కులాలకే రాజకీయ అవకాశాలు దక్కుతున్నాయని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ సోషల్ మీడియా సభ్యుడు పెరిక సురేశ్ అన్నారు. త్వరలో పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన బుధవారం ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించాలనీ పార్టీ అధిష్టానాన్ని కోరారు. గత మూడు దశాబ్దాలుగా పార్టీ నినాదాన్ని, హిందుత్వ వాదాన్ని ఎత్తుకుని పార్టీ కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. తనకు పార్టీ టికెట్ ఇస్తే చేవెళ్ల, భువనగిరి, మల్కాజ్‌గిరి, నల్గొండ పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా ఎంపీగా గెలిచి తన సత్తా చూపిస్తానన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని భుజానికి ఎత్తుకుంటున్న బీజేపీ ఈ దఫా రాజకీయంగా పెరిక సామాజిక వర్గానికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్న తనకు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పోటీ చేసే అవకాశం దక్కుతుందని ప్రశ్నించారు. ఇటీవల పార్టీకి సహకరించిన వారిని వదిలిపార్టీలు మారే వారికి ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారనీ విమర్శించారు. ఇప్పటికైనా పార్టీ పట్ల విధేయతతో ఉన్న వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించే దిశగా అధినాయకత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా పెరిక సురేష్ విజ్ఞప్తి చేశారు.

# స్ట్రీట్ హోటల్ మూసివేతపై స్పందించిన ప్రభుత్వం



**అదే స్థానంలో కొనసాగించాలని ఆదేశాలు**
**త్వరలో కుమారీ ఆంటీ హోటల్‌ను ముఖ్యమంత్రి సందర్శిస్తారని ప్రకటన**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 31 ప్రభాతవార్త:** మాదాపూర్ స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారీ అంటీ హోటల్ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా పోలీసులు కుమారీ ఆంటీ హోటల్‌ను తరలించగా, అదే స్థానంలో హోటల్ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మాదాపూర్‌లోని కోహినూర్ రహదారిలో ఉన్న స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారీ అంటీ హోటల్‌పై గతకొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చ కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వచ్చిన క్రేజ్‌తో గతవారం రోజులుగా కుమారీ ఆంటీ హోటల్‌కు కస్టమర్లు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో ఐటి కారిడార్ పరిధిలోని కోహినూర్ రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. హోటల్‌కు వచ్చిన కస్టమర్ల హడావిడితో పాటు కస్టమర్ల ద్విచక్రవాహనాలు, కార్లు రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈ దారిలో ప్రయాణించే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు కుమారీ అంటీ హోట ల్‌ను మూసివేయించి, సామాగ్రిని అక్కడి నుంచి తరలించారు. ఈ విషయమై మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా వేదికగా స్పందించింది. కుమారీ అంటీ హోటల్‌ను తిరిగి అదే స్థానంలో కొనసాగించే విధంగా మున్సి పల్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుమారీ అంటీ హోటల్‌ను సందర్శిస్తారని సిపిఆర్ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన అంటే ప్రభుత్వం పేదల పక్షాన నిలువడమేనని, పేద వ్యాపారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. గత నెలరోజుల క్రితం ఐటి కారిడార్ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌లను అక్రమించి ఏర్పాటు చేసిన సముదాయాలను పోలీసులు తొలగించగా, కోహినూర్ రోడ్డులో ఉన్న వ్యాపారులు కోర్టుకు వెళ్లి స్టేతెచ్చుకోని తిరిగి అదేప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నారు. కొన్నిరోజులుగా కుమారీ అంటీ సోషల్ మీడియాలో ఫేమస్ కావడంతో కస్టమర్లు పెరిగిపోవడం, కార్లు, బైక్‌లు రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్ సమస్య పేరుతో కుమారీ అంటీహోటల్‌ను అక్కడి నుంచి తొలగించారు. కేవలం కుమారీ అంటీ ఒక్క హోటల్‌ను మాత్రమే అధికారులు తొలగించడంపై

## వసంత పంచమి ఉత్సవాలకు రండి

**మంత్రి కొండాకు బాసర ఆలయ అర్చకుల ఆహ్వానం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 14న అమ్మవారి జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ అధికారులు అర్చకులు ఆహ్వానించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ జ్యోతి, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీకాంత్‌రావు, ఆలయ ఈవో విజయ రామారావు, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, వేదపండితులు నవీన్ శర్మ తదితరులు వసంత పంచమిని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా దేవాదాయ శాఖ మంత్రి హోదాలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వసంత పంచమి వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

**యాదాద్రి అర్చకుల సన్మానం**

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పనిచేసే పలువురు మినిస్టీరియల్, అర్చక, నాల్గవ తరతగి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రికి అందజేశారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామి వారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## చిత్తడి నేలలను పరిరక్షించకుంటే భవిష్యత్ తరాలకు ప్రమాదం: మంత్రి కొండా

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి ఆలవాలంగా నిలిచే చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణకు సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడ్డాయని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి కొండా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్, పిసిసిఎఫ్ డోబ్రియాల్‌తో పాటు అటవీ, పర్యావరణ, నీటి పారుదల, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఫిషరీస్, టూరిజం శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎన్నో మొక్కలు, పక్షులు, జంతువులకు ఆవాసంగా నిలుస్తున్న చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉందని మంత్రి సూచించారు. ఒక్కొక్క శాఖ నుంచి నోడల్ అధికారి ఈ వివరాలను చిత్తడి నేతల గుర్తింపుకు సంబంధించిన మార్గదర్శకాలతో పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలలను గుర్తిస్తుందని స్పష్టం చేశారు. తద్వారా చిత్తడి నేలలుగా గుర్తించిన వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు చిత్తడి నేలల గుర్తింపు వీలు కల్పిస్తుందని తెలిపారు. రామ్‌సర్ ఒప్పందంలోని ప్రమాణాలకు అనుగుణంగా దేశంలో 75 సైట్లు ఉండగా, తెలంగాణలో ఒక్క సైట్‌నూ గుర్తించకపోవడం విచారించాల్సిన విషయమనీ, గత ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమం, సామాజిక న్యాయం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పాలనలోనే అణగారిని వర్గాలకు సంక్షేమపథకాలు సామాజిక న్యాయం లభిస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు తెలంగాణలో గెలిపించాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం హైదరాబాద్ లోక్‌సభ సెగ్మంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు తైసిన్ సుల్తానా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొగిలి సునితరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మహిళలకు తెలియజేయాలని ఆమె కోరారు. ఉమెన్ మెనిఫెస్టో ప్రత్యేకంగా కాంగ్రెస్ పెడుతున్నదని ఆమె అన్నారు. పార్లమెంట్ పరిధిలోని వార్డుకమిటిలుల అన్ని మహిళా కమిటీ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలుగా పోటీచేసిన ఉస్మాన్, హర్షద్, నీలంపద్మ పాల్గొన్నారు.

**13500 మెగావాట్లకు చేరిన వినియోగం**
**గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్లే**
**వేసవిలో గరిష్టంగా 16000కు చేరే అవకాశం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఇంకా వేసవి కాలం రాకుండానే తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో కరెంటు వినియోగం 13500 మెగావాట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే ఓపెన్ యాక్సెస్ ద్వారా నెలకు సుమారు 3,805 కోట్ల రూపాయలతో విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. గత ఏడాది అగస్టులో ఒక్క నెలలో అదనపు విద్యుత్ కొనుగోలుపై 1,000 కోట్ల రూపాయలను ఖర్చు చేశాయి. ఈ పరిస్థితుల్లో ఇక వేసవి వస్తే కరెంటు వినియోగం మరింత పెరిగి డిస్కంలపై భారీగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన చెందుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో రాష్ట్రంలో 16000 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని డిస్కంలు అంచనా వేస్తున్నాయి. సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లు (సిజిఎస్), ఓపెన్ యాక్సెస్ మార్కెట్ల ద్వారా పవర్ యుటిలిటీస్ ఏజెన్సీలు 50 శాతం వరకూ డిమాండ్‌ను తీర్చగలవని భావిస్తున్నాయి. మరోపక్క వినియోగదారుల నుండి కరెంటు బిల్లుల కింద నెలకు సగటున 2,726 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. వ్యవసాయనికి పూర్తిగాను, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు సరఫరా, ఎత్తిపోతల పథకాలకు వినియోగించే కరెంటు బిల్లులకు కలిపి మొత్తంగా రాయితీ కింద ప్రతీ నెలా రాష్ట్ర ప్రభుత్వం 958 కోట్ల రూపాయలను మంజూరు చేస్తోంది. దీంతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు నికరంగా నెలకు రెవెన్యూ 3,684 కోట్ల రూపాయలు వరకూ సమకూరుతోంది. అంతేకాకుండా పాత బకాయిలకు నెల వారీగా కిస్తీల కింద 558 కోట్ల రూపాయలు, వడ్డీలకు మరో 246 కోట్ల రూపాయలు, ఉద్యోగుల వేతనాలకు ఇంకో 461 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం దాదాపు 5,075 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఆదాయానికి, చేస్తున్న వ్యయానికి మధ్య పొంతన లేకపోవడంతో ప్రతీ నెలా దాదాపు 1,390 కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతోంది. ఈ విధంగా గత అక్టోబరు నాటికి 81,516 కోట్ల రూపాయల అప్పులు, నష్టాలు 62,461 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.74 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 1.27 కోట్లు గృహ, 17,92,92 గృహేతర, 1,04,281 పారిశ్రామిక, 18,849 కుటీలర పరిశ్రమలకు సంబధించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం విద్యుత్ డిమాండ్‌లో దాదాపు 37 శాతం వ్యయం వినియోగదారులు ఉపయోగిస్తుండగా, మిగిలిన 63 శాతం గృహ, పారిశ్రామిక రంగాలకు వినియోగిస్తున్నట్లు డిస్కంలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వచ్చే వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా, కొరత లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని రేవంతరెడ్డి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న డిస్కంలకు 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు రాష్ట్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రుణం తీసుకునేందుకు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ప్రతిపానదలను గత ప్రభుత్వ ఆమోదానికి మూడు నెలల క్రితమే పంపించించాయి. అయితే ఇందుకునబిఆర్ఎస్ ప్రభుత్వం అంతగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండిపోయాయి.

తాజాగా 3 వేల కోట్ల రూపాయల రుణానికి సంబంధించి ప్రతిపాదనల గూర్చి అధికారులు రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో రుణాలు తీసుకురావడం వాటిని పాత బకాయిలు తదితర వాటికి చెల్లించడం, వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులు తీసుకురావడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో రుణానికి ప్రతిపాదనలు చేయగా, రాష్ట్ర సర్కార్ గ్యారంటీ ఉండేందుకు నిర్ణయించింది.

## ఆ నోటీసులు కోమటిరెడ్డికే పంపండి మాణికం ఠాగూర్‌కి కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి31:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇన్‌చార్జీ మాణికం ఠాగూర్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. సిరిసిల్లలో చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నదాన్ని ప్రస్తావిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో కౌంటర్ ఇచ్చారు. నోటీసులు ఎందుకు తప్పుగా ఇస్తున్నారు? పీసిసి అధ్యక్ష పదవి కోసం మీకు రేవంత్‌రెడ్డి రూ.50 కోట్లు లంచం ఇచ్చారని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆన్ రికార్డుగానే ఆయన ఆరోపణలు చేశారు. పరువు నష్టం నోటీసులు నాకు కాదు... సచివాలయంలో కూర్చున్న కోమటిరెడ్డికి పంపండి' అని కెటిఆర్ పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల కోసం దరఖాస్తుల స్వీకరణ షురూ

**ఔత్సాహిక అభ్యర్థులు దరఖాస్తుకు రెడీ**

**తొలి రోజు 7 గురు దరఖాస్తు**

**హైదరాబాద్,జనవరి 31, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే ఔత్సాహికులనుంచి బుధవారం దరఖాస్తుల స్వీకరణ గాంధీభవన్‌లో షురువైంది. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నికల్లో పోటీ చేసే ఔత్సాహికులు నిర్ణీత ప్రొఫార్మాల దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో ఔత్సాహికులు ఆ ప్రొఫార్మను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొంటున్నారు. పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ఇతరకుల స్థులైతే 50వేల డిడిని జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు విధించారు. వెనుకబడిన తరగతులు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 25వేల రూపాయలు చెల్లిస్తూ దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. తొలిరోజు మల్కాజ్‌గిరి నియోజకవర్గంఆశిస్తూ కపిలవాయి దిలీప్‌కుమార్ నాగర్‌కర్నూల్ స్థానానికి మల్లు రవి తనయుడు మల్లు సిద్దార్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు స్పందన తక్కువగాఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఇద్దరు, వరంగల్ నుంచి ఒక్కరు, మల్కాజ్‌గిరి నుంచి 1 భువనగిరి నుంచి 2మహబూబాబాద్ నుంచి 1 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా ఏడు దరఖాస్తులు వచ్చినాయి. ఫిబ్రవరి 3తో గడువు ముగిస్తుంది.

## బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### బిసిసంక్షేమ శాఖ మంత్రికి పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విన్నవించారు. బీసీ గురుకులాలకు సంబంధించి పనివేళలను మార్చాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, పీఆర్‌జీటీఏ నాయకులు దిలీప్‌రెడ్డి, ఉప్పు అశోక్ తదితరులు బుధవారం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీటీఏ రూపొందించిన 2024క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. బీసీ గురుకులాల పనివేళలను మార్చాలని కోరారు. జీవో 317 ద్వారా తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ వచ్చే వేసవి సెలవుల్లో పదోన్నతులు కల్పించాలని కోరారు. బీసీ గురుకుల ఉపాధ్యాయులకు టీఎస్‌జీఎల్ఐ అమలు పరచాలని, రెండవ శనివారం సెలవు ప్రకటించాలని మరియు 010ద్వారా వేతనాలను అందించాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు శ్రీపాల్ తెలిపారు.

## పత్తి రైతుల పరేషాన్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** పత్తికి ధరలు రాక రైతులు నష్టాలపాలవుతున్నారు. ప్రధానంగా కొందరు దళారులు, మిల్లర్లు ఏకమై రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో కుమ్మకైన దళారులు రైతులను మోసం చేస్తున్నారు. తక్షణ చెల్లింపుల పేరుతో తక్కువ ధరలకు కొనుగోలు చేసి తమ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా మిల్లులకు తీసుకెళితే చెల్లింపులు జాప్యం అవుతుండటంతో డబ్బులు అవసరమైన రైతులు విధిలేక దళారులకు పత్తిని అమ్ముకుంటున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని విక్రయించిన రైతులకు రెండు వారాల వరకూ బిల్లులు చెల్లించడం లేదు. సీసీఐ ద్వారా క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ తేమ శాతంలో తేడాలు చూపుతూ క్వింటాలుకు 7,005 రూపాయలను మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. అది కూడా దాదాపు పది రోజుల వరకూ సమయం పడుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని మిల్లుల వద్ద పాగా వేసిన దళారీలు తక్షణమే నగదు చెల్లిస్తామంటూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. వెంటనే నగదు ఇస్తున్నామని చెప్పి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా క్వింటాలుకు 6 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అయితే రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలుచేసిన పత్తినిమిల్లులవద్ద రూ. 7,020 లు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. రాష్ట్రంలో ఈ సాగుకు ఉన్న అవకాశాలు, ఆవశ్యకతకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయిల్ పామ్ సాగుపై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 1.97 లక్షల ఎకరాల్లో సాగవుతోంది, తద్వారా 53,700 టన్నుల ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర అవసరాల కోసం 3 లక్షల టన్నులకు పైగా ఆయిల్ అవసరమని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో నూనె సంగ్రహణ శాతం 19.02 శాతంగా ఉందని, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు 14 కంపెనీలకు అనుమతి ఇవ్వగా, ఇప్పటి వరకూ 40 నర్సరీలను ఏర్పాటు చేశాయని వివరించారు. ఆయిల్‌ఫెడ్ స్థాపించిన రెండు ప్రాసెసింగ్ మిల్లులు రాష్ట్రంలో ఉన్నాయని, వీటి సామర్థ్యం గంటకు 90 టన్నులుగా ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 52 వేల ఎకారాల్లో సాగు చేపట్టినట్లు చెప్పారు.

**సహకార సంఘాల బలోపేతానికి చర్యలు:** రాష్ట్రంలోని సహకార సంఘాల బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరోసమావేశంలో మాట్లాడుతూ వివిధ పథకాల నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతులకు లబ్ది చేకూర్చాలన్నారు.

## వృద్ధురాలిని హత్యచేసి బంగారు ఆభరణాలు చోరీ

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 31, ప్రభాతవార్త:** ఒక వృద్ధురాలిని హత్య చేసి, బంగారు ఆభరణాలను దొంగిలించుకుపోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్‌పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం దోమలగూడలోని గగన్‌మహల్ రాధా మదన్ నివాస్‌లో మహేష్‌కుమార్(65), స్నేహలత (61) అనే దంపతులు కుమారుడు పవన్‌తో కలసి నివసిస్తున్నారు. మహేష్‌కుమార్, పవన్‌లు ప్లైవుడ్ షాపు నడుపుతూ ఉండటంతో బుధవారం ఉదయం వారు షాపుకు వెళ్లిపోయారు. స్నేహలతకు అనారోగ్యం ఉండటంతో రెండు నెలల క్రితం ఆమెకు సాయంగా బీహార్‌కు చెందిన మహేష్ అనే వ్యక్తిని సర్వెంట్‌గా పెట్టుకున్నారు. తల్లికి పవన్ సాయంత్రం ఫోన్‌చేయగా ఆమె ఎత్తకపోవటంతో అనుమానం వచ్చిన కుమారుడు పక్క ఇంటి వారిని చూడమని చెప్పగా ఆమె ఆపస్మారకస్థితిలో ఉంది. విషయం తెలుసకుని వచ్చిన కుటుంబసభ్యులు ఆమెను హైదర్‌గూడ అపోలోకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. స్నేహలత వంటిపై బంగారు ఆభరణాలు లేకపోవటం, బీరువాలో ఉండవలసిన నగలు కూడా మాయం కావటంతో నగల కోసమే హత్య చేసినట్లు భావిస్తున్నారు.

## కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీల నియామకానికి ఆటంకం కలిగించడం సరైంది కాదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్టు మీర్ అమీర్ అలీ ఖాన్‌ల నియామకంపై బీఆర్ఎస్ ఆటంకాలు సృష్టించడాన్ని తెలంగాణ సమాజం హర్షించబోదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ సారథిగా ఉంటూ, సకల జనులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మమేకం చేసిన కోదండరామ్‌ను ఎంఎల్‌సీ కాకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. సీనియర్ జర్నలిస్టు అమీర్ అలీఖాన్ నియామకం విషయంలో కూడా అలా వ్యవహరించడం సమర్థనీయం కాదన్నారు. తక్షణమే హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు తమ కేసును ఉపసంహారించుకొని, నామినేటెడ్ ఎమ్మెల్సీ నియామకానికి సహకరించడం ద్వారా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తన పాత్ర పోషించాలని కూనంనేని బీఆర్ఎస్ నేతలకు సూచించారు.

## ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీంతో ఈ సమ్మెలో తెలంగాణలోని అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనాలని నిర్ణయించారు. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లాల వారీగా అంగన్వాడీ ఉద్యోగులు సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు ఇస్తున్నారు. ఫిబవరి 16వ తేదీన జరుగుతున్న ఒక్క రోజు సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలోని సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) అధికారులకు అంగన్వాడీ ఉద్యోగులు నోటీసులు ఇస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సర్వీసు క్రమబద్దీకరణ, వేతనాలు పెంపుదల, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగ భద్రత తదతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.



# మూడోసారి ఏసిసి ఛైర్మన్‌గా జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ కార్యదర్శి జైషా మరోసారి ఆసియన్‌క్రికెట్ మండలి అధ్యక్షుడిగా ఎన్నికయానయరు. ఎసిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడంజైషాకు వరుసగా ఇది మూడోసారి. శ్రీలంక క్రికెట్ అధనయక్షుడు షమ్మి సిల్వా జైషా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎసిసి సభునయలంతా దానికి మద్దతుపలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగినెసిసి వార్షిక సమావేశంలో జైషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏసీసి ప్రకటించింది. తొలిసారిగా 2021లో బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. జైషా హయాంలో ఏసీసీ 2022లో ఆసియాకప్ టి20, 2023లో వన్డే ఫారానమట్‌లలో ఈ టోర్నీలను విజ యవంతంగా నిర్వహించారు. ఏసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవడంపై జైషా స్పందిస్తూ నాపై నమ్మకం ఉంచినందుకు ధననయవాదా లని, ఆసియాలో ఇంకా ఈక్రికె ట్‌ను విస్తరించేందుకు మా వంతు కృషిచేస్తామని చెప్పాడు. జైషా హయంలోబంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, శ్రీలం కలు,

# విశాఖ టెస్టుకు నలుగురు స్పిన్నర్లతో టీమిండియా!



**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో ఘోరపరాభవం చవిచూసిన టీమిండియా రెండో టెస్టుకు మరింత సమస్యలు ఎదుర్కొంటున్నది. ఓవైపు గాయాల బెడద టీమిండియాను వేధిస్తుండగా మరోవైపు టీమ్ కాంబినేషన్ ఎంపిక తలనొప్పిగా మారింది. ముఖ్యంగా స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వైజాగ్ పిచ్‌పై ఎలాంటి వ్యూహాలతో దిగాలనేది టీమిండియాకు సవాల్‌గానే కనిపిస్తోంది. స్టార్‌ప్లేయర్‌రవీంద్రజడేజా కెఎల్‌రాహుల్‌లుగాయాలతో దూరం కాగా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ అందుబాటులో లేడు. మరోవైపు శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ దారుణ వైఫల్యం ఇబ్బందిగా మారింది. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలా సీనియర్లనే కొనసాగించాలా అనేది తేల్చుకోలేకుండా ఉంది. ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకిరావాలా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకోవాల అనేది కూడా అంతుబట్టకుండా ఉంది. స్పిన్‌పిచ్‌లపై మహ్మద్ సిరాజ్‌పెద్దగానరపభావంచూపించకపోవడంతో ఆతనిస్థానంలో ఒక ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకోవాలని, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి రావాలని మరికొందరు కోరుతున్నారు. మరోవైపు ఇంగ్లండ్‌కోచ్ మెక్‌కల్లమ్ నలుగురుస్పిన్నర్లతో ఆడేందుకు తాము సిద్ధమని చెప్పాడు. ఈక్రమంలోనే టీమిండియా టీమ్ కాంబినేషన్‌పై దృష్టిపెంచింది. తొలిటెస్టు తరహాలో ఇదనదరుపేసర్లు,ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే జట్టులో స్వల్పమార్పులుమాత్రమే ఉంటాయి. ఓపెనర్లుగా రోహిత్ జైస్వాల్ ఆడుతుంటే మూడోస్థానంలో శుభ్‌మన్‌గిల్, నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఆడే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఐదోస్థానంలో ఆడవచ్చు. గిల్‌పై వేటువేస్తే సర్ఫరాజ్‌తోపాటు రజత్‌పటీదార్ ఇద్దరూ అరంగేట్రంచేస్తారు. బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలుచూస్తే గిల్‌కు ఛాన్స్ వస్తుంది. వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ స్పిన ఆల్‌రౌండర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఆడతారు. మూడోస్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్ ఉందర్‌లలో ఒకరు బరిలోకి దిగుతారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే ఈ ఇద్దరూ ఆడతారు. పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు ఉంటారు.ఎక్స్‌ట్రా బ్యాటర్ స్పిన్నర్‌ఋ తీసుకుంటే సిరాజ్ బెంచ్‌కే పరిమితం. తుది అంచనా జట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్‌లు ఉంటారని



# రెండో టెస్ట్‌కు జాక్‌లీచ్ దూరం

**విశాఖపట్టణం:** టీమిండియాపై తొలిటెస్టులోజోరుమీదున్న ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక స్పిన్నర్ జాక్ లీచ్ రెండోమ్యాచ్‌కు దూరం అవుతున్నాడు. మోకాలి గాయం కారణంగా ఆతడు విశాఖ టెస్టుకు అందుబాటులోకి రాకపోవచ్చు. జాక్ లీచ్ స్థానంలో పాక్‌మూలాలున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేయనున్నట్లు వినవస్తోంది. ఉపఖండ పిచ్‌లపై బంతి బాగా టర్న్ అవుతుందన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. సీనియర్ జాక్ లీచ్‌తోపాటు యువ బౌలర్లు రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీలను తుదిజట్టులో ఆడించింది. వీరంతా మెరుగ్గా ఆడి జట్టు విజయంలో పాలుపంచుకోగా పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్‌కూడా బాగా రాణించాడు. హార్ట్లీ ఏకంగా తొమ్మిది వికెట్లు తీస్తే రూట్‌ఐదు, రెహాన్‌మూడు, జాక్‌లీచ్‌రెండు వికెట్లు తీసారు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో జాక్‌లీచ్ ఎడమ మోకాలికి గాయం అయింది. బానయటర్ ఓలిపోప్ మంచి ఇన్నింగ్స్‌కు తోడుగా బౌలర్లు రాణించడంతో తొలిటెస్టులో ఇంగ్లండ్ 28పరుగులతో భారత్‌పై గెలిచింది. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి విశాఖ స్టేడియంలో రెండో టెస్ట్ మొదలవుతుంది. ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్ మొదలుకాగా జాక్‌లీచ్‌నెట్ సెషన్‌కు దూరంగా ఉన్నాడు.

# ప్యారిస్ ఒలింపిక్స్‌కు శరవణన్ క్వాలిఫైడ్!

**న్యూఢిల్లీ:** గత ఏడాది హ్యాంగ్‌జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన భారత సెయిలర్ విష్ణుశరవణన్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. సెయిలింగ్‌క్రీడలో భారత్‌నుంచి అర్హత సాధించిన తొలి సెయిలర్ విష్ణునే కావడం గమనార్హం. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ వేదికగాజరుగుతున్న ఐఎల్‌సిఎ-7 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన ఆతడు ప్యారిస్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఈ ఈవెంట్‌లో ఆసియా దేశాలనుంచి ఏడు బెర్త్‌లుండగా ఆసియా గేమన్స్‌తోపాటు ఇటీవలికాలంలో మెరుగ్గారాణిస్తూ ర్యాంకులపంట పండిసునతన్న హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్‌సెయిలర్లను శరవణన్ వెనక్కి నెట్టేశాడు. ఆర్మీలు ప్రస్తుతం సుబేదార్‌గాపనిచేస్తున్న24 ఏళ్ల విష్ణు ఓవరాల్‌గా ఈ ఈవెంట్‌లో 174 స్కోరుచేసాడు. మ ఒత్తంగా 152మంది పాల్గొంటున్నఈ ఈవెంట్‌లో విష్ణు 26వ స్థానంలో ఉన్నాడు. ఆసియా దేశాల తరపున విష్ణు అగ్రస్థానంలోనిలిచాడు. విష్ణు 2019లో అండర్ 21 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం పొందాడు.

# హాలీవుడ్ వేడుకలా క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డులు పంపిణీ




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకలు ఘనంగాజరిగాయి. సినిమా వేడుకలమాదిరిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటగాళ్లు సతీసమేతంగా హాజరయ్యారు. హాలీవుడ్ హీరో హీరోయిన్లను తలపించేలా ఆసీస్ ఆటగాళ్లు తయారయి వచ్చారు. వారిభార్యలు కూడా హాలీవుడ్ హీరోయిన్‌ల మాదిరిగా కెమేరాలకు ఫోజులిచ్చారు. గత ఏడాది అసాధారణ ప్రతిభ చూపించిన క్రికెటర్లకు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు అవార్డులు అందించింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించే అవార్డుల్లో ఉత్తమ అవార్డు అలెన్‌బోర్డర్ మెడల్ మిచెల్‌మార్ష్‌కు దకినకంది. రెండు ఐసిసి టైటిళ్లు గెలిపించిన ప్యాట్‌కమిన్స్‌కు బదులు మిచెల్ మార్ష్‌కు ఈ అవార్డు ఇవ్వడం గమనార్హం.గత ఏడాది క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాన్ మార్ష్, మెగ్ లాన్నింగ్, ఆరోన్‌ఫించ్, డేవిడ్ వార్నర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఇక మిచెల్‌మార్ష్‌కు అలెన్‌బోర్డు అవార్డుదక్కితే బెలిండా క్లార్క్ అవార్డును అష్లే గార్డ్‌నర్‌కు దకినకంది. షేన్‌వార్న్ పురుషుల బెస్ట్ టెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాథన్ లయన్‌కు వచ్చింది. పురుషుల వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా మిచెల్‌మార్ష్, మహిళల వన్డే ప్లేయర్, టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎల్లిస్ పెర్రీ, పురుషుల టీ20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ జాసన్‌బెహ్రెండార్ఫ్, పురుషుల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయార్‌గా కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, మహిళల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయర్‌గా సోఫీడే, ఎలిస్ విల్లనీ, బ్రాడ్‌మన్‌యంగ్‌క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఫెర్గస్ ఓనీల్‌కు దక్కాయి. ఇక బెట్టీ విల్సన్ యంగ్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ ఎమ్మాడీ బ్రౌఫ్, కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు ఆష్లే గార్డనర్, బిబిఎల్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ మాథ్యూషార్ట్, డబ్ల్యుబిబిఎల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా చమరి ఆటపట్టు, పూల్‌వర్స్ క్రికెట్ బ్లాస్టర్ అవార్డు తాజ్‌బోవర్‌కు లభించాయి.

# ఐసిసి టాప్‌టెన్‌లో కోహ్లీ ఒక్కడే!




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ఐసిసి తాజాగా విడుదలచేసిన టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియానుంచి విరాట్‌కోహ్లీ ఒక్కడే టాప్ 10లో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ 767 రేటింగ్ పాయింట్స్‌తో ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్ట్‌లకు వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తప్పుకున్న సంగతి తెలిసిందే. తొలిటెస్టు ఆడకపోయినా కోహ్లీ ఒకస్థానం మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో నిలిచాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 729 రేటింగ్ పాయింట్స్‌తో ఒకస్థానం దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఆటకు దూరంగా ఉన్న రిషబ్‌పంత్ 721 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ 832, ఆసీస్‌స ట్టర్ బానయటర్ స్టీవ్‌స్మిత్ 818 న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్‌మిచెల్ 786, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 768 వరుసగా టాప్ ఐదుస్థానాల్లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 853 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం ఎగబాకి నాలుగోస్థానంలో ఉన్నాడు.రవీంద్రజడేజా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్‌కగిసో రబాబా ఆసీస్ కెప్టెన్‌ప్యాట్ కమిన్స్ రెండుమూడు ప్లేస్‌ల్లో ఉన్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్-2 రానయంకులు నిలబెట్టుకున్నారు. అక్షరపటేల్ ఒకస్థానం దిగజారి ఆరోస్థానంలో నిలిచాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ తన మూడోస్థానం నిలబెట్టుకున్నాడు.

## వాణిజ్యం

# మారుతిసుజుకి నికరలాభం రూ.3130 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 31:** మారుతి సుజుకి మూడో త్రైమాసికం లాభాలు 33శాతం పెరిగాయి. మార్కెట్ నిపుణుల అంచనాలు సైతం అధిగమించి లాభాలు నమోదు చేసింది. ఎస్‌యువిల అమ్మ కాలు భారీ ఎత్తున పెరగ డంతో రాబడులు పెరిగి లాభాలు కూడా పెరిగాయి. నికరలాభాలు రూ.3130 కోట్లుగా డిసెంబరు త్రైమాసికంల నమోదు చేసింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.2978 కోట్లుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నమోదు చేసింది. రాబడులు కూడా 15శాతం పెరిగి రూ.33,309 కోట్లకు చేరాయి. ఇతర సర్వేల్ల 33,470 కోట్లుగా మాత్రమే అంచనా వేసింది. నిర్వహణ లాభాలు 38శాతం పెరిగి రూ.3908 కోట్లకు చేరాయి. అదే మార్కెట్ అంచనాల్ల రూ.3902 కోట్లు మాత్రమే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాల మార్జిన్ 11.73శాతం పెరిగింది. అంతకు ముందు కేవలం 9.75శాతం మాత్రమే ఉన్నాయి. మార్కెట్



అంచనాలు 11.7శాతం మాత్రమే నని తేలింది. ఇక అమ్మకాలు 7.6శాతం పెరిగి 5.01 లక్షల యూనిట్లను ఈ త్రైమాసికంల విక్రయించారు. ఎస్‌విల విక్రయాలు కంపెనీ రాబడులు లాభాలను పెంచినట్లు నిపుణులు చెపుతున్నారు. అలాగే ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఎగుమతులు గతంల ఎన్నడూ లేని విధంగా పెరగడంతో లాభాలు అత్యంత ఎక్కువ నమోదు చేసాయి. అమ్మకాల పర్సంటేజి 170 బేసిస్ పాయింట్లు పెరిగి 74శాతంగా డిసెంబరున త్రైమాసికంల నమోదు చేసాయి. మారుతిసుజుకి షేర్లు రెండుశాతం ఎగువన 10,152.05 రూపా యలుగా ఎన్‌ఎస్‌ఇల ట్రేడ్ అయ్యాయి. అంతకుముందు బెంచ్ మార్క్ నిఫ్టీల 0.77శాతంగా పెరిగి నట్లు తేలింది. మొత్తంగా చూస్తే ఆట మొబైల్ రంగంల మారుతి సుజుకి లాభాలు, రాబడులపరంగా నంబర్‌వన్‌గా నమోదయిం దని చెప్ప వచ్చు.

# రిలయన్స్ మళ్లీ నం.1!

**ముంబై, జనవరి 31:** ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తాచాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాల అగ్రస్థానంల నిలిచిది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచంల అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదలచేసింది. ఈ జాబితాల రిలయన్స్ 44వ స్థానంల నిలిచింది. భారత్ నుంచి గతేడాది కూడా అగ్రస్థానంల నిలిచిని రిలయన్స్, ఈ సారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అయితే కంపెనీ విలువ 2శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్ల 10 స్థానాలు కోల్పయింది. టాప్-500 జాబితాల భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023ల టిసిఎస్ విలువ 14శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకుముందు యేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల హెచ్‌ఇఎఫ్‌సి విలీనంవల్ల కంపెనీవిలువ అమాంతం పెరిగింది. దీంతో ఈ బ్యాంకు ఏకంగా 43స్థానాలను మెరుగుపరుచుకుంది. భారత్‌నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాల చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీట టల్‌గ్యాస్ కంపెనీలు వాటా విలువలు కోల్పయి ఈ జాబితాల నుంచి వైదొలి గాయి. ఇటీవల కాలంల ఆయా కంపెనీల విలు వలు పెరగడం విశేషం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాల భారత్ ఆరో స్థానంల నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, ఆపిల్,మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాల టాప్-5ల చోటు దక్కించుకున్నాయి. ఈ కంపెనీలన్నీ తొలిసారి ఒక లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. ఇందుల తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూడా అవేస్థానాల్ల ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జీపిటితో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జీపిటి మాతృ సంస్థ ఓపెన్‌ఏఐల మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది.




# 5% తగ్గిన పసిడి గిరాకీ

**ముంబై, జనవరి 31:** ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023ల ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజీసి)' నివేదిక తెలిపింది. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022ల 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తుచేసింది. అత్యధికంగా ఐరోపాల పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంల ఈ స్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్ల అనిశ్చితి వల్లే పసిడి ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైం దని డబ్ల్యూజీసినివేదిక వివరించింది. కేంద్ర బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంకు ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్ల చేర్చుకున్నాయని వెల్లడిం చింది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంకు ఆఫ్ కజకిస్థాన్ అత్యధికం గా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటి నుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్ల మూడో వంతు నిల్వలను గత రెండేళ్లల నే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత యేడాది 16.2టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్ల గిరాకీ 17శాతం పుంజుకోవడం విశేషం. భారత్‌ల మాత్రం ఈ విభాగంల తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

# భారీ లాభాల్ల ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్ల ముగిసాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా, ఈ నేపథ్యంల అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్ల ప్రారంభమైన సూచీలు, భారీ లాభాల్ల ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల వద్ద నష్టాల్ల మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేల 70,846-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంల రూపాయి విలువ రూ.83.04గా ఉంది. ఎల్‌అండ్‌టి, టైటాన్ వంటి షేర్లు మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్ల ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 2055 డాలర్ల స్థాయిల కొనసాగుతోంది.



# విప్రోల వందల మంది టెక్కీల లేఆఫ్స్..

**ముంబై, జనవరి 31:** దేశంల ని టాప్ టెక్ కంపెనీల్ల నాలుగో స్థానంల ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఐటి సేవల సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్ల పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోం ది. లాభదాయకత 16శాతా నికి పడిపోవడంతో లేఆఫ్‌మంత్రాన్ని అందుకుంది. ఈసమయంల టిసిఎస్ మార్జిన్లు 25శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5శాతం ఉండగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8శాతంగా ఉన్నట్లు ఫలితాల్ల ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగడంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంల నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంల వంద లాది మంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021ల క్యాప్కో కన్సల్టింగ్‌ను 1.45బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించడంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంల లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది.

# సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం రూ.203 కోట్లు

**ముంబై, జనవరి 31:** ఇండియాతో పాటు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లుతున్నాయి. పైగా భారత ప్రభుత్వం కూడా రానున్న కాలంల ఈ రంగాన్ని ప్రోత్సహించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్ల రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన విండ్ ఎనర్జీ కంపెనీ సుజ్లాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ నికర లాభం రూ.203 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంల కంపెనీ ఆదాయం రూ.78.36 కోట్ల కంటే ప్రస్తుత లాభాలు 159.11 శాతం అధికంగా ఉన్నాయి. ఎఫ్‌వై24 మూడవ త్రైమాసికంల కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7.17 శాతం పెరిగి రూ.1,552.91 కోట్లకు చేరుకుంది. ఇది అంతకు ముందు యేడాది కాలంల కేవలం రూ.1,448.97 కోట్లుగా ఉన్నాయి. బుధవారం కంపెనీ తన కార్పొరేట్ వ్యాపార ఫలితాలను ప్రకటించడంతో స్టాక్ ధర 4.86 శాతం పెరిగి యేడాది గరిష్ట స్థాయి రూ.45.95కు చేరింది. పెట్టుబడిదారులు కూడా తక్కువ ధరల అందుబాటుల ఉన్న కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తిని కనబరచడంతో షేర్ ధర కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. కంపెనీ ప్రస్తుతం కొత్త కస్టమర్ల నుంచి గణనీయంగా ఆర్డర్లను పొందుతూ పటిష్టంగా ఉన్నట్లు సుజ్లాన్ గ్రూప్ వైస్-చైర్మన్ గిరీష్ తంతి వెల్లడించారు. వ్యాపారంల కస్టమర్లు తమకు అందించిన నమ్మకంతో గ్రీన్ ఎనర్జీ ఆకాంక్షలను సాకారం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.




# మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు మోడీ ప్రభుత్వం మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని 15శాతం నుంచి 10శాతానికి తగ్గించింది. దీనిపై దేశంల మొబైల్ తయారీ పరిశ్రమ సంతోషం వ్యక్తం చేస్తోంది. తాజాగా చేసిన ప్రకటనతో రానున్న కాలంల మొబైల్ ఫోన్ ధరలు దేశంల తగ్గనున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే 5జి సాంకేతికత ఉన్న ఫోన్లను కొనాలనుకుంటున్న చాలా మంది వినియోగదారులకు ఇది పెద్ద శుభవార్తని చెప్పుకోవచ్చు. ఐఫోన్ వంటి దిగ్గజ కంపెనీ కూడా ఇండియాల తన ఫోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాలను భారీగా విస్తరిస్తున్న విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఎగుమతి చేస్తోంది. దీనికి తోడు మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంచి ఫీచర్లు ఉన్న ఫోన్ల ధరలు తగ్గడం దేశీయ సామాన్య ప్రజలకు ఖర్చులను తగ్గిస్తూ ఊరటను కలిగిస్తుందని వారు అంటున్నారు. భారత్‌ల స్మార్ట్‌ఫోన్‌ల తయారీ వ్యయాన్ని తగ్గించడానికి, దానితో సమానంగా పోటీపడేందుకు మొబైల్ ఫోన్ రంగానికి సంబంధించిన కంపెనీలు దాదాపు 10 యేళ్లుగా దిగుమతి సుంకాన్ని తగ్గించడం విశేషం. ఈ వ్యాపారంల చైనా, వియత్నాం వంటి పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రోత్సాహం ఇండస్ట్రీని ప్రేరేపిస్తుంది. భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు వచ్చే రెండేళ్లల మూడు రెట్లు పెరిగి 39 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని భారత సెల్యూలార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పేర్కొంది. అలాగే 2024ల భారతీయ మొబైల్ పరిశ్రమ సుమారు 50 బిలియన్ డాలర్ల విలువైన మొబైల్ ఫోన్‌లను తయారు చేస్తుందని అంచనా వేయబడింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.